

విద్యా వికాసం

యాదాద్రి భువనగిరి జిల్లా

విద్యా సమాచారం

అనుదినం జనస్వరం **నవతెలంగాణ** సమగ్ర తెలుగు దినపత్రిక

ఉమ్మడి నల్లగొండ జిల్లా

ADVT Feature

పేజీలు : 12 | 25 జూన్ 2024 | ప్రత్యేక అనుబంధం

ప్రభుత్వ కళాశాలల్లోనే... నాణ్యమైన విద్య



జిల్లా ఇంటర్ బోర్డు అధికారి రమణి

యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రభుత్వ కళాశాలలో వచ్చిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలపై ప్రచారం చేయడం మూలంగా విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల్లో చేరేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. జిల్లాలో అన్ని కళాశాలల్లో సరిపడా భవనాలు, ఫర్నిచర్, తాగునీరు, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలు ఉన్నాయి. ప్రస్తుతం రెగ్యులర్ అధ్యాపకులు ఉండగా అతిథి ఆధ్యాపకుల నియామకంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.జిల్లాలో ప్రాథమిక విద్య ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థ పై విద్యార్థుల స్థితిగతులపై నవతెలంగాణ ప్రత్యేక సంచిక సందర్భంగా జిల్లా మాధ్యమిక విద్యాధికారి రమణి 'నవతెలంగాణ'తో మాట్లాడారు

2లో...

విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడమే

ప్రభుత్వ పాఠశాలల లక్ష్యం

జిల్లా విద్యాశాఖ అధికారి డా. కె నారాయణరెడ్డి



విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ పాఠశాలల లక్ష్యమని జిల్లా విద్యాశాఖ అధికారి డా.కె.నారాయణరెడ్డి అన్నారు. జిల్లాలో బడిబాట నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల ప్రయోజనాలను వివరించి పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించేందుకు ప్రోత్సహించాం. మూసివేసిన బడులను తిరిగి ప్రారంభించామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న విద్య, స్థితిగతులపై నవతెలంగాణ ప్రత్యేక సంచిక సందర్భంగా డీఈఓ నారాయణరెడ్డి 'నవతెలంగాణ'తో మాట్లాడారు..

3లో...

ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య

• జిల్లా ఇంటర్ బోర్డు అధికారి రమణి

యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రభుత్వ కళాశాలలో వచ్చిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలపై ప్రచారం చేయడం మూలంగా విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల్లో చేరేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. జిల్లాలో అన్ని కళాశాలల్లో సరిపడా భవనాలు, ఫర్నిచర్, తాగునీరు, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలు ఉన్నాయి. ప్రస్తుతం రెగ్యులర్ అధ్యాపకులు ఉండగా అతిథి ఆధ్యాపకుల నియామకంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.జిల్లాలో ప్రాథమిక విద్య ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థ పై విద్యార్థుల స్థితిగతులపై నవతెలంగాణ ప్రత్యేక సంచిక సందర్భంగా జిల్లా మాధ్యమిక విద్యాధికారి రమణి 'నవతెలంగాణ'తో మాట్లాడారు. జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకుల చేత నాణ్యమైన విద్యను అందిస్తున్నామని జిల్లా మాధ్యమిక విద్యాధికారి రమణి అన్నారు. ఇంటర్మీడియట్ కళాశాలలో ప్రవేశాలను పెంచేందుకు మండలాల్లో, గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

జిల్లాలో జూనియర్ కళాశాలలు ఎన్ని ఉన్నాయి?

జిల్లాలో 67 ప్రభుత్వ ప్రైవేటు జూనియర్ కళాశాలలు ఉన్నాయి ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 11, గవర్నమెంట్ సెక్టార్ ఆధ్వర్యంలో నడిచే ప్రభుత్వ గురుకులాలు, మోడల్ కళాశాలలు 32, ప్రయివేటు కళాశాలలు, 24 ఉన్నాయి.

కళాశాలల్లో బోధన తీరు?

ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన బోధన తీరు, సౌకర్యాలు, ఇటీవల సాధించిన ప్రభుత్వ కళాశాలలో వివిధ భాషల్లో మీడియంలో విద్య అందుబాటులో ఉంది. తెలుగు, ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ బాలుర కళాశాలలో అందుబాటులో ఉంది. అర్హులైన అధ్యాపకులు ఉత్తీర్ణత శాతం పెంచడానికి కృషి చేస్తున్నారు.సాయంత్రం వేళ స్టడీ అవర్స్, స్లిప్‌టెస్ట్‌లు, విద్యార్థులపై ప్రత్యేకమైన శ్రద్ధ వారిలో విద్యాసక్తి పెంపొందించడం చేస్తున్నారు.

విద్యా సంవత్సరంలో ఫలితాలు ఎలా ఉన్నాయి?

2022 -2023 విద్యా సంవత్సరం జిల్లాల్లో ఇంటర్మీడియట్ ఫలితాలతో పోలిస్తే 2023 - 24 విద్యా సంవత్సరం ఫలితాలు ఆశించిన రీతిలో ఫలితాలు వచ్చాయి.ఈ సంవత్సరంలో మరింత ఫలితాలు వస్తాయని ఆశిస్తున్నాం. విద్యతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎన్ఎస్ఎస్ సేవలు నిర్వహిస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరేటప్పుడు ఉచితంగా అడ్మిషన్ తీసుకుంటాం .స్కాలర్‌షిప్‌లు అందజేస్తాం.వీటితోపాటు ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

జిల్లాలో ప్రభుత్వం కళాశాలల్లో ఎందుకు చేర్పించాలి?

ప్రభుత్వ కళాశాలలో ఉచితముగా నాణ్యమైన విద్య దొరుకుతుంది. సైన్స్ ల్యాబ్‌లు, లైబ్రరీ, విశాలమైన తరగతి గదులు క్రీడా ప్రాంగణం ప్రభుత్వ కళాశాలల్లోనే ఉన్నాయి. పిల్లలపై మానసిక ఒత్తిడి ఉండదు.ప్రయివేట్ యాజమాన్యం మెరుగైన విద్యను బోధన చేస్తామని తెలుపుతూ అధికఫీజులు వసూలు చేస్తుంది. తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి విద్యార్థుల భవిష్యత్ కోసం ఆలోచించాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ బైపీసీ ఎస్టీసి ఎంఈఎస్ తో పాటు వృత్తివిద్య కోర్సులను బోధన జరుగుతుంది. జిల్లాలో ఇప్పటికే ప్రభుత్వ కళాశాలలో 1092 మంది వివిధ కోర్సులలో అడ్మిషన్లు పొందారు.

అనుమతుల్లేని కళాశాలపై చర్యలు?

జిల్లాలో అనుమతులు లేకుండా ప్రయివేట్ కళాశాలలు నడవడంలేదు. అలాంటి కళాశాలలో ఉంటే నా దృష్టికి వచ్చిన వెంటనే చర్యలు తీసుకుంటాం.

కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు?

అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సరిపడా భవనాలు, ఫర్నిచర్,తాగునీరు, మరుగుదొడ్లు సౌకర్యాలు ఉన్నాయి.ఆలేరు కళాశాలలో మరమ్మతులు చేపట్టాల్సి ఉంది.జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చేరడానికి పెద్దఎత్తున ఆసక్తి చూపిస్తున్నారు.ప్రభుత్వ ఇంటర్మీడియట్ బోర్డ్ శాఖ, అధ్యాపకులు, ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్స్, ప్రభుత్వ కళాశాలలో మెరుగైన విద్య కోసం, అత్యుత్తమ ఫలితాల కోసం కృషి చేస్తున్నారు.

కొలుపుల వివేకానంద, భువనగిరి

విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడమే ...

ప్రభుత్వ పాఠశాలల లక్ష్యం

- డా. కె నారాయణరెడ్డి,యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారి

విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ పాఠశాలల లక్ష్యమని జిల్లా విద్యాశాఖ అధికారి డా.కె.నారాయణరెడ్డి అన్నారు. జిల్లాలో బడిబాట నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల ప్రయోజనాలను వివరించి పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించేందుకు ప్రోత్సహించాం. మూసివేసిన బడులను తిరిగి ప్రారంభించామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న విద్య, స్థితిగతులపై నవతెలంగాణ ప్రత్యేక సంచిక సందర్భంగా డీఈఓ నారాయణరెడ్డి 'నవతెలంగాణ'తో మాట్లాడారు..

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల ఫలితాలు ఎలా ఉన్నాయి?.

ప్రయివేటు పాఠశాలల దీటుగా ప్రభుత్వ పాఠశాలల ఫలితాలు ఉన్నాయి. జిల్లాలో 193 ప్రభుత్వ పాఠశాలలో 2023 -24 విద్యా సంవత్సరం గాను 6507 మంది పదవ తరగతి పరీక్ష రాయగా 5721 మంది 90.44 శాతంగా జిల్లాలో ఉత్తీర్ణులయ్యారు. జిల్లాలో ప్రభుత్వ సెక్టార్ పాఠశాలల కలిపి 31 మందికి 10/10 గ్రేడ్లు సాధించడం జరిగింది.

విద్యార్థులను ఆకర్షించే చర్యలు ఏం చేపట్టారు.?

ఈ విద్యా సంవత్సరం 2024-25 కు గాను జూన్ 6 నుండి ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇందులో ప్రజా ప్రతినిధులు, అధికారులు ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల భాగస్వామ్యంలో ఆవాసలవారీగా బడిబాట కార్యక్రమం చేపట్టి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల ప్రయోజనాలను వివరించి వారి పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్చే విధంగా ప్రోత్సహించడం జరిగింది. ఈ సందర్భంగా గతంలో మూసివేసిన ఆరు పాఠశాలలను పున ప్రారంభించడం జరిగింది. మరికొన్ని పాఠశాలలను కూడా తెరిపించే విధంగా కృషి జరుగుతున్నది. విద్యార్థులను ఆకర్షించే విధంగా ఈ బడిబాట కార్యక్రమాన్ని ప్రణాళికను రూపొందించాము.

ప్రభుత్వ పాఠశాలల్లో బహుముఖ కార్యక్రమాలు విద్యార్థుల్లోకి ఎలా తీసుకువెళ్తున్నారు?

పాఠశాలల్లో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలు అనేకం చేపట్టడం జరుగుతున్నది .ఇందులో భాగంగా



విద్యార్థులకు బోధన బోధ నేతర కార్యక్రమాలు లైబ్రరీలపై ప్రత్యేక దృష్టి వహించి పుస్తక పఠనం జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పించడం బాలికలకు స్వీయ రక్షణకు ఝాన్సీ లక్ష్మీబాయి ఆత్మరక్షణగా తరగతులు కరాటే శిక్షణ మొదలైనవి నిర్వహించడం జరుగుతున్నది. పాఠశాలలో వార్షిక దినోత్సవాలనిర్వహణ, మాక్ అసెంబ్లీ, స్వాపరిపాలన దినోత్సవం, క్రీడలు నిర్వహిస్తున్నాం. బాలసభలు నిర్వహించే ప్రతి నాలుగవ శనివారం నో బ్యాగ్ డే నిర్వహణ ద్వారా వారిలోని సృజనాత్మక అంశాలను వెలికి తీయుట ఇన్స్పైర్-మానాక్ ద్వారా ప్రతి సంవత్సరం సైన్స్ ప్రయోగాల అభివృద్ధి అన్ని రకాల జాతీయ దినోత్సవాల నిర్వహణ ద్వారా విద్యార్థులకు జాతీయ భావనలు మొదలైనవి పెంపొందించుటకు అమలుపరిచాము.

వేసవిలో పదవ తరగతి విద్యార్థులకు ఆన్లైన్ తరగతులు నిర్వహించారా!

ఈ వేసవిలో ఈ విద్యా సంవత్సరం లో 9 నుండి 10వ తరగతి వెళ్లాల్సిన విద్యార్థులకు బేసిక్ అంశాలను పెంపొందించాలని నెల రోజుల ప్రణాళిక రూపొందించి ఆన్లైన్ బోధన ద్వారా విషయ నిపుణులచే ప్రత్యేక బోధనా తరగతులు నిర్వహించడం జరిగినది.

అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు ఎలా జరుగుతున్నాయి?

2024 -25 విద్యా సంవత్సరం ముందు వేసవిలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా ప్రతి పాఠశాలలో ఐదు రకాల అత్యవసర పనులు చేపట్టడం జరిగినది. వీటిలో త్రాగునీటి వసతి, మైనర్ రిపేర్లు, మరుగుదొడ్ల మరమ్మత్తులు, విద్యుదీకరణ ,బాలికల నూతన మరుగుదొడ్ల నిర్మాణం, లేని చోట ఇవన్నీ మంచి నాణ్యతలో జరిగేలా పనులు జరుగుతున్నాయి. జిల్లాలో 558 పాఠశాలలో ఇట్టి పనులు చేపట్టడం జరిగినది. ఇందులో ఇప్పటివరకు 370 పైగా పాఠశాలలో ఈ పనులు పూర్తయినవి తదుపరి ఈ పాఠశాలల అన్నిటికి పెయింటింగ్ చేయించి గ్రీన్ చార్ట్ బోర్డులు మరియు డ్యూయల్ డేస్ బెంచీలు కూడా త్వరలో పంపిణీ చేయబడుతాయి.

ఇంగ్లీష్ మీడియం బోధన అమలు చేస్తున్నారా!

ప్రభుత్వ పాఠశాలన్నింటిలోనూ తెలుగు మీడియం తో పాటు ఇంగ్లీష్ మీడియం బోధన జరుగుతున్నది పాఠ్యపుషకాలు రెండు భాషలతో కూడినవి.వర్క్ బుక్ లు విద్యార్థులకు అందజేయబడుతున్నవి. ఇంకా ఉచిత యూనిఫారాలు, పాఠ్యపుస్తకాలు అందజేయబడ్డాయి.

జిల్లాలో పాఠ్యపుస్తకాల పంపిణీ జరిగిందా?

జిల్లాలో ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి 3,13,442 పుస్తకాలు జిల్లాకు అవసరం ఉండగా విద్యాసంవత్సర ప్రారంభంలో లోపే 90 శాతం పాఠ్యపుస్తకాలు జిల్లాకు చేరుకున్నాయి. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు అందజేయడం జరిగినది.

విద్యార్థులకు బోధనలో తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

విద్యార్థులకు బోధనలో సులువుగా అవగాహన కావడానికి అన్ని ఉన్నత పాఠశాలలు కేజీబీవి, మోడల్ స్కూల్లో ఐ ఎఫ్ ద్వారా డిజిటల్ బోధన చేయబడుతున్నది. అంతేకాక వారికి నిరంతర సమగ్ర మూల్యాంకనం చేసి వారి ప్రగతిని ఆన్లైన్ లో నమోదు చేయడం క్లస్టర్ బోధన సమావేశాల ద్వారా ఉపాధ్యాయులకు నిరంతరం బోధన నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు కృషి జరుగుతుంది.

డిజిటల్ క్లాసులు నిర్వహిస్తున్నారా!

ఐ ఎఫ్ ప్యానెల్స్ ద్వారా ఐసిటి ద్వారా కంప్యూటర్ శిక్షణ కూడా అందించబడుతుంది. రోజువారి తరగతుల ఆధారంగా డిజిటల్ క్లాస్ రూమ్ తరగతులను నిర్వహిస్తున్నాము.

బడిబాట కార్యక్రమంలో చేరిన విద్యార్థులు ఎంతమంది?

బడిబాట కార్యక్రమంలో జిల్లాలో 1886 మంది విద్యార్థులు ఇప్పటివరకు నూతనంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేరడం జరిగింది.ఇంకా చాలామంది చేరే అవకాశం ఉంది ఈ చేరికలు ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించే విధంగా ఉంది.

విద్యార్థులకు మనోవికాస తరగతులు నిర్వహించారా?

ఇటీవల కాలంలో జిల్లాలో జరిగిన ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థుల మృతి చాలా బాధాకరం. జరుగుతున్న కొన్ని సంఘటనల దృష్ట్యా జిల్లా విద్యాశాఖ పాఠశాలలో విద్యార్థులకు మనోధైర్యాన్ని పెంచడానికి ప్రేరణ తరగతులు నిర్వహించాము. విద్యార్థుల్లో మానసికంగా వారిలో ధైర్యం నింపడానికి ప్రత్యేక నిపుణుల ద్వారా జిల్లాలో మూడు సెంటర్లో విలాదిమంది విద్యార్థులను సమీకరించి మనోవికాస తరగతులు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగేలా చూడబడుతుంది.

జిల్లాలో ఉపాధ్యాయుల కొరత ఉన్నదా?

జిల్లాలో అన్ని సెక్టార్ల ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు 2883 మంది విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం బదిలీలు, ప్రమోషన్లు చేయాలని కోరగా ఆ కార్యక్రమం జరుగుతున్నది. జిల్లాలో బదిలీలు ప్రమోషన్ల తర్వాత ఉపాధ్యాయుల ఖాళీల సంఖ్య పూర్తిగా తెలుస్తుంది.

వనం రాజు, భువనగిరిఅర్బన్

యువత- గ్రంథాలయాలు

గత సంవత్సరమా, మరుసటి సంవత్సరమా, క్రికెట్ సీజనా, ఎండాకాలమా, వానాకాలమా చలికాలమా అనే సీజన్ సినిమా లకు ఉండదు. ఎప్పుడైనా నిత్య కళ్యాణం పచ్చ తోరణం. ఇదే మోజు నేటి యువతకు గ్రంథాలయాల పట్ల, పుస్తకాల పట్ల నూటికి రెండు మూడు వంతులైనా లేదని బాధపడాల్సివస్తుంది.చలనచిత్రాలను అభిమానించరాదని, ప్రేమించరాదని కాదం. సినిమా ఒక



ప్రభావితమైన మాధ్యమం. అది అన్ని వర్గాల ప్రజలపై ప్రభావం చూపిస్తుంది.నా బాధ ఒక్కటే... గ్రంథాలయాలను నిర్లక్ష్యం చేస్తున్నారే అని! ఇక్కడ ఒకటి గమనించాలి. ప్రముఖ స్టార్ల (ఎన్టీ రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, కృష్ణ సినిమాలు నవల నుంచి స్వీకరించబడి చేయబడ్డవే కదా.. 1982-2000 కాలంలో ఒక స్టార్ కథానాయకుడి సినిమాలు (చిరంజీవి) ఒక నవలా రచయిత నుండి వెలుబడిన కథలు ? ?? ??? ???) వీరేంద్రనాథ్) దాదాపు అన్ని సినిమాలూ ప్రజాదరణ గ్రంథాలయంలో లభించే అవన్నీ ఆధారితమే అని మర్చిపోకూడదు. అంటే సినిమాలు తీసే డైరెక్టర్లు, రచయితలు కూడా గ్రంథాలయాలతో పొత్తు పెట్టుకోవాల్సిన, అవసరం ఉన్నది.

మన రాష్ట్రం, దేశంలోనే కాదు. దేశవిదేశాలలో ఉత్తమోత్తము చలనచిత్రాలు అనేకం గ్రంథాలయాల్లోని పుస్తకాలను, ఆధారంగా చేసుకుని తీసినవే. అంతెందుకు నేడు అనేక సినిమాలు బయోగ్రఫీలుగా మన ముందుకు వస్తున్నాయి. ఈ బయోగ్రఫీ సినిమాలన్నీ కూడా వారి జీవిత చరిత్ర పుస్తకాలనుండి ఎంచుకోబడ్డాయే కదా. అయితే గ్రంథాలయాల ప్రయోజనం సినిమాలకే పరిమితం కాదు. ప్రపంచాన్ని, మానవ జీవితాన్ని సరిగా అర్థం చేసుకోవడానికి, విజ్ఞానాన్ని అందించడానికి సకల సమాచార కేంద్రంగా ఉపయోగపడుతుంది. ముముక్షువు దేవాలయానికి వెళ్లాడు. విజ్ఞాన చక్షువు గ్రంథాలయానికి వెళ్లాడు. చలనచిత్ర శత దినోత్సవం నాడో, షఉటింగ్ నాడో, షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం నాదో తమ సినిమా స్టార్ దర్శనార్థం పడిగాపులు కాస్తే.. సదరు స్టార్లు నీ వంక కనీసం చూడకపోగా పోలీసు లారీ నెబ్బలు: ఒకటో ఆరో వడ్డిస్తారు. అదేవిధంగా సినిమా విడుదల సందర్భంగా మొదటి రోజు, సినీ కథానాయకుడి పుట్టినరోజు సందర్భంగా చేసే హడావుడి, పడే అగచాట్లు మనం చూస్తూనే వున్నాం అదే గ్రంథాలయం కోసమో, కొత్త (పుస్తకాల కోసం ఎదురు చూడడం,హడావుడి చేయడం. లైబ్రరీ ఎక్కువకాలం తెరిచి ఉంచమని (చదవడం కోసం) విజ్ఞప్తులు చేస్తున్నామా? అలాంటిదేమీ వుండదు కదా! హోటల్ దగ్గర, కూడలి దగ్గర, బస్సులలో, రైళ్లలో ప్రయాణిస్తున్నప్పుడు ఫలానా సినిమా బాగా ప్రజాదరణ పొందిందని, ఆ చిత్రంలోని నటీనటుల గురించి బాగా చర్చిస్తాం అలానే గ్రంథాలయానికి ఓ కొత్త పుస్తకం వస్తే పుస్తకంలోని క్యారెక్టర్లు గురించి, పుస్తకం యొక్క కంటెంట్ గురించి, పుస్తకంలో ఉన్న వ్యక్తుల గురించి, రచయిత గురించి కూడలిలో, ప్రయాణాలు చేసేటప్పుడు బస్సులలో, రైళ్లలో చర్చ జరపాల్సిన స్థాయికి వెళ్ళాలి మనం.

2022 లెక్కల ప్రకారం 14 సంవత్సరాల లోపు పౌరులు 25 31 శాతం ఉన్నారు. 16 నుంచి 64 సంవత్సరాల వయస్సు గల పౌరులు 67.6 శాతం ఉన్నారు. 6 సంవత్సరాల పైబడినవారు 6.9శాతం ఉన్నారు.సినిమా హాల్స్ వద్ద సినిమా షఉటింగులు సందర్భంగా వేలమంది యువకులను మనం చూస్తూ ఉంటాం. పౌర గ్రంథాలయాలలో తొంగి చూస్తే పట్టుమని పదిమంది కూడా కనపడతలేదు.ప్రతి పట్టణ ప్రాంతాలలో కనీసం ఒకటి రెండు మాల్స్, థియేటర్లు ఉంటాయి. గ్రామాలలో కూడా టీవీలకు అన్ని రకాల డిష్ నెట్వర్క్లు, ఓటీటీలలో సినిమాలను, వివిధ ఎంటర్టైన్మెంట్ ప్రోగ్రాముల్ని చూస్తున్నారు. అంటే సినిమాలు థియేటర్ల నుండి ఇంటికి మారాయి. కానీ పట్టణ ప్రాంతాలలో ఒకటి రెండు గ్రంథాలయాలైనా ఉన్నాయా? ఉంటే గ్రంథాలయాలకు వచ్చే వారి సంఖ్య ఎంత? గ్రామాలలో గ్రంథాలయాలు ఉన్నాయా? ఉంటే ఉపయోగించుకునే వారు. ఎంతమంది?గ్రంథాలయాల సంస్కృతి. పట్టణ ప్రాంతాలలోనే ఉన్నదా? గ్రామీణ ప్రాంతాలలో లేదా? అడపా దడపా (ప్రైవేటు గ్రంథాలయాలు స్థాపించబడినప్పటికీ వాటి వీక్షకుల సంఖ్య ఎంత? ఒకవేళ ఉన్నా పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే వారే ఈ గ్రంథాలయాల సంస్కృతి పట్టణ గ్రామీణ ప్రాంతాల నుండి గ్రామీణ ప్రాంతాలకి వచ్చే సంస్కృతికి మనం ఎదగలేమా!తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత దఫా 80 వేల ఉద్యోగాలు ప్రకటనార్థం, ఈ దీపా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ప్రకటన సందర్భంగా ఉద్యోగాలకు సన్నద్ధమవుతూ పుస్తకాలతో కుస్తీ పట్టేవారు ఆడపా గ్రంథాలయానికి వస్తుంటారు. వారి సంఖ్య కూడా బహు స్వల్పం. గ్రంథాలయం ఏ ఒక్క పోటీ పరీక్షలకో, న్యూస్ పేపర్లకో, మ్యాగజైన్ కోసమో కాకుండా అన్ని వర్గాల వారు (బాలలు, యువకులు, విద్యార్థులు, మహిళలు, వయోజనులు, వృద్ధులు) ఉపయోగించుకునేందుకు గ్రంథాలయానికి విచ్చేస్తుంటాడు. తడపా

మనం అదే గ్రంథాలయానికి వెళ్తే...

బెల్ రింగ్ చేయగానే భవభూతి ప్రజెంట్ ప్లీజ్ అంటారు. ఇదిగో అనగానే నన్నయ, తిక్కన Hullo అనగానే హోమర్, జస్ట్ ఎ వర్ట్ అనగానే షేక్స్ పియర్, నమస్తేఅంటంతో కాళిదాసు, వందనం అనగానేవాల్మీకి, సమస్కారము అనగానే శ్రీ నాదుడు, సుప్రభాతం అనగానే శంకర స్వామి, Respond, shelfలోంచి దూకి మీపు At Your Service sor మెదడుకు మేత వేస్తారు. చక్కటి పుస్తకాల చెంత సేద తీరుతారు. Only thing is you have to sit at the feet of great masters of the past in literature. history, culture and great civilization.పుస్తకాల రూపంలో దాగి ఉండే కొన్ని లక్షల మంది మేధావుల, దార్శనికుల కళా శ్రేష్ఠుల వైజ్ఞానిక శాస్త్రవేత్తల, చరిత్రకారుల, రచయితల మనోభావాలు ఉంటాయి.గ్రంథాలయమనగానేనలుగురు వచ్చి మాత్రమే అనుకోవడం పొరపాటు, ARE కూర్చొని నాలుగు పుస్తకాలు ఉండడంనిజానికి గ్రంథాలయం కొన్ని లక్షలమంది గురుదేవులకు, మేధావులకు నిలయమది. గ్రంథాలయాల బీరువాలలో ఉద్దండులున్నారు. ట్యూషన్ ఫీజు ఆశించకుండా ప్రౌఢ వాగుంబన, కవితా కమనీయకం, సుకుమార బావు కథ, కల్పనా చతురత, పదప్రయోగ నిపుణత, పద్య నిర్మాణ కళలతల్లో తర్ఫీదు యిస్తారు. హాజం వదలి నిజం గుర్తించి సప్రమతతో . మహామహుల వద్ద కూర్చోవాలి Reverent studytreasure house of wis dom,magical తెరవబడతాయి.రస్కిన్ మహాశయుడు ఏమని సెలవిచ్చాదంటే No wealth will bribe. no name overame, no artifice deceive the guardian of the elisan gates. Gold digging అవసరం %జతీబసవ, క్షమబసవ చీబసవ% కవిత్వం కాదు, ఆలోచనలు కాదు. అది నైతిక పతనానికి షార్ట్ కట్... గ్రంథాలయాలను అందులో ఉన్న పుస్తకాలను, అందులో ఉన్న జ్ఞానాన్ని తదేకంగా స్వీకరిస్తే సత్ విలువలు కలిగిన పౌరులుగా, యువత తయారయి సత్ ఆలోచనలు, సత్ సాహిత్యం, సత్ప్రవర్తన, సత్ మార్గం వంటి జ్ఞానవంతమైన సమాజానికి బీజాలు వేయవచ్చు.నార్ల వెంకటేశ్వరరావు గారు ఒక సందర్భంలో మాట్లాడుతూ నా మటుకు నాకు ఏదైనా గ్రంథాలయంలో పాదం పెట్టగానే కానవచ్చేని పుస్తకాల వరుసలు కావాని భుజాలను రాసుకుంటూ వాల్మీకి సరసన హెూమర్, కాళిదాసు సరసన షేక్స్ పియర్. బుద్ధుని సరసన సోక్రటీస్, ఆర్యభట్ట సరసన న్యూటన్ ప్రభతులే.. మన విజ్ఞానం, కళలు, సాహిత్యం, సంస్కృతి, ఆచార వ్యవహారాలు, నాగరికత, విలువలు మన పెద్దలు పెట్టిన పెట్టిన బిక్షనే వీరిని శు శ్రూష చేయనిదే. వీరు రాసిన పుస్తకాల అవపోస పట్టనిదే, వారి సిద్ధాంతాలను, ఆశయాలను ఆచరించకపోతే మనం ఏమీ నేర్వలేం. ఒక అరుగైనా ముందుకు వేయలేం. విజ్ఞాన పదాన నడవలేం మనం ఒక గొప్ప చరిత్రకారులుగా, కవులుగా, సాహిత్యకారులుగా, కళాకారుటుగా, మేధావి గా, రచయితగా, శాస్త్రవేత్తగా ఎడగాలంటే గ్రంథాలయాలలో ఉన్న పుస్తకాలను శుశ్రూష చేయాల్సిందేగా మరి.



ఈ దృష్టితో యువకులు గ్రంథాలయాలను అంతకంత హెచ్చుగా చూడగలరని ఆ గ్రంథాలయంలో ఉన్న జ్ఞాన పుస్తకాలను అవపోసపట్టాలని ఆశిద్దాం.ఒక సినిమా ప్రజాదరణ పొందాలంటే హిట్లు లేదా పట్టు) మెజారిటీ ప్రాధాన్యత యువకులచే ఒక గ్రంథాలయం చదువరుల ఆధరణ పొందాలంటే మెజార్టీ యువకులు ప్రాధాన్యత ఉండాలి. అంటే ఇక్కడ ప్రస్తుత కాటంలో యువకులు గ్రంథాలయానికి వస్తున్నారు, కానీ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు మాత్రమే. ఇది మంచి పరిణామం కాదు. యువకులు గ్రంథాలయానికి మరచాలి. పోటీ పరీక్షల, అకడమిక్ పుస్తకాలే కాకుండా, నవలాలు, కథలు, జీవిత చరిత్రలు, సామాజిక, రాజకీయ, ఆర్థిక విషయాలు ఇలా సకల విజ్ఞాన సంపదను అందిపుచ్చుకోవాలి.

ఇంజనీరింగ్ కాలేజీ ప్రవేశానికి కౌన్సెలింగ్ ఈ నెల 27 నుంచి ప్రారంభం

కాలేజీల గుర్తింపు ఆలస్యం!

ఇంజనీరింగ్ కాలేజీల్లో ప్రవేశానికి నిర్వహించే కౌన్సెలింగ్ ప్రక్రియ ఈ నెల 27 నుంచి ప్రారంభం కానుంది. అయితే కాలేజీ ల్లో తనిఖీలు పూర్తి అయినా విశ్వవిద్యాలయాలు తమ పరిధిలోని కాలేజీలకు ఇప్పటివరకూ అనుబంధ గుర్తింపు ఇవ్వలేదు. ఇది వస్తే తప్ప కౌన్సెలింగ్‌లో పాల్గొనే కాలేజీలు సీట్ల వివరాలు వెల్లడించడం సాధ్యం కాదు. కౌన్సెలింగ్ వెబ్‌సైట్‌లో కాలేజీలు, కోర్సుల వివరాలు ఉంటేనే విద్యార్థులు కూడా ఆప్షన్లు ఇవ్వగలుగుతారు. నిజానికి ప్రతి ఏటా ఈ ప్రక్రియ ఆలస్యమవుతోంది.రాష్ట్రంలోని అన్ని కాలేజీలు, కోర్సులు తొలి కౌన్సెలింగ్‌లో అందుబా టులో ఉండకపోవడం సర్వసాధారణంగా మారింది. దీనివల్ల విద్యార్థులు గందరగోళానికి గురవుతు న్నారు. ఈ ఏడాది ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ ఉమ్మడి ప్రవేశ పరీక్ష (టీజీ ఈఏపీ సెట్- 2024)లో అర్హత సాధించిన వారంతా 27వ తేదీన కౌన్సెలింగ్కు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. 30వ తేదీ నుంచి ఆప్షన్లు ఇవ్వాల్సి ఉంటుంది.

ఏటా ఆలస్యమే

రాష్ట్రంలో 178 ఇంజనీరింగ్ కాలేజీలున్నాయి. ఇందులో 17 కాలేజీలు ప్రభుత్వ ఆధీనంలోని విశ్వవిద్యాలయాల పరిధిలో ఉన్నాయి. మిగిలిన 161 కాలేజీలు ప్రైవేటువి. ఇవి ఇంజనీరింగ్ బ్రాంచ్‌లు.సెక్షన్లు, సీట్లకు సంబంధించి ముందు అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) అనుమతి తీసుకోవాలి.ఈ మేరకు 33 కాలేజీలు మినహా అన్నీ అనుమతి తీసుకున్నాయి. ఏఐసీటీ ఈ అనుమతి తీసుకున్న 128 కాలేజీలు తన పరిధిలోని విశ్వవిద్యాలయం నుంచి గుర్తింపు పొందాల్సి ఉంటుంది.తగిన సంఖ్యలో బోధన సిబ్బంది, అవసరమైన మౌలిక వసతులు ఉన్నాయా? అనే అంశాన్ని పరిశీలించి అనుమతులిస్తాయి.ఏటా ఈ ప్రక్రియ ఆలస్యమవుతోంది.

తనిఖీలు పూర్తయినా

ఈ ఏడాది పరిస్థితి కాస్త భిన్నంగా ఉంది. వీసీల పదవీ కాలం మే 21తో ముగిసింది. ఈలోగానే తనిఖీలు పూర్తి చేశారు. గుర్తింపు ఇవ్వడానికి అన్ని అర్హతలూ ఉన్నాయని వీసీలు నిర్ధారించారు. అయితే తనిఖీ బృందాల వైఖరిపై ప్రభుత్వానికి కొందరు ఫిర్యాదులు చేశారు.ఈ నేపథ్యంలోనే అనుబంధ గుర్తింపు జారీని నిలిపివేశారు.ఆ తర్వాత పది వర్సిటీలకు ఐఏఎస్‌లు వీసీలుగా వచ్చారు. వీరు ప్రస్తుతం ప్రతి కాలేజీ వివరాలు తెప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు.

సీట్ల లెక్క తేలెదెప్పుడు?

రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కాలేజీల్లో మొత్తం 1.22 లక్షల సీట్లున్నాయి.ఇందులో 83 వేల సీట్లు కన్వీ నర్ కోటా కింద ఉన్నాయి.వీటిల్లో 58 శాతం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, ఇతర కంప్యూటర్ కోర్సుల్లో ఉన్నాయి. డిమాండ్ లేని సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ బ్రాంచ్‌ల్లో సీట్లను, సెక్షన్లను ప్రయివేట్ కాలేజీలు తగ్గించుకుంటున్నాయి. వీటి స్థానంలో కంప్యూటర్ సైన్ బ్రాంచీల్లో సీట్లు పెంచమని కోరుతున్నాయి.ఈ ఏడాది కూడా ఈ విధంగా 80 కాలేజీల నుంచి దరఖాస్తులు వచ్చాయి..





విద్యార్థి జీవితంపై మొబైల్ ఫోన్ల ప్రభావం

నేటి ప్రపంచంలో మొబైల్ ఫోన్లు చాలా అవసరం. దాదాపు ప్రతి యువ విద్యార్థికి ఒకదానికి ప్రాప్యత ఉంది.ఇది విద్య పని చేసే విధానాన్ని కూడా మార్చిన సాధనం.డిజిటల్ ప్రపంచం చాలా సర్దుబాటు అవుతుంది. స్మార్ట్‌ఫోన్‌లు, ఇంటర్నెట్, సోషల్‌మీడియా, అపరిమిత వనరులు - అన్నీ కొంచెం ఎక్కువ అనిపించవచ్చు, కానీ అదే సమయంలో, ఈ విషయాలు చాలా అవసరం. మొబైల్ ఫోన్‌ని యాక్సెస్ చేయడం విద్యార్థి జీవితం, వారి విద్యా ప్రయాణంపై భారీ ప్రభావాన్ని చూపుతుందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఏదైనా ఆవిష్కరణ వలె, మొబైల్‌ఫోన్లు మంచివైపు, చెడులను కలిగి ఉంటాయి. విద్యార్థి జీవితంపై మొబైల్ ఫోన్ల ప్రభావం ఎంతమేరకు ఉందో అర్థం చేసుకునేందుకు ఈ రెండు పార్శ్వాలను గుర్తుంచుకోవాలి. మొబైల్ ఫోన్లు విద్యార్థులను ప్రభావితం చేసే కొన్ని మంచి మరియు చెడు మార్గాలు ఇక్కడ ఉన్నాయి.?


విద్యార్థులపై మొబైల్ ఫోన్‌ల సానుకూల ప్రభావాలు

మొబైల్‌ఫోన్ యొక్క అతిపెద్ద ప్రయోజనం కమ్యూనికేషన్ సౌలభ్యం. విద్యార్థులు తమ సహచరులు, వారి ఉపాధ్యాయులు, వారి తల్లిదండ్రులు మరియు వారి స్నేహితులకు 24/7 యాక్సెస్‌ను కలిగి ఉంటారు. అంటే ఏదైనా సందేహాన్ని పరిష్కరించాలి లేదా పంచుకోవాల్సిన సమాచారం నిమిషాల వ్యవధిలో చేయబడుతుంది. ఒత్తిడితో కూడిన పరీక్షా సమయాల్లో లేదా విద్యార్థులు గైర్హాజరైనప్పుడు ఇది ప్రత్యేకంగా ఉపయోగపడుతుంది.ఎందుకంటే వారు తప్పిపోయిన పనిని సులభంగా తెలుసుకోవచ్చు. విద్యార్థుల భద్రత, భద్రత మొబైల్ ఫోన్ యొక్క మరొక ప్రధాన సానుకూల ప్రభావం. స్థాన సేవలు, టెక్స్‌లు లేదా ఫోన్‌కాల్‌ల ద్వారా, విద్యార్థులు అన్ని సమయాల్లో సురక్షితంగా మరియు సురక్షితంగా ఉంటారని తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు హామీ ఇవ్వవచ్చు. అదనపు తరగతులకు వెళ్లడం, కో-కరిక్యులర్‌లలో పాల్గొనడం, స్కూల్ ట్రిప్‌లో ఊరు బయటికి వెళ్లడం మొదలైనవి ఎప్పుడూ ఒత్తిడికి దూరంగా ఉండవు. మొబైల్ ఫోన్లు ప్రపంచాన్ని మన ఇళ్లలోకి తెచ్చాయి. విద్యార్థుల కోసం, స్మార్ట్‌ఫోన్‌లు వారి చేతివేళ్ల వద్ద అంతులేని విజ్ఞాన ప్రపంచాన్ని సూచిస్తాయి.విద్యార్థికి అవసరమైన అన్ని సమాచారం మరియు సాంకేతికత, అన్ని సమయాల్లో వారికి సులభంగా అందుబాటులో ఉంటుంది, ఇది అధ్యయన ప్రక్రియను మరింత క్రమబద్ధంగా, ప్రభావవంతంగా చేస్తుంది.

మొబైల్ ఫోన్‌లు తరగతి గదికి సౌలభ్యం మరియు ప్రాప్యతను కూడా తీసుకువచ్చాయి . ఇంతకుముందు, కంప్యూటర్ లేని విద్యార్థులు ఆన్‌లైన్‌లో పరిశోధన చేయలేరు లేదా ఇంటర్నెట్ సేవలను పొందలేరు. అయినప్పటికీ, స్మార్ట్‌ఫోన్‌లతో, విద్యార్థులు వారితో అన్ని సమయాలలో ఇంటర్నెట్‌ని



కలిగి ఉంటారు, అంటే ఆన్‌లైన్‌లో అధ్యయనం చేయడం లేదా పరిశోధన చేయడం చాలా వేగంగా, సౌకర్యవంతంగా ఉంటుంది.విద్యార్థి జీవితంలో సమయ నిర్వహణ, సంస్థలో మొబైల్ ఫోన్‌లు కూడా పెద్దపాత్ర పోషిస్తాయి .నోట్‌ప్యాడ్‌లు, అలారాలు,



రిమైండర్‌లు, క్యాలెండర్‌లు, డిజిటల్ ఆర్గనైజర్లు, జాబితా-మేకర్‌లు వంటి యాప్‌లు విద్యార్థులు తమ విద్యాసంబంధమైన మరియు పాఠ్యేతర జీవితాన్ని ట్రాక్‌లో ఉంచడంలో సహాయపడతాయి.వారు అసైన్‌మెంట్ గడువును ఎప్పటికీ కోల్పోరని లేదా పరీక్ష తేదీని మరచిపోరని వారు నిర్ధారించగలరు. విద్యార్థులకు చదువులో సహాయం చేయడమే కాకుండా, వారిని ఒత్తిడి లేకుండా ఉంచడంలో, వారికి అవసరమైన కొంత విశ్రాంతిని కల్పించడంలో మొబైల్‌ఫోన్‌లు కూడా భారీ పాత్ర పోషిస్తాయి. మొబైల్‌ల ద్వారా, విద్యార్థులు సంగీతం వినవచ్చు, పుస్తకాలు చదవవచ్చు, సినిమాలు చూడవచ్చు, కొత్త అభిరుచులను ఎంచుకోవచ్చు, పాడ్‌క్యాస్ట్‌లు వినవచ్చు, గేమ్‌లు ఆడవచ్చు, వారి స్నేహితులతో కనెక్ట్ అవ్వవచ్చు, ప్రాథమికంగా వారి మనస్సును పనికి దూరం చేసే కార్యకలాపాలలో పాల్గొనవచ్చు మరియు వారికి కొంత సమయం ఇవ్వవచ్చు. చైతన్యం నింపుతాయి.

విద్యార్థులపై మొబైల్ ఫోన్ల ప్రతికూల ప్రభావాలు

విద్యార్థి జీవితంలో అతిపెద్ద పరధ్యానం స్మార్ట్‌ఫోన్ నుండి వస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఎంత సమయం వృధా అవుతుందో కూడా తెలుసుకోకుండా, విద్యార్థులు సమయాన్ని వెచ్చించగలిగే అనేక ఛానెళ్లను ఫోన్ అందిస్తుంది. సోషల్ మీడియా, మూవీ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్‌లు, గేమింగ్ మొదలైనవన్నీ విద్యార్థి యొక్క పాఠశాల జీవితాన్ని మరియు విద్యా పనితీరును తీవ్రంగా ప్రభావితం చేసే తీవ్రమైన పరధ్యానాలు. మొబైల్ ఫోన్‌లు కొన్ని ఆరోగ్య ప్రమాదాలతో కూడి ఉంటాయి . మొబైల్ స్క్రీన్‌ల బ్లూ లైట్ కంటిచూపు సమస్యలను కలిగిస్తుంది. అదేవిధంగా, కొంత మంది పిల్లలకు ఫోన్‌ల నుండి వచ్చే రేడియేషన్ హానికరం. ఇది కాకుండా, శారీరక వ్యాయామం లేకపోవడం, నిద్ర లేమి, తలనొప్పి కూడా మొబైల్ ఫోన్ వాడకంతో ముడిపడి ఉన్న కొన్ని ఆరోగ్య సమస్యలు. మొబైల్ ఫోన్‌ల యొక్క అతిపెద్ద ప్రమాదాలలో ఒకటి అవి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లకు అందించే యాక్సెస్ . సోషల్ మీడియాను అధికంగా ఉపయోగించడం వల్ల శారీరక ఆరోగ్య సమస్య లతో పాటు తీవ్రమైన మానసిక, భావోద్వేగ ఆరోగ్య రుగ్మతలు కూడా ఉన్నాయి. సోషల్ మీడియా వ్యసనం, సైబర్ బెదిరింపు, శరీర చిత్ర సమస్యలు, నిరాశ, ఆందోళన, పరాయీకరణ మొదలైనవి. సోషల్ మీడియా, అందువల్ల, చిన్న పిల్లలలో స్మార్ట్‌ఫోన్‌లు బాధ్యత వహించే కొన్ని సమస్యలు.మొబైల్ ఫోన్‌లు మీ వేలికొనలకు వనరుల ప్రపంచాన్ని అందజేస్తాయి కాబట్టి, ఇది విశ్వసనీయత లేని కొన్ని వనరులకు కూడా దారి తీస్తుంది. మొబైల్ ఫోన్‌లు విద్యార్థులను నమ్మదగని మూలాధారాలు, తప్పుడు సమాచారం, ప్రచారం, అనుచితమైన కంటెంట్, వారి విద్య, వ్యక్తిగత జీవితాలకు పెద్దమొత్తంలో హాని కలిగించే ఇతర విషయాలను బహిర్గతం చేస్తాయి.





నవతెలంగాణ

ప్రత్యేక 'లా' కెరీర్ ఎంచుకోవాలా..? టాప్‌లా కోర్సులు

నవతెలంగాణ-భువనగిరి

ఇంటర్ తర్వాత నేరుగా డిగ్రీలో మాత్రమే చేరాలనే నియమం ఏమీ లేదు. ఇతర ఎన్నో కోర్సులు అందుబాటులో ఉన్నాయి.ముఖ్యంగా న్యాయవాదిగా కెరీర్‌లో స్థిరపడాలని కోరుకునేవారు ఇంటర్ నుంచే పునాది ఏర్పరచుకోవచ్చు.న్యాయ కోర్సుల ద్వారా న్యాయమూర్తులు, న్యాయవాదులు, క్రిమినల్ ప్రొఫైలర్లుగా ఎదగవచ్చు. అందుకు ఇంటర్ తర్వాత బీఏఎల్ఎల్‌బీ, బీఎస్‌సీఎల్‌బీ, బీబీఏ ఎల్ఎల్‌బీ, బీకామ్ ఎల్ఎల్ఎల్‌బీ కోర్సులు అందుబాటులో ఉన్నాయి..

న్యాయవాద వృత్తి అంటే గంటల తరబడి ఒకటే కేసు గురించి పరిశోధించవల్సి ఉంటుంది.ఒక కేసును గెలవడానికి న్యాయ పరిశోధనలో మునిగిపోవాలి.అందుకు చట్టంలో సత్వరమార్గాలు ఏమీ లేవు. తెలివైన న్యాయవాదికి వారి తెలివిని అభివృద్ధి చేయడానికి ఎన్నో యేళ్ల అనుభవం అవసరం. ఏది ఏమైనప్పటికీ ఈ రోజుల్లో భారతీయ న్యాయవాదులలో వ్యాపారం, కుటుంబం, సైబర్, పేటెంట్ చట్టంతో సహా 'లా' కోర్సులో వివిధ స్పెషలైజేషన్లు బాగా పాపులారిటీ సంపాదించుకున్నాయి.అయితే లా కోర్సులను అభ్యసించడానికి కౌన్సెలింగ్, అడ్మిషన్ ప్రాసెస్ వంటి వివరాలు మీకోసం అందిస్తున్నాం.లా కాలేజీల్లో యుజి, పిజి ప్రవేశాలకు అనేక ఎంపిక విధానాలు ఉన్నాయి. అండర్ గ్రాడ్యుయేట్, గ్రాడ్యుయేట్ స్థాయిలలో లా ప్రోగ్రామ్‌లలో అడ్మిషన్ తీసుకోవాలనుకునే వారికి ఈ కింది కోర్సులు అందుబాటులో ఉన్నాయి. అవేంటంటే..

ఎల్.ఎల్.బీ(3-సంవత్సరాల) ప్రోగ్రామ్‌లో ప్రవేశం పొందేందుకు కనీసం 45%తో హయ్యర్ సెకండరీ



స్కూల్/ఇంటర్మీడియట్ (10o2) లేదా దానికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి. ఎల్ ఎల్ ఎం ప్రవేశం పొందాలంటే తప్పనిసరిగా గ్రాడ్యుయేట్ అయి ఉండాలి. లేదా అందుకు సమానమైన డిగ్రీని



కలిగి ఉండాలి.

లా కోర్సుల ప్రవేశ పరీక్షలు

మన దేశంలోని లా కాలేజీలు, యూనివర్సిటీలు ప్రవేశాలు పొందాలంటే కామన్ లా అడ్మిషన్ టెస్ట్(క్లాట్) , ఆలిండియా లా ఎంట్రన్స్ టెస్ట్(ఏఐఎల్ఈటీ), లా స్కూల్ అడ్మిషన్ టెస్ట్ (ఎల్ఎస్ఏటీ ఇండియా), ఢిల్లీ యూనివర్సిటి ఎల్ఎల్‌బీ ప్రవేశ పరీక్ష, మహారాష్ట్ర లా కామన్ ఎంట్రన్స్ టెస్ట్, సింబయాసిస్ లా అడ్మిషన్ టెస్ట్.. వంటి ప్రవేశ పరీక్షల్లో ఏదైనా ఒకటి రాసి ప్రవేశాలు పొందవచ్చు.

మన దేశంలో ఉన్న వివిధ లా కోర్సుల వివరాలు..

12వ తరగతి తర్వాత లా కోర్సులను అభ్యసించాలనుకునే అభ్యర్థులకు మన దేశంలో అందుబాటులో ఉన్న అన్ని రకాల లా కోర్సులు ఇవే.. బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ & బ్యాచిలర్ ఆఫ్ లెజిస్లేటివ్ లా (ఆనర్స్), బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ & బ్యాచిలర్ ఆఫ్ లెజిస్లేటివ్ లా, కామర్స్ & బ్యాచిలర్ ఆఫ్ లెజిస్లేటివ్ ఆఫ్ లా (ఆనర్స్)బీటెక్ ఎల్ బి బ్యాచిలర్ ఆఫ్ టెక్నాలజీ & బ్యాచిలర్ ఆఫ్ లా, -బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ & బ్యాచిలర్ ఆఫ్ లెజిస్లేటివ్ ఆఫ్ లా (ఆనర్స్), బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ & బ్యాచిలర్ ఆఫ్ లెజిస్లేటివ్ లా, బ్యాచిలర్ ఆఫ్ లా

డిప్లొమా లా కోర్సులు

ఇంటర్ తర్వాత ఈ కింది డిప్లొమా కోర్సులలో దేనినైనా అభ్యసించవచ్చు.డిప్లొమా ఇన్ బిజినెస్ లా.డిప్లొమా ఇన్ కో-ఆపరేటివ్ లా.కార్పొరేట్ లాస్ & మేనేజ్‌మెంట్‌లో డిప్లొమా.డిప్లొమా ఇన్ క్రిమినల్ లా.డిప్లొమా ఇన్ క్రిమినాలజీ.డిప్లొమా ఇన్ సైబర్ లా.డిప్లొమా ఇన్ హ్యూమన్ రైట్స్.డిప్లొమా ఇన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లాస్.అంతర్జాతీయ చట్టాలలో డిప్లొమా,కార్మిక చట్టాలలో డిప్లొమా,డిప్లొమా ఇన్ లేబర్ లాస్ అండ్ లేబర్ వెల్ఫేర్.డిప్లొమా ఇన్ టాక్సేషన్ లాస్.డిప్లొమా ఇన్ ఉమెన్ స్టడీస్ & జెండర్ జస్టిస్.

భారతదేశంలోని టాప్ లా కాలేజీలు

నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ, బెంగళూరు.నేషనల్ లా యూనివర్సిటీ, న్యూఢిల్లీ.రాజీవ్ గాంధీ స్కూల్ ఆఫ్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ లా, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఖరగ్‌పూర్.నేషనల్ లా యూనివర్సిటీ, జోధ్‌పూర్.జిందాల్ గ్లోబల్ లా స్కూల్, సోనిపట్.గుజరాత్ నేషనల్ లా యూనివర్సిటీ, గాంధీనగర్.ఫ్యాకల్టీ ఆఫ్ లా, యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీ, ఢిల్లీసింబయాసిస్ లా స్కూల్, పూణే.బనారస్ హిందూ యూనివర్సిటీ, వారణాసి.హిదయతుల్లా నేషనల్ లా యూనివర్సిటీ, రాయ్‌పూర్

ఆర్మీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లా, మొహాలి. నల్సార్ యూనివర్సిటీ.

బ్యాచిలర్ ఆఫ్ లా (ఎల్ఎల్‌బీ) కోర్సులు

హైస్కూల్ తర్వాత లా కోర్సు అభ్యసించాలని కోరుకునే వారు మూడు సంవత్సరాల బ్యాచిలర్ ఆఫ్ లాస్ ప్రోగ్రామ్ చదవాల్సి ఉంటుంది. అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం రెండు రకాల లా కోర్సులు ఉన్నాయి. ఒకటి గ్రాడ్యుయేషన్ తర్వాత మూడు సంవత్సరాలు, మరొకటి ఐదేళ్లు.బ్యాచిలర్ ఆఫ్ లాస్ ఎల్.ఎల్.బి (ఆనర్స్)ఫ 12వ తరగతి పూర్తి చేసిన తర్వాత 3 సంవత్సరాల అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీని చదవాలి. మేజిస్ట్రేట్, మున్సిఫ్ (సబ్-మేజిస్ట్రేట్), నోటరీ, పబ్లిక్ ప్రాసిక్యూటర్, సొలిసిటర్, లీగల్ అడ్వైజర్, ట్రస్టీ, టీచర్, లెక్చరర్, లా రిపోర్టర్‌తో సహా ఈ డిగ్రీ చదివిన తర్వాత పలు రకాల ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి.బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ ం బ్యాచిలర్ ఆఫ్ లాస్(బి ఏ ఎల్ ఎల్ బి). 12వ తరగతి పూర్తి చేసిన తర్వాత బి ఎ ఎల్ ఎల్ బి కోర్సును ఎంచుకోవచ్చు. చాలా మంది విద్యార్థులు ఈ కోర్సును ఎంచుకుంటారు. మొత్తం ఐదేళ్లు చదవాలి.

బి.టెక్. ఎల్ ఎల్ బి: సాంకేతికతను ఉపయోగించి చట్టంలో నైపుణ్యం పొందాలనుకుంటే ఇది ఉత్తమ ఎంపిక. ఐటి సి ఏలేదా సి ఏస్ నేపథ్యం ఉన్న అభ్యర్థులు ఈ కోర్సు ఎంచుకోవచ్చు.

బీకాం ఎల్.ఎల్.బి :

బీకాం ఎల్ఎల్‌బీ ఐదేళ్ల ప్రొఫెషనల్ లా డిగ్రీ. ఇది బ్యాచిలర్ ఆఫ్ కామర్స్ అండ్ లెజిస్లేటివ్ ఇది చట్టం, బిజినెస్ అంశాలను ప్రస్తావిస్తుంది. బీకాం ఎల్.ఎల్.బి కోర్సులో బిజినెస్ కమ్యూనికేషన్, ఆడిటింగ్, ఎకనామిక్స్, బిజినెస్ స్టాటిస్టిక్స్ వంటి అంశాలు ఉంటాయి.

బీఎస్సీ ఎల్ఎల్‌బీ

బీఎస్సీ ఎల్ఎల్‌బీ బ్యాచిలర్ డిగ్రీతో ప్రారంభమవుతుంది. ఇంటర్ తర్వాత న్యాయ కోర్సులను ఎంచుకునేవారు ఈ కోర్సులో గ్రాడ్యుయేట్లు సైన్స్ అధ్యయనంతోపాటు లా కోర్సును అభ్యసిస్తారు.

లా కోర్సులలో మరికొన్ని ముఖ్యమైన డిప్లొమా కోర్సులు

డిప్లొమా ఇన్ లేబర్ లాస్ అండ్ లేబర్ వెల్ఫేర్.డిప్లొమా ఇన్ టాక్సేషన్ (డి టి ఎల్).డిప్లొమా ఇన్ సైబర్ లా.విద్యార్థులు గ్రాడ్యుయేషన్ తర్వాత మూడేళ్ల ఎల్.ఎల్.బి డిగ్రీని లేదా ఇంటిగ్రేటెడ్ లీగల్ డిగ్రీ) కొనసాగించాలనుకుంటున్నారా అనేది వారి వారి ఇష్టాన్ని బట్టి ఉంటుంది. లా ప్రోగ్రామ్‌ను పూర్తి చేసిన



తర్వాత పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, న్యాయమూర్తులు వంటి అనేక రకాల ఉపాధి అవకాశాలు పొందవచ్చు. పలు యూనివర్సిటీలు వివిధ అంశాలపై డిప్లమా కోర్సులను కూడా ప్రవేశపెడుతున్నారు నల్సార్ యూనివర్సిటీ తోపాటు ఇటీవల ఇతర యూనివర్సిటీలు ప్రత్యేకమైన కోర్సులను ప్రవేశపెట్టాయి . నల్సార్ యూనివర్సిటీ తెలుగులో ప్రత్యేకమైన అంశాలపై డిప్లమా కోర్సులు షార్ట్ టర్మ్ కోర్సులను డిస్టెన్స్ ఎడ్యుకేషన్ లో ప్రవేశపెట్టారు. రాజ్యాంగంపై పూర్తి అవగాహన కలిగించే విధంగా ప్రయత్నాలు సాగుతున్నాయి.



ఉపాధ్యాయులు -విలువలు

ప్రపంచీకరణ నేపథ్యంలో స్వరూప స్వభావాలు మారిపోయిన విద్యాలయాల్లో అలనాటి గురు శిష్య సంబంధాలు కనుమరుగై పోయాయి. ఆర్థిక ప్రయోజనాలే ప్రాతిపదికగా విద్యాబోధన, విజ్ఞానార్జన జరుగుతున్న తరుణంలో ఉపాధ్యాయులు కొంతైనా ఆత్మావలోకనం చేసుకునేందుకు సాధారణంగా టీచర్లు ఎక్కువగా మాట్లాడే స్వభావాన్ని కలిగి ఉంటారు. ఇది ఎప్పుడూ పాఠాలు బోధించే పనిలో ఉండడం వల్ల అలవాటయి ఉండవచ్చు. అందుచేత కాస్త సమయం చిక్కినా, పిచ్చాపాటీ మాట్లాడుకోవడానికి ఎక్కువగా ఆసక్తి చూపిస్తారు. ప్రతి స్కూల్లోనూ టీచర్లకు ప్రత్యేకంగా స్టాఫ్రూమ్ ఉంటుంది. అక్కడ తప్పిస్తే, కారిడార్లలో కానీ ఎక్కడ పడితే ఇక్కడ కబుర్లు చెప్పుకోవడం వల్ల పిల్లలు దృష్టిలో మర్యాదను కోల్పోతారు. ముఖ్యంగా ఎడాపెడా కబుర్లు చెప్పుకుంటూ గడిపే తమకు, ఉపాధ్యాయులకు మధ్య పెద్ద తేడా లేదనే భావనకు గురవుతారు. ఇతరుల గురించి కబుర్లు అసలే వద్దు: కబుర్లు చెప్పుకునే సందర్భాల్లో,ఎక్కువ భాగం గాసిప్స్ ఆసక్తి చూపిస్తుంటారు. గాపిల్స్లో నిజం ఉండదు. కానీ అవి జెట్ ఫ్లేస్ కన్నా వేగంగా ప్రయాణం చేస్తాయి. అబద్దాలు. పకాదు అలా అలా ప్రయాణం చేసి, చివరకు లేనిపోని చర్చలకు దారి తీస్తాయి. ఇందువల్ల పుకార్లకు లోనయిన వ్యక్తులు బాధపడడమే కాకుండా. గాసిప్స్ పాల్గొన్న టీచర్ప స్వభావంపై ఒక దరాభిప్రాయం: కలుగుతుంది. కొన్ని ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యం వీటిపట్ల అనవసర ఆసక్తిని కనపరచడం వల్ల కూడా ఈ అలవాటు కొనసాగుతుంటుంది. గాసిప్స్ టీచర్ల పనితీరును తీవ్రంగా ప్రభావితం చేస్తాయి.సితూరీలు వద్దు...కబుర్లు చెప్పుకునే సమయంలో ఎక్కువ భాగం గాసిప్స్, ఒకరి మీద ఒకరు చెప్పుకోవడం చాలా తప్పు.ఇవ్వాళ పితూరీలు ఎవరిమీదో చెప్పుకున్నట్లు కనిపించినా రేపు మీమీద కూడా చెప్పుకోవచ్చు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం కొన్ని స్కూళ్ల యాజమాన్యం పితూరీలను ప్రోత్సహిస్తారు. ఉపాధ్యాయుల మధ్య పొరపొచ్చాలను ఏర్పరిస్తే వాళ్లలో కొంతమంది తనుకు గూడాచారులుగా పని చేస్తారనే భావనతో, టీచర్ల మధ్య ఏం జరుగుతుందో, ఎవరు ఎలాంటి వారో రహస్యంగా తెలుసుకోవాలనే కుతూహలాన్ని చూపిస్తారు యాజమాన్యం ఇది నిజంగా అపోహే! ఎందుకంటే సిబ్బంది నిజాయితీని కనిపెట్టడానికి మంచి మార్గాలు ఉన్నాయి.వాటిని వదిలిపెట్టి అడ్డదారులు వెతకవద్దు. ఈ విషయంలో ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలి.

పిల్లల గురించి...! ముఖ్యంగా ఉపాధ్యాయులు చేయకూడని పని,



విద్యార్థుల మీద తమ అభిప్రాయాలను బహిరంగంగా చెప్పుకోవడం పిల్లల గురించి కానీ, వాళ్ల తల్లిదండ్రుల గురించి కానీ చర్చలు పెట్టుకోరాదు. ఇది విన్న లేత మనసులు చాలా నచ్చుకుంటాయి. ఏ విద్యార్థి అయినా తమ కుటుంబ సభ్యుల గురించి 'వ్యక్తిగత' విషయాలను వేరెవరో మాట్లాడుకోవడం ఇష్టపడరు అలా చేసేది తమ టీచర్లే అయితే వారి మనసులు ఇంకా నొచ్చుకుంటాయి. ఇది స్కూల్లో ఉండకూడని వాతావరణం ఎవరయినా మీ ఎదుట అలా చేస్తుంటే వారని సన్నితంగా వారించండి మాట తప్పించండి. ఒకవేళ మాట్లాడక తప్పని పరిస్థితిలో పిల్లల సమక్షం లేని ప్రదేశాలలో విడిగా సంభాషించుకోవడం మంచిది.

పిల్లల ఎదురుగుండానే వారి తల్లిదండ్రులకు చెడుగా చెప్పకండి

సాధారణంగా విద్యార్థిలోని లోపాన్ని వాళ్ల తల్లిదండ్రులకు చెప్పాల్సి వస్తే, వారికి కబురు పెడతాడు. క్లాస్ రూంలో పిల్లాడిని జోషిలా నుంచోబెట్టి, ఫిర్యాదుల లిస్టును ఏకరువు పెడతారు. పిల్లల సైకాలజీ కోణంలో చూస్తే ఇది వారికి చాలా ఇబ్బంది కరమయిన పరిస్థితి పిల్లలు తమ తల్లిదండ్రులు, తోటి విద్యార్థుల ఎదుట న్యూనతకు గురికావడాన్ని ఇష్టపడరు. అటువంటి పని చేసే ఉపాధ్యాయుల పట్ల ద్వేషభావాలతో వుంటారు అలాగే పేరెంట్స్ కూడా పైకి చెప్పలేకపోయినా తమ పిల్లలు ఇలా అందరి ముందు విచారణకు గురికావడాన్ని ఇష్టపడరు. పిల్లల పట్ల మీరు బాధ్యతాయుతంగా వ్యవహరించడం లేదన్న అభిప్రాయాన్ని ఏర్పరుచుకుంటారు. ఈ విశ్వాసానికి మీ ప్రవర్తన కారణంగా లేటు కలుగుతుంది. అలాగే పిల్లల చదువు, క్రమశిక్షణ విషయాల్లో టీచర్లే ఫిర్యాదు. చేయడం. వృత్తి నైపుణ్యానికి మాయని మచ్చ అవుతుంది. మిమ్మల్ని మీరే తెలివితక్కువ వారిగా బయట పెట్టుకున్నవారవుతారు. అప్రమత్తం చేయాల్సిన లోపం పిల్లల్లో కనిపిస్తే, తల్లిదండ్రులతో విడిగా మాట్లాడడం మంచిది. ఉదాహరణకు ఒక విద్యార్థి ప్రవర్తనలో అటెన్షన్ డిఫిసెట్ డిజార్డర్ లక్షణాలను గ్రహిస్తే.. దాన్ని తల్లిదండ్రుల దృష్టికి తప్పకుండా తీసుకెళ్లాలి అయితే వారితో ఏకాంతంగా మాట్లాడాలి.ఒక వృత్తి నిపుణులుగా మీ బాధ్యతలను సుహృద్భావ వాతావరణంలో నిర్వర్తించడం మీ ప్రథమ కర్తవ్యం.

సమస్యల సుడిగుండంలో ప్రభుత్వ పాఠశాలలు

- స్కావెంజర్‌లు లేక బడుల్లో పెరిగిపోతున్న అపరిశుభ్రత
- సబ్జెక్టు టీచర్స్ సరిపడా లేక విద్యార్థులకు తప్పని తిప్పలు
- బిల్లులు చెల్లించక 100 పాఠశాలలకు విద్యుత్ నిలిపివేత

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

జిల్లాలో మొత్తం ప్రభుత్వ పాఠశాలలు 659 ఉండగా.. ఇందులో ప్రాథమిక పాఠశాలలు 421 ప్రాథమికోన్నత పాఠశాలలు 79 ఉన్నత పాఠశాలలు 159. ప్రభుత్వ పాఠశాలలు సమస్యలతో సతమతం అవుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు అనేక సమస్యలను రోజువారీగా ఎదుర్కొంటున్నారు. జిల్లాలో స్కాంవెంజర్లు లేక, సరిపడా ఉపాధ్యాయులు లేక, కనీస మౌలిక సదుపాయాలు లేక కాలం వెళ్లదీస్తున్నారు. గత ప్రభుత్వం పాఠశాలలో పనిచేసే స్కావెంజర్లను విధుల నుంచి తప్పించడం జరిగింది. అప్పటినుండి గ్రామపంచాయతీలకు పాఠశాల పరిశుభ్రత అంశాలను అప్పగించడం జరిగింది. కానీ స్కావెంజర్లు లేక పాఠశాలలు అపరిశుభ్రతకు దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు ముందుకెళ్తున్నాయి.

ఉపాధ్యాయుల ఖాళీల సమస్యలు

జిల్లాలో మొత్తం ఉండాల్సిన ఉపాధ్యాయులు 3,465, ప్రస్తుతం పని చేస్తున్న ఉపాధ్యాయులు 2,800 ఖాళీగా ఉన్న పోస్టులు 665. ప్రభుత్వ పాఠశాలలో సబ్జెక్టు టీచర్స్ లేక కొన్ని పాఠశాలలో సంవత్సరాల తరబడి ఒకే టీచర్ రెండు సబ్జెక్టులు చెబుతున్న పరిస్థితి ఉన్నది. విద్యార్థులకు సబ్జెక్టు టీచర్లు సరిపడా లేకపోవడంతో ముందుకు వెళ్లేలేకపోతున్నారు. ఉపాధ్యాయుల ఖాళీలతో బోధన కుంటిపడింది.

స్కావెంజర్ల లేమితో.. పరిశుభ్రత కరువు

ప్రభుత్వ పాఠశాలల్లో ఆనాటి నుండి స్కావెంజర్లు బడి పరిశుభ్రతను చూసే పరిస్థితి ఉండేది. గత ప్రభుత్వం పాఠశాలలలోని స్కావెంజలను విధుల నుండి తప్పించింది. కొన్ని సంవత్సరాల తరబడి పాఠశాలల అభివృద్ధికై స్కావెంజర్లు పనిచేసిన ఆ బాధ్యతను గ్రామపంచాయతీలకు అప్పగించడంతో ప్రభుత్వ పాఠశాలల పరిశుభ్రత పై నిర్లక్ష్యం పెరిగింది. ఉపాధ్యాయులే బోధన చేయాల్సిన పరిస్థితి, బడి గంట కొట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. స్కావెంజర్లు లేకపోవడంతో ప్రభుత్వ బడులు అపరిశుభ్రతకు నిలయంగా మారాయి.

మౌలిక సదుపాయాలు, అభివృద్ధికి నోచుకొని ప్రభుత్వ బడులు

జిల్లాలో పాఠశాలలకు ప్రభుత్వమే మిషన్ భగీరథ కనెక్షన్లు ఇవ్వడం జరిగింది. మిషన్ భగీరథ ద్వారా నీళ్లు ఎన్ని పాఠశాలలకు వస్తున్నాయనిది ప్రశ్నార్థకంగా మారింది. విద్యార్థులు త్రాగునీటి సమస్య ఎదుర్కొంటే దివిస్ కంపెనీ స్పందించి త్రాగడానికి పాఠశాలలో వాటర్ ఫిల్టర్లను ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లాలో బాలికల పాఠశాలలో ప్రస్తుతం 1091 ప్రత్యేక మరుగుదొడ్లు ఉన్నాయి. కొన్ని పాఠశాలలో మైనర్ రిపేర్ల ఉండడంతో వాటిని వాడడం లేదు. మరుగుదొడ్ల సమస్య ప్రభుత్వ పాఠశాలలో కొట్టొచ్చినట్టు కనబడుతున్నది.

విద్యుత్ సమస్యలను ఎదుర్కొంటున్న ప్రభుత్వ బడులు

జిల్లాలో అన్ని పాఠశాలలకు విద్యుత్తు సదుపాయాలను కల్పించాల్సిన ప్రభుత్వాలు వాటి బిల్లులను కట్టే పరిస్థితిలో లేదు. జిల్లాలో 100 ప్రభుత్వ పాఠశాలలో కరెంటు బిల్లు కట్టకపోవడంతో కరెంటును ఆయా పాఠశాలలకు నిలిపి వేశారు. విద్యుత్ సమస్యలతో విద్యార్థులు పాఠశాలలో ఇబ్బందులు పడుతున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్య అభివృద్ధికి దోహదపడాలి: ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు



పాఠశాలలో ఎదుర్కొంటున్న స్కావెంజర్ల సమస్యను ప్రభుత్వం పరిష్కరించి, వారిని తిరిగి తీసుకుంటామన్న హామీని నిలబెట్టుకోవాలని, ప్రమోషన్లు, బదిలీల అనంతరం ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి బాటలు వేసి ప్రభుత్వ విద్యను బలోపేతం చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వ బడులలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఆరా తీయాలని కోరారు. ప్రభుత్వ బడుల అభివృద్ధికి బాటలు వెయ్యాలని కోరారు.

హుజూర్‌నగర్ వాసులకు సాంకేతిక విద్య మరింత చేరువ

- హుజూర్‌నగర్‌లో ఐటీఐ కళాశాలకు శంకుస్థాపన



నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్ నగర్ పట్టణానికి ఐటీఐ కళాశాల మంజూరు కావడం రాష్ట్ర భారీ నీటిపారుదల సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పనులకు శంకుస్థాపన చేయటంతో ఈ ప్రాంత విద్యార్థులకు సాంకేతిక విద్య మరింత చేరువ కానుంది. ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ నెరవేరనున్నది. ఐటిఐ భవన నిర్మాణ పనులకు వాస్తవానికి గత ఎనిమిది సంవత్సరాల క్రితమే హుజూర్నగర్‌కు ఐటిఐ కళాశాల మంజూరు అయింది. 8 సంవత్సరాలు గడిచింది దానికి సంబంధించిన జీవో కూడా విడుదల అయింది. తదుపరి ప్రభుత్వం మారడంతో కాగితాల్లో మంజూరైన కళాశాల నిర్మాణం చేపట్టడం జరగలేదు. గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఐటిఐ భవననిర్మాణం కోసం రూ.40 కోట్లు మంజూరు చేయించి ఈనెల 19వ తేదీన పట్టణ పరిధిలోని రామస్వామి గట్టు వద్ద ఐదు ఎకరాల స్థలంలో శంకుస్థాప చేశారు. కృష్ణ పట్టే ప్రాంతమైన హుజూర్ నగర్‌కు ఐటిఐ కళాశాల కావాలని ఈ ప్రాంత ప్రజలు కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వాన్ని కోరుతున్నప్పటికీ ఆ కల సాకారం కాలేదు. ఈ నియోజకవర్గ పరిధిలో ఐటిఐ ఏర్పాటు చేసినట్లయితే నియోజకవర్గం పరిధిలో ఉన్న 13 సిమెంట్ ఫ్యాక్టరీలలో ఈ ప్రాంత విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు వచ్చే అవకాశం ఉంది. సాంకేతిక విద్యను అభ్యసించిన వారికే తమ ఫ్యాక్టరీలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని సిమెంట్ పరిశ్రమల యాజమాన్యాలు చెబుతున్నాయి. ఈ ప్రాంతంలో ఐటిఐ కళాశాల లేకపోవడం వలన సాంకేతిక విద్య ఈ ప్రాంత విద్యార్థులకు సాంకేతిక విద్య అభ్యసించే అవకాశం లేకుండా పోయింది. ఫలితంగా ఇతర ప్రాంతాలకు చెందిన సాంకేతిక విద్యను పూర్తి చేసుకున్న వారికి తమ పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలను పరిశ్రమల యజమానులు కల్పిస్తున్నాయి. ఎట్టకేలకు కళాశాల మంజూరు కావడం శంకుస్థాపన పనులు జరగటం పట్ల ఈ ప్రాంత ప్రజలు విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ కళాశాల పనుల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేస్తామని ఒక సంవత్సరంలో అన్ని పనులు పూర్తయ్యే విధంగా చూస్తామన్నారు. ఇక్కడ ఐటిఐ విద్యను అభ్యసించే విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన భవన నిర్మాణాలు చేపట్టడమే కాకుండా ఆధునిక సాంకేతిక యంత్రాలను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కళాశాలకు ఇప్పటికే ప్రిన్సిపాల్ ట్రైనింగ్ ఆఫీసర్ అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్ సూపరిండెంట్ తదితర రెగ్యులర్ పోస్టులతో పాటు 17 రెగ్యులర్ పోస్టులు మరియు అవుట్ సోర్సింగ్ ద్వారా ఐదు పోస్టులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 65 ప్రభుత్వ ఐటిఐలతో పాటూ ఇక్కడ నిర్మాణం చేసే ఐటిఐ కళాశాలలో టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ వారి సహకారంతో అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ కూడా ఏర్పాటు చేయడం శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో రెండు సంవత్సరాల కోర్సులు ఒక సంవత్సరం కోర్సులు కూడా ఉంటాయన్నారు. ప్రిన్సిపల్ గోపాల్ నాయక్ మాట్లాడుతూ ఎక్కడ ఏర్పాటు చేయబోతున్న ఐటిఐలో రెండు సంవత్సరాల కోర్సులైన ఎలక్ట్రీషియన్‌లో 40 సీట్లు, పిట్టర్‌లో40 సీట్లు డ్రాఫ్ట్ మెన్ సివిల్‌లో 48 సీట్లు మరియు ఒక సంవత్సరం కోర్సులైన డీజిల్ మెకానిక్‌లో 48 సీట్లు మరియు వెల్డర్ కోర్సులో 40 సీట్లు మొత్తం 216 సీట్లు అందుబాటులో ఉంటాయన్నారు.

విద్యకు నిలయం సర్వేలు గురుకులం

- సర్వోన్నత విద్యకు నిలయం సర్వేలు గురుకులం సమిష్టి కృషి
- విద్యార్థులు,అధ్యాపకులు ఒకే క్యాంపస్ లో గడపడం
- స్నేహభావం, అంకుటిత దీక్ష, అపారమైన కృషి
- సర్వేల్ గురుకుల విద్యతో అత్యధిక ఫలితాలు



నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని సర్వేలు గ్రామంలో ఈ గురుకుల పాఠశాల 1971 నవంబర్ 23న అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి పీవీ నరసింహారావు ప్రారంభించారు. పీవీ నరసింహారావు కృషికి తోడు మద్ది నారాయణరెడ్డి దాతృత్వం గురుకుల పాఠశాల ఏర్పాటుకు అంకురార్పణ జరిగింది. సర్వేలు గురుకుల పాఠశాల అంటే తెలియని వారు ఉండరు. ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు విద్యలో అత్యున్నత స్థానాలు సంపాదించి దేశవిదేశాల్లో ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తున్నారు. పాఠశాలలో విద్యను పూర్తి చేసుకొని బయటకెళ్ళిన పూర్వ విద్యార్థులు ఎంతోమంది ఐఏఎస్, ఐపీఎస్‌లతో పాటు డాక్టర్లు, ఇంజనీర్లు ,ప్రొఫెసర్లు సాఫ్ట్‌వేర్ నిపుణులు, రాజకీయ



నాయకులుగా వివిధ రంగాల్లో ప్రజలకు సేవలు అందిస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వానికి సహకరించేందుకు వివిధ శాఖల్లో ముఖ్య అధికారులు గా



కొనసాగుతున్నారు. సర్వేలు గ్రామంలో ఈ పాఠశాలను స్థాపించి 53 ఏళ్లు కావస్తుంది. ఈ పాఠశాల దేశంలోనే మొట్టమొదటి ప్రభుత్వ గురుకుల పాఠశాల.ఈ పాఠశాలను సర్వేలు గ్రామంలో ఏర్పాటు చేయడానికి స్థానిక భూదాన ఉద్యమం నాయకుడు మద్ది నారాయణ రెడ్డి కృషి ఎనలేనిదని చెప్పక తప్పదు. తన సొంత పట్టా భూమి 44 ఎకరాలు గురుకుల పాఠశాల ఏర్పాటుకు దానంగా ఇచ్చారు. దీనికితోడు అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి పీవీ నరసింహారావు ప్రత్యేకంగా చొరవ తీసుకోవడంతో సర్వేల్ గ్రామంల్లో పాఠశాల ఏర్పాటుకు అంకురార్పణ జరిగింది.గ్రామీణ ప్రాంతంలోని ప్రతిభావంతులైన పేద విద్యార్థులు మరుగున పడ కూడదనేదే పీవీ లక్ష్యంగా పెట్టుకున్నారు. విద్యార్థుల ప్రతిభకు సాన పెట్టి ఉన్నతులుగా తీర్చిదిద్దాలన్నదే పీవీ ఆశయం. ఆయన లక్ష్యానికి అనుగుణంగా విద్యార్థులు అధ్యాపకులు అంకుటిత దీక్షతో ముందుకు సాగారు. గ్రామీణ ప్రాంతాలలో చదివే ప్రతిభావంతులైన పేద విద్యార్థులు విద్యకు దూరం కావద్దన్న సదుద్దేశంతో ఈ గురుకుల పాఠశాలను నెలకొల్పారు. ప్రతిభావంతులైన విద్యార్థులకు రాత పరీక్షలు నిర్వహించి వచ్చిన మార్కుల ఆధారంగా గురుకులంలో ప్రవేశం కల్పించేవారు.1971లో 5,6 తరగతులకు చెందిన 144 మంది విద్యార్థులతో ఈ పాఠశాలను ప్రారంభించారు. నాలుగు సెక్షన్లుగా విభజించి విద్యా బోధన ప్రారంభించారు. దేశంలో మొట్టమొదటి సారిగా ప్రారంభించిన సర్వేల్ గురుకుల పాఠశాల వందలాది గురుకుల పాఠశాలల ఏర్పాటుకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది.ఈ పాఠశాల నుండి 1974లో ఎస్.ఎస్.సీ బ్యాచ్ కు చెందిన విద్యార్థులు బయటకు వెళ్లారు. ఇప్పటికీ 49 బ్యాచ్ లు పూర్తి చేసుకొని అత్యున్నత స్థానాలకు ఎదిగారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 1నుండి10 ర్యాంకులు సాధించారు.విద్యాభ్యాసంలో సంచలనం సృష్టించారు. అనంతరం ఉన్నత విద్యను అభ్యసించి దేశ విదేశాల్లో అంతర్జాతీయంగా అమెరికా,ఇంగ్లాండ్ తదితర దేశాల్లో డాక్టర్లు, ఇంజనీర్లు, అంతర్జాతీయ నిపుణులుగా వేలాది మంది పూర్వ విద్యార్థులు సేవలందిస్తున్నారు.

సర్వేలు గురుకులంలో తర్ఫీదు అయినవారే బడిని వీడిన చెదరని కృతజ్ఞతాభావం

బడిని వీడి ఏండ్లు గడుస్తున్నా అందులోచదివిన పూర్వ విద్యార్థులు చెదరని కృతజ్ఞతాభావంతో నడుచుకుంటున్నారు. 1981లో అప్పటి ప్రిన్సిపాల్ వివి. సత్యనారాయణ ప్రోత్సాహంతో సర్వేలు పూర్వ విద్యార్థులు ఒక సమాఖ్యగా ఏర్పడ్డారు. అనంతరం పూర్వ విద్యార్థి ప్రముఖ ఆర్కిటెక్ అధికారి శివ లీలానంద్ సహకారంతో అల్యూమినీ ఆసోసియేషన్ స్థాపించారు. ప్రతి సంవత్సరం పూర్వ విద్యార్థుల సమాఖ్య ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా ప్రతి జనవరి రెండో ఆదివారం నాడు గెట్ టుగెదర్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఆపదలో ఉన్న తోటి విద్యార్థులను ఆదుకునే చర్యలు చేపడుతున్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇప్పటికే 1997లో ఫిబ్రవరిలో రజితోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటల పోటీలు వకృత్యవ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల సౌలభ్యం కోసం ఆరు లక్షలతో మంచాలు కొనుగోలు చేసి అప్పటి హెూం మంత్రి ఎలిమినేటి మాధవ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. రూ.18 కోట్లతో స్కూల్ ఆఫ్ సక్సెస్ పథకం కింద సర్వేలు గురుకులంలో నూతన భవన నిర్మాణ సముదాయాన్ని నిర్మిస్తున్నారు. కరోనాతో చనిపోయిన పూర్వ విద్యార్థి కుటుంబానికి రూ.12 లక్షల లు ఆర్థిక సహాయం అందజేసి దాతృత్వాన్నిచాటుకున్నారు.

వైద్య సేవలు అందిస్తున్న పూర్వ విద్యార్థులు

సర్వేలు గురుకులంలో చదివిన పలువురు విద్యార్థులు డాక్టర్లుగా ఎంపిక వైద్య సేవలు అందిస్తున్నారు.ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ పెద్ది శ్రీధర్ రెడ్డి, పీడియాట్రీషియన్ డాక్టర్ విజయానంద్,చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ లింగారెడ్డి, డాక్టర్.అరవింద్, డాక్టర్.భవాని ప్రసాద్, డాక్టర్ అనంత రెడ్డి, డాక్టర్.సురేందర్, డాక్టర్ శంకర్, డాక్టర్ అసాధారన్, డాక్టర్ మధు, డాక్టర్ నాగార్జున రెడ్డి, డాక్టర్ బుచ్చయ్య డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ బి.విజయ్, డాక్టర్ మధుకర్, డాక్టర్ రమేష్, డాక్టర్.వాసుదేవరావు, డాక్టర్అల్వాల్ రెడ్డి , డాక్టర్. సురేందర్ రెడ్డి, డాక్టర్ నాగన్న, డాక్టర్ ధనరాజ్ లతోపాటు మరికొందరు వివిధ రంగాల్లో వైద్య సేవలు అందిస్తున్నారు.

ముఖ్య అధికారులుగా

బిహెచ్ఈఎల్ అడిషనల్ జనరల్ మేనేజర్ గా స్వామి,ఎయిర్ ఇండియా అడిషనల్ జనరల్ మేనేజర్ గా శాంతానంద ప్రసాద్,విద్యుత్ శాఖ పవర్ గ్రిడ్ గా నరసింహులు,ఎయిర్‌ఫోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ మేనేజర్ గా మనోజ్ కుమార్, విశాఖ స్టీల్ ప్లాంట్ మేనేజర్ గా బియువిఎస్ .రాజు, నల్లగొండ మహాత్మ గాంధీ యూనివర్సిటీ ప్రొఫెసర్ గా అల్వాల్ రవి, సాఫ్ట్ వేర్ నిపుణులు సిహెచ్ ఉదయ భాస్కర్, వ్యవసాయ విశ్వవిద్యాలయం సీనియర్ శాస్త్రవేత్తగా సి.సుధాకర్ వంటి అనేకమంది దేశ విదేశాలతో పాటు రాష్ట్రంలో అత్యున్నత పదవిలో కొనసాగుతూ ప్రజలకు అత్యుత్తమ సేవలు అందిస్తున్నారు.


పడిపోయిన విద్యా ప్రమాణం

సర్వేలు గురుకుల పాఠశాలలో గతంతో పోలిస్తే విద్యా ప్రమాణాలు పూర్తిగా పడిపోయాయని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజలు విమర్శిస్తున్నారు. మొదట్లో అంకితభవంతో పనిచేసే అధ్యాపకులు ఉండేవారట. అధ్యాపకులంతా విద్యార్థులతో పాటే ఒకే క్యాంపస్‌లో సహజీవనం గడిపేవారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులను తెల్లవారి జామున లేపి చదివించేవారు. ప్రస్తుత ఉపాధ్యాయులు హైదరాబాదు నుంచి వచ్చి పోతున్నారని, వంతుల వారీగా ఒకరిద్దరు మాత్రమే ఉంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇందులో బోధించే ఉపాధ్యాయులు పట్టణ ప్రాంతాల నుంచి వచ్చే విధులు నిర్వహిస్తున్నట్లు విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారుల జోక్యం చేసుకుని ఇక్కడే ఉండేటట్లు చూడాలని కోరుతున్నారు.

ఐఏఎస్,ఐపీఎస్,ఐఆర్ఎస్,ఐటిఎస్ అధికారులు

1.రాష్ట్ర విద్య శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం(ఐ ఏ ఎస్)
2. రాష్ట్ర మైన్స్ శాఖ కమిషనర్ సురేంద్రమోహన్(ఐ ఏ ఎస్)
3.ఎల్.శశిధర్ (ఐఏఎస్)
4. దినకర్ బాబు(ఐఏఎస్)
5. టీఎస్పీఎస్సీ చైర్మన్,మాజీ రాష్ట్ర పోలీస్ డిజి ఎం.మహేందర్ రెడ్డి (ఐపీఎస్)
6.ఫైర్ సర్వీస్ డిజిపి వై నాగిరెడ్డి(ఐపిఎస్)
7.ఇంటలిజెన్స్ మాజీ కమిషనర్ ప్రభాకర్ రావు(ఐపీఎస్)
8. మల్లారెడ్డి (ఐపీఎస్)9
. అంజన్ కుమార్ (ఐఆర్ఎస్)
10.డి ప్రభాకర్ రెడ్డి (ఐఆర్ఎస్)
11.లక్ష్మీనారాయణ (ఐఆర్టిఎస్)
12.సీతారాంరెడ్డి (ఐటిఎస్)
13. రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ సి రమేష్,
14. చిన్న రాజా (ఐపిఎస్) వంటి అనేకమంది ఐపీఎస్, ఐఎఎస్ అధికారులు

కీడ్రలతోనే ఆరోగ్యం... ఆటాడుకుందాం...



క్రీడలతోనే ఆరోగ్యంగా ఉండడం సాధ్యమవుతుంది. కానీ చిన్నారులు ఆడుకునేటప్పుడు తల్లిదండ్రులు వారిని అడ్డుకొని పొరపాటు చేస్తున్నారు. ఆటల వల్ల పిల్లలు చదువును నిర్లక్ష్యం చేస్తారని, దుందుడుకుగా నూరిపోతారని చాలా మంది పెద్దలు అనుకుంటూ ఉంటారు.అవన్నీ కేవలం అపోహలు మాత్రమే అని నిపుణులు అంటున్నారు. నిజానికి ఆటల వల్లనే పిల్లలు మరింత చురుకుగా తయారవుతారు. కాసేపు ఆటలాడుకుని, విశ్రాంతి తీసుకున్న తర్వాత చదువుకున్నట్టయితే పిల్లలు మంచి ఫలితాలు సాధించగలుగుతారని ఎన్నో అధ్యయనాల్లో రుజువైంది. తోటి పిల్లలతో కలిసి ఆడుకోవడం వల్ల నలుగురితో ఎలా మెసలుకోవాలో తెలుసుకుంటారు..

ఆటలాడడం మనుషుల సహజ లక్షణం పాడే వయసు నుంచే పిల్లలు ఆటల వైపు మొగ్గు చూపుతారు. బుడి బుడి అడుగులు వేసే వయసులో చేతికందిన వస్తువులతో తోచిన రీతిలో ఆటలాడతారు. ఆ వయస్సులోని వారికి ప్రమాదాలకు తావులేని ఆటబొమ్మలను ఇవ్వాలి. సమవయస్కులైన పిల్లలు కూడా జత చేరితే పిల్లలు మరింత ఉత్సాహంగా ఆటలాడతారు. కాస్త ఊహ తెలిసిన వయసు వచ్చాక వీధుల్లోకి వెళ్లి ఆరుబయట స్నేహితులతో ఆటలాడేందుకు ఇష్టపడతారు. ఆటల వల్ల శరీరం చురుగ్గా ఉంటుంది. ఆటల్లోని సహజ వ్యాయామం వల్ల శరీరం తీరుగా ఎదుగుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. తోటి పిల్లలతో ఆడుకోవడం వల్ల సామాజిక నైపుణ్యాలు పెరుగుతాయి. బృందంతో కలిసి పని చేయడం, బృందానికి నాయకత్వం వహించడం, బృందం గెలుపు కోసం కృషి చేయడం వంటి లక్షణాలు పిల్లల్లో సహజ సిద్ధంగానే పరిణతిని పెంచుతాయి. క్రీడలతోనే ఆరోగ్యంగా ఉండడం





సాధ్యమవుతుంది, కానీ చిన్నారులు ఆడుకునేటప్పుడు తల్లిదండ్రులు వారిని అడ్డుకొని పొరపాటు చేస్తున్నారు. ఆటల వల్ల పిల్లలు చదువును నిర్లక్ష్యం చేస్తారని, దుందుడుకుగా మారిపోతారని చాలా మంది పెద్దలు అనుకుంటూ ఉంటారు. అవన్నీ కేవలం ఆపోహలు మాత్రమే అని నిపుణులు అంటున్నారు.నిజానికి ఆటల వల్లనే పిల్లలు మరింత చురుకుగా తయారవుతారు. కాసేపు ఆటలాడుకుని, విశ్రాంతి తీసుకున్న తర్వాత చదువుకున్నట్లయితే పిల్లలు మంచి ఫలితాలు సాధించగలుగుతారని ఎన్నో అధ్యయనాల్లో రుజువైంది.తోటి పిల్లలతో కలిసి అడుకోవడం వల్ల నలుగురితో ఎలా మెసలుకోవాలో తెలుసుకుంటారు.సామాజిక నైపుణ్యాలను మెరుగుపరచుకో గలుగుతారు. అన్నిటి కంటే ముఖ్యంగా శారీరకంగా దృఢంగా ఎదుగుతారు. క్రీడల వల్ల ఆరోగ్యానికి దీర్ఘకాలిక ప్రయోజనాలు కలుగుతాయి.తరచూ క్రీడలు ఆడటం వల్ల స్థూలకాయం రాదు. క్రీడలు శరీరానికే. కాదు మానసిక ఆరోగ్యానికి కూడా దోహదపడతాయి.ఆందోళన, దిగులు, కుంగుబాటు వంటి మానసికసమస్యలను అధిగమించడానికి వ్యాయామం.క్రీడలు ఎంతగానో తోడ్పడతాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిపుణులు చెబుతున్నారు. అలాగే ఆటలు ఏకాగ్రతను పెంచుతాయి.సానుకూల దృక్పథాన్ని పెంపొందిస్తాయి. దీనివల్ల జీవితంలోని ఒడిదుడులకులను తట్టుకునే శక్తి ఏర్పడుతుంది. బృందంతో కలిసి పని చేయడం, లక్ష్యాలను నిర్దేశించుకుని, ఒకరకమైన స్పష్టతతో లక్ష్యసాధన దిశగా ముందుకు సాగడం, క్రమశిక్షణ వంటి సానుకూల లక్షణాలు క్రీడల వల్ల అలవడతాయని పరిశోధనాత్మక వ్యాసాలు తెలియజేస్తున్నాయి.అయితే ఆధునికత పెరిగిన కొద్ది జనాలు ఆటలకు దూరమవుతున్నారు. ముఖ్యంగా పిల్లలనైతే ఆటలాడే వయసులో మోయలేని చదువుల భారం కుంగదీస్తోంది. క్రీడా మైదానాలు లేని ఇరుకిరుకు పాఠశాలల్లో చదువుకునే పిల్లలు ఆటలకు దూరమవుతున్నారు. దీనివల్ల కొందరుబ బాల్యంలోనే స్థూలకాయం బారిన పడుతున్నారు.ఇంకొదరు రోగనిరోధక శక్తి నశించి, తరచూ అనారోగ్యాలకు గురవుతున్నారు. ఆటలు ఆడే వారికన్నా టీవీల్లో వచ్చే క్రికెట్ మ్యాచ్లు, టెన్నిస్ మ్యాచ్లు, ఫుట్బాల్ మ్యాదనలు చూసే జనాలే ఎక్కువవుతున్నారు. ఆటలు ఆడితేనే శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. కుదిరితే స్టేడియంలో, కుదరకుంటే ఇంట్లోనే టీవీల్లో క్రీడల మ్యాచ్లు చూసినంత మాత్రానే ఆరోగ్యానికి ఒరిగేదేమీ ఉండదు కనుక చూస్తూ కూర్చోకుండా లేచి ఆటలు ఆడదాం.








పదవ తరగతి ఫలితాలు ఆందోళన కల్గిస్తున్నాయి



- కొడారి వెంకటేష్, బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ వ్యాప్తంగా ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో యాదాద్రి భువనగిరి జిల్లా, 25 వ స్థానానికి పరిమితం కావడం చాలా ఆందోళన కలిగించే అంశమని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ అన్నారు. గురువారం ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. తెలంగాణ వ్యాప్తంగా వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని సూర్యాపేట 06 వ స్థానంలో, నల్లగొండ 09 వ స్థానంలో ఉండగా, యాదాద్రి భువనగిరి జిల్లా 25వ స్థానంలో ఉండడం తల్లిదండ్రులను, బాలల హక్కుల సంఘం నాయకులను బాధించే అంశమని ఆయన అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా లో మొత్తం 9,108 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా 8,237 మంది విజయం సాధించారని, 871మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించలేకపోయారని ఆయన అన్నారు. కేవలం 39 ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే వంద శాతం ఉత్తీర్ణత రావడం చాలా విచారకరమని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెరుగుటకు, మార్కుల శాతం ను పెంచుటలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు విఫలమయ్యారని ఆయన అన్నారు. తుర్కపల్లి మండలం గందమల్ల ప్రభుత్వ పాఠశాలలో 14 మంది విద్యార్థులు పదవతరగతి పరీక్షలు రాయగా కేవలం ఇద్దరు మాత్రమే ఉత్తీర్ణత సాధించడం చాలా బాధాకరమైన విషయమని ఆయన అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా విద్యను అందించాలని ప్రభుత్వం గత సంవత్సరం జులై నెలలో పోచంపల్లి మండలం లోని పోచంపల్లి,జూలూరు, ఇంద్రియాల, వంక మామిడి హైస్కూల్లల్లో సుమారు 10 లక్షల రూపాయలు ఖర్చు చేసి 8,9,10 తరగతుల విద్యార్థులకు 75 ఇంచుల ఎల్ ఈ డి స్క్రీన్ పై డిజిటల్ విద్యను అందించారు. ఐనా ఆ మండలంలో మొత్తం 41 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాదించక పోవడం విద్యాశాఖ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన అన్నారు. పేద, మద్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాద్యాయులు, విద్యాశాఖ అధికారులు విద్యను సక్రమంగా అందించని కారణంగానే యాదాద్రి భువనగిరి జిల్లా, రాష్ట్ర స్థాయిలో విద్యలో వెనుకబడి పోయిందని, భవిష్యత్తులో ఇలాంటి ఫలితాలు రాకుండా చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు రావడానికి కృషి చేయాలని ఆయన కోరారు.





పది తర్వాత ఏ కోర్సు తీసుకోవాలో తెలియట్లేదా?






తెలుగు రాష్ట్రాల్లో పదో తరగతి 2022 ఫలితాలు ఇప్పటికే విడుదలయ్యాయి. ఇక విద్యార్థుల్లో ఒకటే కన్ఫ్యూజన్.. ఏ కోర్సు తీసుకోవాలి? ఏ కోర్సు తీసుకుంటే కెరీర్‌లో దూసుకెళ్లవచ్చు? ఏ రంగంలో ఎటువంటి ఉద్యోగావకాశాలు ఉంటాయి? అసలు పదో తరగతి తర్వాత చదవదగిన కోర్సులు ఎన్ని ఉంటాయి.. వంటి ఎన్నో ప్రశ్నలు. సమాధానాలు మాత్రం కొందరి దగ్గరే ఉంటాయి. తోటి స్నేహితులు, క్లాస్ మెట్స్, పక్కింటి వాళ్ల తీసుకున్నారు కదా! అని కళ్లు మూసుకుని ఏదో ఒక కోర్సులో జాయిన్ అయినా.. ఏ మాత్రం తప్పుడు నిర్ణయం తీసుకున్నా జీవితమంతా బాధపడవల్సి ఉంటుంది. అందుకే ఇప్పుడు తీసుకునే నిర్ణయం తెలివైనదై ఉండాలి. విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా కెరీర్‌ను ఎంపిక చేసుకునేదై ఉండాలి. అందుకు ఇప్పుడు వేసే అడుగు పదిలంగా వేయాలి. టీచర్లు, ఉన్నత చదువులు చదువుకున్న పెద్దల నుంచి సరైన సలహాలు, సూచలను తీసుకొని ముందుకు వెళ్లాలి. అన్ని కోణాల్లో ఆలోచించిన తర్వాతే భవిష్యత్తు నిర్ణయం తీసుకోవాలి. కోర్సు లేదా కెరియర్ ఎంపిక సరిగా ఉంటే దాదాపు సగం విజయం ఖాయమైనట్టే. అలాకాకుండా ఎంపీసీలో చేరిన ఆరు నెలల తర్వాత అయ్యో బైపీసీ తీసుకోవాల్సిందే అనుకోవడం వల్ల విలువైన ఏడాది సమయం వృథా కావడం తప్ప మరే ప్రయోజనమూ ఉండదు. ఇలా జరగకుండా ఉండాలంటే ఇంటర్‌లో ఉండే వివిధ గ్రూపులు, పాలిటెక్నిక్, ప్రత్యేక డిప్లొమాలు, ఒకేషనల్ విద్య, ఐటీఐ.. వంటి పదో తరగతి తర్వాత ఇంటర్‌లో ఎన్నుకోదగ్గ కోర్సుల వివరాలు ఇక్కడ మీ కోసం పొందుపరిచాం.. చదివి మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోండి..







నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
మంగళవారం జూన్ 25, 2024 www.navatelangana.com

విద్యార్థులు చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలి



నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

విద్యార్థులు ఎన్ఎస్‌యూఐ బలోపేతంతో పా టు చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఎన్ఎస్‌యూఐ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్‌యూఐ విద్యార్థుల రాజకీయాలకు తొలిమెట్టని పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం ఎన్ఎస్‌యూఐ పట్టణ నూతన కమిటీని ప్రకటించి వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పి. నాగార్జున, జిల్లా ప్రధాన కార్యదర్శి టి.సాయితేజ్, జిల్లా కార్యదర్శి బైరు ప్రసాద్, నియోజకవర్గ అధ్యక్షుడు మనిమద్దె సాయిరాం, పట్టణ అధ్యక్షుడు కొండా శరత్, సాయి పాల్గొన్నారు.

అధిక ఫీజులు నియంత్రించాలని వినతి

నవతెలంగాణ-దేవరకొండ



ప్రయివేటు పాఠశాలల్లో, కళాశాలల్లో అధిక ఫీజులు నియంత్రించాలని సీపీఐ(ఎం), ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం), ఎస్ఎఫ్ఐ కార్యదర్శిలు నల్ల వెంకటయ్య, బుడిగ వెంకటేష మాట్లాడుతూ ప్రయివేటు కార్పోరేట్ పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. విద్యాహక్కు చట్టాన్ని నిబంధనను పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్నారు. తక్షణమే అధికారులు తనిఖీ నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.



జాతీయ రహదారి 565 బైపాస్


ఆప్షన్3ను రద్దు చేయాలి

- తక్కువ నష్టంతో ఎక్కువ ప్రయోజనాలు కలిగే ఆప్షన్ 1, లేదా 2వ ప్రతిపాదనలను అమలు చేయాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రంగారెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ పట్టణంలో 565 జాతీయ రహదారి నిర్మాణంలో ప్రతిపాదించిన ఆప్షన్3ని వెంటనే రద్దు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో బైపాస్ రోడ్డు బాధితులతో కలిసి సోమవారం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ నల్లగొండ పట్టణానికి 565 రహదారి బైపాస్ రోడ్డు మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ హైవేస్ ఆర్ అండ్ బి వారి ప్రతిపాదనలు 1, 2, 3 చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. తక్కువ నష్టం జరుగుతూ ఎక్కువ ప్రయోజనాలు కలిగే ఒకటి, రెండు ఆప్షన్ ప్రతిపాదనలను పంపకుండా పేద, మధ్యతరగతి ప్రజల నివాసాల ఇండ్లు, ప్లాట్లు నష్టం జరిగే మూడవ ప్రతిపాదన పంపడం సరైనది కాదని సీపీఐ(ఎం)అభిప్రాయపడుతుందని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులు, గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయదారులు తమ పిల్లల భవిష్యత్తు కోసం పైసా పైసా కూడా పెట్టుకుని ప్లాట్లు కొనుక్కున్న వారికి నష్టం జరిగే విధంగా ఉందన్నారు. కొంతమంది రాజకీయ నాయకుల ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా ఉన్న 3వ ప్రతిపాదన వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తుందన్నారు. 1, లేదా 2 ఆప్షన్లు ఎంపిక చేసుకోవడం ద్వారా వ్యవసాయ భూములు మాత్రమే భూసేకరణ జరుగుతుందని దాని ద్వారా ఆ ప్రాంత భూముల ధరలు పెరిగి రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. పారిశ్రామికంగా హోటల్స్, మెకానిక్ షెడ్లు, షోరూమ్స్, ఇతర స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ రావడంతో పట్టణ ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. తక్కువ నష్టంతో ఎక్కువ ప్రయోజనాలు ఉన్నటువంటి ఆప్షన్ 1, లేదా 2ను ఎంపిక చేసుకోకుండా ఆప్షన్ 3ను ఎంపిక చేసుకోవడం వల్ల 2780 కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన చెందారు. రోడ్ల విస్తరణ విషయంలో సంబంధిత ఆర్ అండ్ బి మంత్రి జోక్యం చేసుకొని ప్రజలకు ఎక్కువ నష్టం జరిగే ఆప్షన్ మూడు ప్రతిపాదనను ఉపసమరించుకొని, తక్కువ నష్టంతో ప్రజలకు ఎక్కువ మేలు జరిగే ఒకటి లేదా రెండు ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపి 565 నల్గొండ బైపాస్ రోడ్డు నిర్మాణం పనులు వెంటనే చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల బాధితులతో కలిసి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం,పట్టణ కార్యదర్శి ఎండి. సలీమ్, జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, పుచ్చకాయల నర్సిరెడ్డి,జిల్లా సీనియర్ నాయకులు ఉట్కూరి నారాయణరెడ్డి, పట్టణ నాయకులు అద్దంకి నరసింహ, కుంభం కృష్ణారెడ్డి, దండెంపల్లి సరోజ, గాదె నర్సింహ, సలివొజు సైదాచారి,మారగొని నగేష్,బాధితులు శేఖర్ రెడ్డి,వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పుష్పలత, విజయలక్ష్మి, కవిత, కలమ్మ, బలరాం, శివ, జగన్, రామకృష్ణ, హరీష్, మంజుల, భవాని, సింగం లింగయ్య పాల్గొన్నారు.

ధరల మోత!



- అమాంతం పెరిగిన కూరగాయల ధరలు
- ఆరు నెలలుగా సామాన్యుడికి అందని అల్లం వెల్లుల్లి
- మంట పుట్టిస్తున్న టమాట, పచ్చిమిర్చి, బీన్స్, చిక్కుడు
- బియ్యం, కంది పప్పు ధరలూ పైపైకి
- ఇబ్బందుల్లో సామాన్య ప్రజలు

నవతెలంగాణ-పెద్దవూర

రోజురోజుకూ పెరుగుతున్న ధరలు వంటింట్లో కుంపటి లేపుతున్నాయి. ఏ నిత్యావసర వస్తువు కొందామన్నా వాటి ధరలు సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయాయి. ప్రతి ఇంట్లోనూ సాధారణంగా వినియోగించే టమాట ధర కిలో వందకు చేరింది. కూరల్లో వాడే అల్లం వెల్లుల్లి కిలో రేటు 200పై మాటే. ఆకుకూరల నుంచి కూరగాయల వరకు ధరలు భారీగా పెరిగాయి. అటు చికెన్ రేటు సైతం ఆకాశన్నంటింది. అలాగే కందిపప్పు రేటు ఎక్కువగానే ఉంది. మార్కెట్‌కు వెళ్లి ఏది తెచ్చి వండుకుందామన్నా అధిక ధరలతో సామాన్యులు బెంబేలెత్తుతున్నారు. పోయిన వానాకాలంలో సరిగా వర్షాలు కురవక పోవడం, యాసంగిలో ఎండదెబ్బ, నీటి కొరతతో సాగు విస్తీర్ణం తగ్గి ఉత్పత్తి పడిపోయింది. ఈ కారణాలతో డిమాండ్‌కు సరిపడా సప్లరు లేకపోవడంతో కూరగాయల ధరలు భారీగా పెరుగుతున్నాయి.

ఒక వైపు కూరగాయలు కొనలేక సామాన్యులు అల్లాడీ పోతుంటే మరో వైపు పప్పు నుంచి ఉప్పు వరకు, కరివేపాకు నుంచి కాకరకాయ వరకు చికెన్ నుంచి అల్లంవెల్లుల్లి వరకు ఏది చూసినా అధిక ధరలు విపరీతంగా పెరిగాయి. పది రోజులుగా పెరుగుతున్న ధరలతో జనం బెంబేలెత్తుతున్నారు. కరువు, వేసవి దెబ్బ దిగుబడిలేక పెరిగిన ధరలతో అటు కొనుగోలుదారులు, ఇటు వ్యాపారులు ఇబ్బంది పడుతున్నారు. రూ.500 పెట్టినా రెండు రకాల కూరగాయలు, ఇద్దరు మనుషులకు మూన్నాలుగు రోజులు రావడం లేదు. ఇక కూరగాయల ధరలతో చికెన్ కూడా పోటీ పడుతోంది. కేజీ రూ.266కి పెరిగింది. అటు కూరగాయలు కొనలేక.. ఇటు చికెన్ తినలేక సామాన్యులు అల్లాడుతున్నారు. ఈ ధరలు ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో పచ్చడం అన్నం తప్పేలా లేదంటున్నారు పేద, మధ్య తరగతి ప్రజలు.రైతు మార్కెట్లలో కిలో రూ.80 విక్రయిస్తున్నా పెద్దవూర మండలం లో వున్న 04 కూరగాయల షాపుల్లో మాత్రం రూ.100 నుంచి రూ.120 కు అమ్ముతున్నారు. రానున్న రోజుల్లో ధర ఎంత పెరుగుతుందోనన్న ప్రశ్న రేకెత్తుతోంది. టమాటనే కాక మిగతా కూరగాయల పరిస్థితి ఇలానే ఉంది. పచ్చిమిర్చి కిలో రూ.100 ఉంటే.. బీన్స్ ఈ ధరను దాటేసింది. ప్రస్తుతం కిలో బీన్స్ 150కి విక్రయిస్తున్నారు. మార్కెట్‌లో చిక్కుడు సప్లరు తగ్గింది. ప్రస్తుతం దీని ధర కిలో రూ.100 ఉంది. కూరల్లో రుచి కోసం ఉపయోగించే అల్లంవెల్లుల్లి ధర అకాశానికి నిచ్చెన వేసింది. కిలో అల్లం వెల్లుల్లి రూ.200కు విక్రయిస్తున్నారు. కాకరకాయ, బెండ, బీరకాయ ధరలు కిలో రూ.80 , క్యాలీఫ్లవర్, క్యారెట్, కిలో రూ.50, ఆలుగడ్డ, ఉల్లిగడ్డ కిలో రూ.40, కొత్తిమీర కట్ట రూ.40 , ఒక నిమ్మకాయ రూ.10 విక్రయిస్తున్నారు. ఇదిలా ఉంటే బియ్యం, కంది పప్పు ధర భగ్గుమంటుంది. నెల క్రితం రూ.160 ఉన్న కందిపప్పు రూ.190కి చేరింది. నూనె ధరలూ స్వల్పంగా పెరిగాయి. లీటర్ నూనెపై ఐదు రూపాయలు పెరిగింది. గతేడాది ఇదే సమయంలో 25 కిలోల బియ్యం బస్తా 1,200కు విక్రయించగా ప్రస్తుతం 1,600కు అమ్ముతున్నారు. కూరగాయల ధరలు పెరగడానికి ఎండ దెబ్బ.. సకాలంలో వర్షాలు పడకపోవడం, దిగుబడి లేకపోవడం ఇలా అనేక కారణాలు కన్పిస్తున్నాయి. నెలాఖరు వరకు ఈ పరిస్థితి ఇలాగే ఉంటుందని.. రాబోయే రోజుల్లో టమాటా, పచ్చిమిర్చి, ఉల్లిపాయల ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి.

భగ్గుమంటున్న కూరగాయల ధరలు

కాశమ్మ గృహిణి (పెద్దవూర)

కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. రూ.500లతో మార్కెట్‌కు వెళితే బ్యాగు నిండా కూడా కూరగాయలు రావడం లేదు. ముఖ్యంగా టమాట, పచ్చిమిచ్చి వంటి నిత్యం కూరల్లో వాడే వాటి ధరలు మండిపోతున్నాయి. ఏ కూరగాయలైనా పావుకిలో రూ.40కి తక్కువకు దొరుకడం లేదు. పంట దిగుబడి రాకపోవడమే కూరగాయల పెరుగుదలకు కారణమని చెప్తున్నా పెరిగిన కూరగాల ధరలతో సామాన్యులు బెంబేలెత్తిపోతున్నారు.

టమాట, ఉల్లి, పచ్చిమిర్చి ధరలు తగ్గడం లేదు

రమావత్ సరిత గృహిణి (జయరాం తండా)

15 నుంచి టమాట ధర తగ్గడం లేదు. కిలో 30 రూపాయలు ఉన్న టమాట 100 రూపాయలకు చేరింది. అల్లం వెల్లుల్లి ధర కూడా పెరిగింది. పచ్చిమిచ్చి, చిక్కుడు, బీన్స్, నిమ్మకాయల ధరలు కూడా ఎక్కువగానే ఉన్నాయి. డిమాండ్‌కు సరిపడా సరఫరా లేదు. అందుకే రేట్లు పెరుగుతున్నాయి.

సమస్యలను పరిష్కరించాలని జూడాల సమ్మె

- జీతాలు సమయానికి రావడం లేదు
- సమ్మె నోటీస్ ఇచ్చినా స్పందించడం లేదు
- సమస్యల పరిష్కారమయ్యే వరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టీకరణ



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జూనియర్ డాక్టర్లు సోమవారం మెడికల్ కళాశాల ఎదుట నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ కే. అబ్దుల్ సమాద్, జనరల్ కార్యదర్శి డాక్టర్ గగన్ మాట్లాడుతూ గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసి ప్రతినెలా స్టైపెండ్ చెల్లింపు, సూపర్ స్పెషాలిటీ సీనియర్ రెసిడెంట్లకు రూ.1.25 లక్షల గౌరవవేతనం, వైద్యకళాశాలలో పెంచిన 15 శాతం సీట్లలో ఏపీ విద్యార్థులకు అవకాశం ఇవ్వకూడదని, వైద్యులపై దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 18న సమ్మె నోటీసు ఇచ్చినా సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. దీంతో నిరవధిక సమ్మె చేపట్టి విధులు బహిష్కరించినట్లు తెలిపారు. సమ్మె నేపథ్యంలో ఓపీ సేవలు, సర్జరీలు, వార్డ్ సేవలను నిలిపివేస్తు న్నట్లు చెప్పారు. అత్యవసర సేవలు మాత్రం యథావిధిగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. మెడికల్ కళాశాలలో సౌకర్యాలు లేవని, మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించాలని, విద్యార్థుల కోసం బస్సు సౌకర్యం కల్పించాలని, కళాశాల, హాస్టల్లో తాగునీటి సదుపాయం లేదని పేర్కొన్నారు. చదువుకోడానికి కనీసం లైబ్రరీ కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమ్మెలో టి జూడాల జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ రుత్విక్, డాక్టర్ సత్యసాయి కృష్ణ, డాక్టర్ జనని, జాయింట్ సెక్రటరీలు డా. బాలు వేమిరెడ్డి, డాక్టర్ శ్రీనిధి, డాక్టర్ శభాష్, డాక్టర్ పసిద తదితరులు పాల్గొన్నారు.

ఎమర్జెన్సీని మినహాయించి...

సమ్మె చేస్తున్న జూనియర్ డాక్టర్లు ఎమర్జెన్సీ సేవలను మినహాయించి సమ్మెలో పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. క్యాజువాలిటీ, ఐసీయూ, ఏఎంసి, లేబర్ రూమ్స్, మాత శిశు సర్జరీలు, మార్చురీ, ఎమర్జెన్సీ సర్జరీలు, అనస్థీషియ, ఆర్థో సర్జరీలను మినహాయించి అవుట్ పేషెంట్, జనరల్ వార్డులు, యాక్టివ్ సర్జరీలను బహిష్కరించి సమ్మె చేస్తున్నట్లు తెలిపారు.

మండల స్థాయిలోనే ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

- కలెక్టర్ నారాయణరెడ్డి

నవతెలంగాణ - నాంపల్లి



ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను మండల గ్రామ స్థాయిలోనే పరిష్కరించి సమస్యలకు ముగింపు కలగాలని నల్గొండ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని మండల అధికారులకు, గ్రామస్థాయి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజల నుండి వచ్చి ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా చదివి పరిష్కరించగలిగే సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పరిష్కారం కాని వాటి గురించి స్పష్టంగా వారికి చెప్పాలని తిరస్కరణకు గురైన దరఖాస్తులకు స్పష్టమైన కారణం ఫిర్యాదుదారుకు చెప్పాలని తెలిపారు. ఫిర్యాదులను పరిష్కరించ గలగాలంటే ముందుగా అధికారులు రూల్స్ తెలిసి ఉండాలన్నారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసం గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం పంచాయతీ కార్యదర్శులు నాయకత్వం వహించి తమ బాధ్యతలను నిర్వహించాలని సూచించారు. నిత్యం శానిటేషన్, త్రాగునీరు, విద్యా, వైద్యం, వ్యవసాయంతో పాటుగా గ్రామస్థాయిలో అన్ని రంగాల పట్ల పంచాయతీ కార్యదర్శులు అవగాహన కలిగి ఉండి విధులు నిర్వహించాలని సూచించారు. ధరణి సమస్యల పరిష్కారానికి సైతం సంబంధిత శాఖ అధికారులకు పంచాయతీ కార్యదర్శులు సహకరించాలని అన్నారు. ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించినా, గైర్హాజరైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చండూరు ఆర్ డి ఓ సుబ్రహ్మణ్యం, మండల ప్రత్యేకాధికారి సర్వే ల్యాండ్ రికార్డుల ఏ డి శ్రీనివాస్, ఎంపిపి శ్వేతా రవీందర్ రెడ్డి, ఎంపిడివో మేరీ స్వర్ణ కుమారి, తహసీల్దార్ దేవాసింగ్ వివిధ శాఖల మండల స్థాయి అధికారులు గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

చెరువు అక్రమదారులపై చర్యలు తీసుకోవాలని జెసీకి వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

అక్రమంగా చెరువును ఆక్రమిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ మండలం తడకమళ్ళ, వేములపల్లి మండలం కామేపల్లి గ్రామానికి చెందిన మత్స్యకారుల సంఘం సభ్యులు సోమవారం అదనపు కలెక్టర్ వినతిపత్రం అందజేశారు. మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ కు తమ గ్రామంలోని చెరువు ను కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకున్నారని అట్టి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో సంఘం అధ్యక్షులు నారబోయిన ఎల్లయ్య ప్రధాన కార్యదర్శి చిన్న నాగయ్య ,వందమంది మత్స్యకార సంఘాల సభ్యులు ఉన్నారు.

జీపీకార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ నల్గొండ మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి నల్లగొండ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు ఇచ్చే కొద్దిపాటి వేతనాలు సుమారు 6 నుంచి పది నెలలుగా పెండింగ్లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వేతనాలను విడుదల చేయాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షులు కాశీ మల్ల రాములు,మండల నాయకులు ఇరిగి ఎల్లేష్, పెరికే కళావతి, మైలపాక భారతమ్మ, మేకల నరసింహ,గోలి లక్ష్మయ్య,సైదమ్మ చింత నవనీత, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి హత్య

నవతెలంగాణ-నల్లగొండ

వ్యక్తిని హత్యచేసి పూడ్చిపెట్టిన ఘటన సోమవారం నాగార్జునసాగర్‌లో వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని మెయిన్ బజార్‌లో పర్వతనేని నాగేశ్వరరావు అలియాస్ పెద్దబాబు నూతనంగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనుల్లో భాగంగా హిల్ కాలానికి చెందిన రెహమాన్ ఎలక్ట్రిషన్‌గా పనిచేస్తున్నాడు. రెండు రోజులుగా అదే షాపింగ్ కాంప్లెక్స్‌లో శివ పెయింటింగ్ పనులు చేస్తున్నాడు. ఈ క్రమంలో శనివారం అర్ధరాత్రి సమయంలో ఎలక్ట్రిషన్‌గా పనిచేస్తున్న రెహమాన్, పెయింటర్ గా పనిచేస్తున్న శివ మధ్య గొడవ జరిగింది. శివ రెహమాన్(36)ను హత్య చేసి శవాన్ని నూతన షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలోనే పూడ్చిపెట్టి పరారయ్యాడు. ఆదివారం ఉదయం షాపింగ్ కాంప్లెక్స్‌లో రక్తపుమరకలు పడి ఉండడం శివ, రెహమాన్ కన్పించకపోవడంతో షాపింగ్ కాంప్లెక్స్ యజమాని పెద్దబాబు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఇద్దరు వ్యక్తుల ఘర్షణ పడ్డారని విషయానికి వచ్చి వారి గురించి విచారణ చేపట్టారు. ఈ క్రమంలో సోమవారం కాంప్లెక్స్‌కు వచ్చిన వాచ్ మెన్ వాసన రావడాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు శవాన్ని బయటికి తీసి పోస్ట్ మార్టం నిమిత్తం స్థానిక కమలా నెహ్రూ దవాఖానకు తరలించారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నారు పరారీలో ఉన్న నిదితుడికోసం గాలింపు చర్యలు చేపట్టినట్టు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కరమే ప్రజావాణి ధ్యేయం

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రజా సమస్యల పరిష్కారం కోసమే మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మిర్యాలగూడ మండలం కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రజలు సమస్యలతో కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరగకుండా సులభతరంగా పరిష్కరించుకునే వెసులుబాటు కలగుతుందని అన్నారు. ప్రజలకు పారదర్శకమైన పాలన అందించుటకు నిరంతరం పని చేస్తుందని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను అధికారులు సమన్వయంతో పరిష్కరం చేయాలని కొరారు. ఈ సందర్భంగా ప్రజలు బారీగా సమస్యలపై దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శర్మ ,తహశీల్దార్ హరిబాబు ,అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

- ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ- కట్టంగూర్



ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కొరకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్ నర్సిరెడ్డి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పదవ తరగతి విద్యార్థులకు ప్రోత్సాహకాల అందజేత కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. 10వ తరగతిలో మండలంలో 9.7జీపీఏ సాధించి మొదటి ర్యాంకు పొందిన ముగ్గురు విద్యార్థులను ఒక్కొక్కరికి రూ.4000 నగదు బహుమతి , మండలంలోని 12 పాఠశాలల ప్రథమ ర్యాంకు వచ్చిన విద్యార్థులను గ్రంథాలయ పుస్తకాలు, శాలువాలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం అందరం కలిసి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడానికి పాఠశాలలో మౌలిక వసతుల కల్పన,సర్వీస్ పర్సన్ ల నియామకం కోసం ముఖ్యమంత్రితో మాట్లాడి తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెరగడానికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు జెల్లా ముత్తిలింగయ్య, స్థానిక ఎంపీటీసీ మాద యాదగిరి, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య, టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మిట్టపల్లి మురళయ్య, మండల అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి బి. రామ్మోహన్, డి. కృష్ణ, రాష్ట్ర నాయకులు నర్రా సరళ నాయకులు పెద్ది సుక్కయ్య, మండలంలోని పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బద్రీనారాయణ, శ్రీలత, ఓరుగంటి శ్రీనివాసులు, కవిత, శ్రీనివాస్ రెడ్డి, షమీం బేగం, రాజశేఖర్ రెడ్డి,ఆంజనేయులు, నాగలక్ష్మి ,విజయలక్ష్మి ,శ్రీదేవి సైదులు పాల్గొన్నారు.

ప్రజావాణితో ప్రజల సమస్యలు పరిష్కారం

- అడిషనల్ కలెక్టర్ పూర్ణచందర్, ఎమ్మెల్యే వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



ప్రజావాణితో ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయని అడిషనల్ కలెక్టర్ పూర్ణచందర్, స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. సోమవారం నకిరేకల్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పేదవారికి వృద్ధులు వికలాంగులు, జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దూర భారం అవుతుందని గమనించి జిల్లా కలెక్టర్ ఇకపై ప్రతి సోమవారం మండల స్థాయిలో కూడా ప్రజావాణి నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. ఏ సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని అధికారులకు విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి గంగాధరరావు, పిఎసిఎస్ చైర్మెన్ నాగులంచ వెంకటేశ్వరరావు, ప్రజావాణి మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ఎస్ కిరణ్ కుమార్, ఎంపీడీవో చంద్రశేఖర్, తహసిల్దార్ జమీరుద్దీన్, మున్సిపల్ కమిషనర్ బాలయ్య తో పాటు మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : చిట్యాల మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ పూర్ణచంద్రరావు పాల్గొని మాట్లాడారు. ప్రజల సమస్యలు క్షేత్రస్థాయిలో తెలుసుకోవడానికి అధికారులకు వీలుగా ఉంటుందని, ప్రజా సమస్యలు కూడా త్వరితగతిన పరిష్కారం అవుతాయన్నారు. మొత్తం 61 దరఖాస్తులు రాగా అందులో మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించినవి 59 కాగా మున్సిపల్ పరిధిలోనివి రెండు దరఖాస్తులు వచ్చినవి. వచ్చిన వాటిలో 28 దరఖాస్తులు రెవెన్యూ శాఖకు సంబంధించినవి కాగా, 33 దరఖాస్తులు పెన్షన్లకు సంబంధించినవి మొత్తం వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రవణ్ కుమార్, తహసిల్దార్ జి కృష్ణ, ఎంపీడీవో ఎస్వీ జయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ పి వీరేందర్, ఎంపిఓ బి సత్యనారాయణ ,ఆర్ ఐ లు తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు మరువలేనివి

నవతెలంగాణ- కేతపల్లి

అమరుల త్యాగాలు మరువలేనివి అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి లూర్థు మారయ్య అన్నారు. మండలంలోని కొండకింది గూడెం గ్రామంలో సోమవారం గుండాల మల్లయ్య 30వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ సందర్భంగా మల్లయ్య స్తూపానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లూర్దు మారయ్య మాట్లాడుతూ మల్లయ్య తను నమ్మిన ఎర్రజెండాను విడవకుండా చివరి వరకు ఉన్నటువంటి వ్యక్తి తను జీవించి ఉన్న కాలంలో భూస్వాములకు వ్యతిరేకంగా పేద ప్రజల తరపున నిరంతరం పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు కోట లింగయ్య , ఆ పార్టీ మాజీ మండల కార్యదర్శి లకపాక రాజు, మండల నాయకులు అల్లి ప్రభాకర్ ,పాల్వాయి కేశవులు, వంగూరి వెంకన్న, పెరిక మల్లయ్య, గుండాల మల్లయ్య, కుటుంబ సభ్యులు భార్య పుల్లమ్మ కుమారులు లింగయ్య, వెంకన్న శ్రీను, నాగమణి పాల్గొన్నారు.



ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటా: ఎమ్మెల్యే



నవతెలంగాణ-మద్దిరాల

ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటానని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ అన్నారు. సోమవారం మండల కేంద్రానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు ఎల్లు అశోక్ రెడ్డి నాయనమ్మ నరసమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరార్శించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన పెద్దూరి అశోక్ ఇటీవలే మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ మార్త క్రిష్ణమూర్తి, వళ్లపు రమేష్, పాక అమృతమల్లు, డాక్టర్ శ్రీను కోటేష్ ఉన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



నవతెలంగాణ-మద్దిరాల

మండలంలోని జి కొత్తపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామాల కిరణ్ కుమార్‌రెడ్డి జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్‌ల సహకారంతో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పులిగిల్ల లింగయ్య యాదవ్ నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు సతీష్, సాయి, అన్వేష్, మహేందర్, మధు యాకన్న తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి





నవతెలంగాణ-చింతలపాలెం

కాంట్రాక్టు కార్మికుల కనీస వేతనాలు అమలు చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మండల పరిధిలోని దొండపాడు గ్రామంలోని జువారి సిమెంట్ పరిశ్రమలో పనిచేసే కాంట్రాక్టు కార్మికుల డిమాండ్లను ఉద్దేశించి పరిశ్రమ మేనేజర్ పాటిల్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికుల పది డిమాండ్లను నెరవేర్చాలన్నారు. అవి 1. ప్యాకింగ్ ప్లాంట్ లోడింగ్ కార్మికులకి నెలకు 26 డ్యూటీలు కల్పించాలి. 2. రోజుకి కనీసవేతనం వెయ్యిరూపాయలు ఇవ్వాలి. 3. 25శాతం బోనస్ అండ్ గిఫ్ట్ ఇవ్వాలి. 4. కంపెనీ ఎంప్లాయీస్‌కి రిటైర్డ్ మెంట్ అదేవిధంగా కార్మికునికి వర్తింపజేయాలి. 5. ఆరు నెలలకు పెరిగే కరువు భత్యం 15.50 కలిపి ఇవ్వాలి. 6. సెలవు రోజు డబల్ ఓటీ ఇవ్వాలి. 7. కార్మికులకి విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలి. 8. కాంట్రాక్టు కార్మికులకు కంపెనీ ఐడెంటిటీ కార్డులు, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి. 9. ప్యాకింగ్ ప్లాంట్ లోడింగ్ కార్మికులకి సంవత్సరానికి రూ. 5 వేల మెడికల్ బిల్లు ఇవ్వాలి. 10. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26 వేలు వేతనం ఇవ్వాలని వినతిపత్రంలోని డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. అనంతరం జువారి మేనేజర్ పాటిల్‌కు వినతిపత్రం అందించారు. దీనిపై మేనేజర్ స్పందించి కార్మికుల డిమాండ్లను యాజమాన్యంకి తెలియజేసి ఒక వారంలో వారి డిమాండ్లను పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పరిశ్రమ మేనేజర్ కార్మికుల డిమాండ్లను కంపెనీ యాజమాన్యం వారికి తెలిపి ఒక వారంలోగా డిమాండ్లను పరిష్కారిస్తారని మేనేజర్ హామీ ఇచ్చారని కార్మికులకి తెలిపారు. డిమాండ్లను యాజమాన్యం పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యంవహిస్తే సహించేది లేదని కార్మికులకు తెలియజేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పెట్టుబడి దారులకు కొమ్ము కాస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం కమిటీ సభ్యులు పల్లా వెంకటరెడ్డి, జిల్లా సిమెంట్ క్లస్టర్ పరిశ్రమ వర్కర్ల యూనియన్ కన్వీనర్ వి సైదులు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి హుస్సేన్, రైతు సంఘం మండల నాయకులు సుందర మౌలెసస్వర రెడ్డి, సీఐటీయూ మండల కార్యదర్శి శౌరి, కార్యదర్శి నాగయ్య, సీఐటీయూ కమిటీ సభ్యులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

రైతురుణమాఫీ వెంటనే చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్



నవతెలంగాణ-సూర్యాపేట

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు రైతుల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మల్లు వెంకట్ నరసింహారెడ్డి భవన్‌లో జరిగిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిఆరు నెలలు అవుతున్నప్పటికీ ఇచ్చిన హామీల అమలు చేసిన పాపాన పోలేదన్నారు. ఖరీఫ్‌లో రైతాంగానికి కావలసిన ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు సబ్సిడీ ధరకు రైతులకు అందజేయాలని డిమాండ్ చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయినందున రైతాంగం పెట్టుబడికి డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే రైతుల ఖాతాలో రైతుబంధు జమ చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిపై ప్రత్యేక దృష్టి

- అధికారులు ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ప్రజావాణిలో ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్. ప్రియాంక, బిఎస్. లతలతో కలసి పాల్గొని అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు పూర్తయినందున అధికారులు ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని, అర్జీదారుల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించే విధంగా చూడాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు సబంధించి 68, డి.ఆర్.డి.ఓ 07, డి.పి.ఓ 6 అలాగే ఇతర శాఖలకు సంబంధించిన దరఖాస్తులు 27 మొత్తం దరఖాస్తులు 108 అందాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిడి. మధుసూదన్ రాజు,డి.ఎఫ్.ఓ సతీష్ కుమార్, డిఈఓ అశోక్, సిపిఓ కిషన్, డిఎస్ఓ మోహన్ బాబు, డిఎంఓ శర్మ, ఇంజనీరింగ్ అధికారులు, అర్జీదారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రత రక్షణ, పౌరుల రక్షణే లక్ష్యం

- జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సన్ ప్రీత్ సింగ్



నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో శాంతిభద్రతల రక్షణ, పౌరుల రక్షణకు జిల్లా పోలీసు శాఖ పటిష్టంగా పని చేస్తుందని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. సోమవారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. జిల్లాలో నేరాల తీరుతెన్నులు, సమస్యలపై ఎక్కువగా దృష్టి పెట్టి వాటి నివారణకు కృషి చేస్తామన్నారు. రౌడీ, సస్పెక్ట్ షీట్స్ ఉన్న వారి కదలికలు క్షుణ్ణంగా తనిఖీలు చేయాలన్నారు. పెట్రోలింగ్ పకడ్బందీగా చేయాలనీ ఆదేశించారు. జిల్లా ఆంధ్రా రాష్ట్రానికి ముఖ్య సరిహద్దుగా, ముఖ ద్వారంగా ఉన్నందున నిఘా కట్టుదిట్టంగా ఉండాలని సూచించారు. అక్రమ రావణా, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పని చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రణాళిక తో ముందుకు వెళ్ళాలని, యువత డ్రగ్స్ కు అలవాటు పడకుండా ఫోకస్ పెట్టాలన్నారు. గంజాయి వినియోగం, సరఫరా లేకుండా క్షేత్ర స్థాయిలో నిర్మూలించాలని సూచించారు. రాత్రి వేళ రోడ్లపై ఆకతాయిలను, అనవసరంగా తిరిగే వారిని అదుపు చేయాలన్నారు. రాత్రి సమయంలో షాప్స్, వ్యాపారాల నిర్వహణ కు సమయపాలన పాటించేలా ప్రణాళిక అమలుచేయాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయనకు గౌరవ వందనంతో పుష్పగుచ్ఛం తో స్వాగతం తెలిపారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పి నాగేశ్వరరావు, అర్మడ్ అధనపు ఎస్పి జనార్దన్ రెడ్డి,డిఎస్పీ లు రవి, శ్రీధర్ రెడ్డి, మట్టయ్య, శ్రీనివాస రావు. ఇన్స్పెక్టర్ లు, యసై లు పాల్గొన్నారు.

రేపు కలెక్టరేట్ ఎదుట ధర్నా

- జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-సూర్యాపేట

గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్‌ల క్లోజింగ్ కోసం రేపు (జూన్ 26న) కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో కార్మికులందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వము గ్రామ పంచాయతీ కార్మికులను నిర్లక్ష్యం చేయడం వల్ల ఆ ప్రభుత్వాన్నికి వ్యతిరేకంగా పని చేసిన గ్రామ పంచాయతీ కార్మికులను ఇప్పుడు ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వము కూడ అదే పద్ధతుల్లో నెల నెలా వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. దీంతో సంవత్సరం కాలంగా వేతనాలు అందక పూట గడవక కార్మికులు పస్తులతో పని చేస్తున్నారని ఆయన అవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ లు తమ కాలం ముగిస్తుందని వచ్చిన వేతన బిల్లులు కూడా డ్రా చేసుకొని కార్మికుల కడుపు కొట్టారని అయన విమర్శించారు.వేతనాలు అందడం లేదని ఏ ఒక్క రోజు పని మానేసిన గ్రామ సీమలు కంపు తో నిండుతాయని దీంతో ప్రజలు అనారోగ్యంతో బాధ పడుతారని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు.తక్కువ వేతనం తో ఎక్కువగా పనిచేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు తక్షణమే పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలని, లెకుంటే దీర్ఘ కాలిక నిరవధిక సమ్మెకు కూడ వెళ్లేందుకు సిద్ధ పడతారని నెమ్మాది హెచ్చరించారు. అలాగే మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కేటగిరి వైజ్‌గా వేతనాలు పెంచాలని, నెలకు రూ.26 వేలు వేతనం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం రాంబాబు అధ్యక్ష వహించగా సీఐటీయూ నాయకురాలు చేరుకు యాకలక్ష్మీ యల్కా సోమన్న, బుర్ర శ్రీనివాస్, అనంత ప్రకాశ్ ఎం ముత్యాలు, రస్ మియా, వరలక్ష్మి, వజ్జే సైదులు, బి.రామూర్తి, స్వరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

- ఉద్యానవన శాఖ అధికారి శ్రవంతి



నవతెలంగాణ-తుంగతుర్తి

ఆయిల్ పామ్ పంట సాగుకు ఖర్చు తక్కువగా ఉంటుందని, దీంతో నిరంతర దిగుబడితో పాటూ రైతుల భావితరాలు కూడా లబ్దిపొందే ఆవకాశం ఉందని ఉద్యానవన శాఖ అధికారి శ్రవంతి పేర్కొన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలో మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సాగు చేస్తున్న ఆయిల్ ఫామ్ తోటను సోమవారం పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆయిల్ ఫామ్ కంపెనీ డిప్యూటీ జనరల్ మేనేజర్ యాదగిరితో కలిసి క్షేత్ర సందర్శన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇతర పంటలతో పోల్చితే ఆయిల్‌పామ్ పంటకు తెగుళ్ళ, చీడపీడల బాధ చాలా తక్కువగా ఉంటుందన్నారు. రైతులు మూడేళ్లపాటు పంటను రక్షిస్తే, నాలుగవ సంవత్సరం నుండి 30 సంవత్సరాలు వారిని పోషిస్తుందన్నారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం డ్రిప్కి, ఎరువులకి, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు. ఎస్సీ ఎస్టీ రైతులకు 100శాతం, బీసీ సన్న, చిన్న కారు రైతులకు 90శాతం, ఇతర కేటగిరి రైతులకు 80శాతం రాయితీని ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఎరువులు అంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి రూ.4,200 చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆయిల్ పామ్ తోటలు సాగు చేయాలనుకున్న ఆసక్తి గల రైతులు ఉద్యాన శాఖ వారికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పతంజలి ఆయిల్ పామ్ కంపనీ సూర్యాపేట జిల్లా మేనేజర్ హరీష్, ఫీల్డ్ ఆఫీసర్ అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్ భద్రాచలం రైతులు రామ్మూర్తి పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

- కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన టీఎస్‌జెఏ నాయకులు



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రింట్, ఎలక్ట్రాన్ మీడియా రంగంలో కొనసాగుతున్న 27 వేల మంది జర్నలిస్టుల సమస్యలను కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ నాయకులు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి మాట్లాడుతూ కనీసం ఐదు సంవత్సరాలకు పైబడి సీనియార్టీ ఉండి వర్కింగ్‌లో ఉన్న ప్రతి జర్నలిస్టుకు ఎటువంటి ఆంక్షలు లేకుండా ప్రభుత్వమే అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఐదు సంవత్సరాల పైబడి వర్కింగ్‌లో ఉన్న ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వ స్థలంలో పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. ఏ ప్రాంతంలో పనిచేసినప్పటికీ ఆ జర్నలిస్టు రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా పోలీస్ శాఖ నుండి ఎలాంటి ఇబ్బందులు ఉండకుండా చూడాలని యాదగిరి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.వృత్తిలో కొనసాగుతూ మరణించిన జర్నలిస్టు కుటుంబానికి నెలకు పదివేల రూపాయలు ఇవ్వడంతో పాటు ఆ జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అందించాలని కలెక్టర్‌కు అందించిన వినతి పత్రంలో పొందుపరిచారు. ఇతర డిమాండ్లన్నీ నెరవేర్చేంతవరకు తమ పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అనంతరం అసోసియేషన్ సభ్యులకు భవిష్యత్తులో చేయాల్సిన కార్యక్రమాలను గూర్చి దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాంబాబు రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగంపల్లి నాగబాబు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గట్టిగుండ్ల రాము,రాష్ట్ర ప్రచార కార్యదర్శి గొట్టే నాగరాజు యాదవ్,రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ బరిగెల విజయ్ కుమార్, హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు చిలుక సైదులు, హుజూర్నగర్ నియోజకవర్గ నాయకులు మాతంగి రవి, సూర్యాపేట నియోజకవర్గ నాయకులు యాతాకుల మధుసూదన్, సూర్యాపేట పట్టణ ఉపాధ్యక్షుడు తప్సి అనిల్, అసోసియేషన్ సభ్యులు వల్దాసు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నీట్ పరీక్ష పత్రాల లీకేజీ పట్ల ప్రధాని స్పందించాలి



నవతెలంగాణ-కోదాడరూరల్

నీట్ పరీక్ష పత్రాల లీకేజీ పై ప్రధాని మోడీ స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో పీడీఎస్‌యూ, పివైఎల్ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మను సోమవారం దహనం చేశారు. ఈ సందర్భంగా పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి, పీడీఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం చంద్రరావు పాల్గొని మాట్లాడుతూ దేశంలోని 24 లక్షల మంది విద్యార్థులు డాక్టర్ చదువుల కోసం నీట్ పరీక్షలు రాశారు. మోడీ అంటేనే నిజాయితీ నిబద్ధత అని చెప్పుకునే బీజేపీ ప్రభుత్వం నేడు లీకేజీలతో పాలన కొనసాగిస్తూ విద్యార్థులు ఆత్మహత్యలకు కారకులు అవుతున్నారని వారు ఉన్నారు. వెంటనే నీటి పరీక్షను రద్దుచేసి తిరిగి నిర్వహించాలని ఎన్టియేను ప్రక్షాళన చేయాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని కేంద్ర మంత్రులు తెలుగు విద్యార్థులకు జరిగిన అన్యాయం పట్ల కనీసం స్పందన లేకపోవడం సిగ్గుచేటని అన్నారు. వెంటనే తెలుగు రాష్ట్రాల్లోనికి కేంద్ర మంత్రులు స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. నీట్ పరీక్ష పత్రాలు లీకేజీ పట్ల దేశ ప్రధాని స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా దశల వారి ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా నాయకులు వేణు, నాయకులు హరీష్, హుజాఫ్ అల్లీ, నవీన్, రాకేష్, వివేక్, పవన్, అభిలాష్, సాయి సోహన్, సోమేష్, యశ్వంత్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల లీకేజీ కుంభకోణంపై విచారణ చేపట్టాలి

- దోషులను కఠినంగా శిక్షించాలి
- పీడీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్, నెట్ పరీక్షలల్లో జరిగిన అక్రమాలపై సుప్రీంకోర్టు చేత విచారణ చేపట్టి, అందుకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ (పిడిఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పీడీఎస్ఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారులోకి వచ్చిన తర్వాత అక్రమార్కుల చేతిలో విద్యను పెట్టి విద్యారంగాన్ని పూర్తిగా ధ్వంసం చేసే చర్యలకు పూనుకున్నారని దీనిలో భాగంగానే, విద్యను కాషాయకరణ, ప్రయివేటీకరణ, కేంద్రీకరించి అంగట్లో సరుకులాగా కోట్ల రూపాయల అక్రమాలకు పాల్పడుతున్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ) అసమర్ధత మూలంగా 24 లక్షల మంది నీట్ విద్యార్థులు, 11 లక్షల నెట్ విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్న మోడీ ప్రభుత్వం సీబీఐ విచారణ పేరుతో కాలం గడిపి నీరుగార్చే ప్రయత్నం చేస్తుందన్నారు. దీనికి పూర్తి బాధ్యత మోడీ వహించాలన్నారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేసి, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిన ఎన్‌టిఏను రద్దుచేసి, లక్షలాది మంది విద్యార్థుల కోరిక మేరకు తక్షణమే పరీక్షలు నిర్వహించి, వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ నవీన్, ఉదయ్, హరీశ్, వెంకటేష్, బన్ని లోకేష్‌లు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ చారిత్రాత్మక నిర్ణయం

నవతెలంగాణ-తుంగతుర్తి



కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో జరిగిన కేబినెట్ సమావేశంలో రూ.2 లక్షల రుణమాఫీ నిర్ణయం చారిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, జిల్లా నాయకులు ఓరుగంటి సత్యనారాయణ అన్నారు. రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీపై మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయంపై సోమవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విడతల వారిగా 10 ఏండ్లలో రూ.21 వేల కోట్ల రూపాయల రుణం మాఫీ చేస్తే, కాంగ్రెస్ పార్టీ కేవలం 9 నెలల కాలంలోనే రూ.31 వేల కోట్ల రైతురుణమాఫీ చేయబోతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రైతుల తరపున, కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కటకం వెంకటేశ్వర్లు, బొంకూరి నాగయ్య, సుమన్, జలంధర్, నగేష్, ఎనగందుల మల్లేష్, సూరయ్య, గుగులోతు భాస్కర్, బింగి అచ్చయ్య జహంగీర్, మరికంటి అశోక్ పాల్గొన్నారు.

మల్లగూడెం పాల సొసైటీ చైర్మన్‌గా బాలరాజురెడ్డి



నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం మల్లగూడెం పాలసంఘం ఎన్నికల నిర్వహించగా డైరెక్టర్లుగా జన్నెపల్లి బాలరాజురెడ్డి,మాలి మాధవరెడ్డి గొడుగు రాజులను ఎన్నుకొని ఆదివారం అధ్యక్షునిగా జన్నపల్లి బాలరాజురెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలలో మాజీ సర్పంచ్ గొడుగు రాజు మధుసూదన్‌రెడ్డి, నీళ్ల కుమార్, శ్రీనివాస్, గొట్టం రవీందర్ రెడ్డి, మోర సత్యనారాయణ, గొడుగు పెద్ద కిష్టయ్య, నీళ్ల జహంగీర్, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

బీర్ల ఐలయ్యకు మంత్రివర్గ విస్తరణలో స్థానం కల్పించాలి



నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం రామాజీపేట సోమవారం, ఆలేరు నియోజకవర్గంలో సుమారు 50 వేల మెజారిటీతో గెలుపొందిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రివర్గ విస్తరణలో స్థానం కల్పించాలని రామాజీపేట గ్రామ శాఖ అధ్యక్షులు కుండ సిద్దులు కోరారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నిరంతరం రాష్ట్రంలో ఉన్న బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, పేద ప్రజల ఉన్నతి కోసం కృషి చేస్తున్న ఆయనకు మంత్రివర్గ విస్తరణలో స్థానం కల్పించాలని కోరారు.

ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాలు

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

సోమవారం ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదలయ్యాయని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి రమణి ఒక ప్రకటనలో తెలిపారు.ఇంటర్ మొదటి సంవత్సరం జనరల్, ఒకేషనల్ గ్రూప్ సంబంధించి 3696 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 2318 మంది విద్యార్థులు 62.72శాతం ఉత్తీర్ణులయ్యారన్నారు. వీరిలో 1091 మంది బాలురు, 1227 బాలికలు ఉన్నారు.ఇంటర్ రెండవ సంవత్సరం జనరల్ ఒకేషనల్ గ్రూప్ సంబంధించి 2333 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 1316 మంది విద్యార్థులు 56.41 శాతంతో ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. వీరిలో 734 మంది బాలురు, 582 మంది బాలికలు ఉన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మండలంలోని చీమల కొండూరు గ్రామానికి చెందిన పల్లెర్ల మహేశ్(23) కులం మాదిగ, వృత్తి వ్యవసాయం.ఇతను కొంతకాలంగా కడుపునొప్పి, కుటుంబ కలహాలతో బాధపడుతూ, ఆ బాధను తట్టుకోలేక ఆదివారం సాయంత్రం 05:30 గంటల సమయంలో అతని వ్యవసాయ భూమి వద్ద కల్లులో పురుగుల మందు కలుపుకొని తాగి, అతని తండ్రికి ఫోన్ చేసి చెప్పగా, అతని తండ్రి గ్రామస్తుల సహాయంతో 108 లో భువనగిరి ప్రభుత్వ హాస్పిటల్‌కు తీసుకొని వెళ్ళగా, డ్యూటీ డాక్టర్ చికిత్స చేస్తుండగానే మరణించారు. పోస్టుమార్టం నిర్వహించి, కుటుంబ సభ్యులకు అప్పగించారు.మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్సై సంతోస్‌కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఫీజుల రెగ్యులేటరీ కమిటీ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రయివేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల నియంత్రణ కోసం జిల్లా ఫీజుల రెగ్యులేటరీ కమిటీఏర్పాటు చేయాలని ఆలిండియా పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్, సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ హనుమంతు కే జండగేను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు ప్రయివేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, దీంతో తల్లిదండ్రులు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. ఫీజుల నియంత్రణ కోసం జిల్లా లోని విద్యాశాఖాధికారి, ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు, జర్నలిస్టులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో జిల్లా ఫీజుల రెగ్యులేటరీ కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు.

మాజీ ఎంపీ మాణిక్యం ఠాగూర్, ఎంపీ హిబి ఈడెన్‌ని కలిసిన ఎంపీ చామల



నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల మాజీ ఇన్‌చార్జి, మాజీ పార్లమెంట్ సభ్యులు మాణిక్యం ఠాగూర్‌ని,లోక్ సభ సభ్యులు హిబీ ఈడెన్‌ని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్‌రెడ్డి సోమవారం డిల్లీలో వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని వారు అభినందించారు.

రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని నిరసన

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని మునిపంపుల గ్రామంలో వర్షాలు, వాహనాల రాకపోకల మూలంగా ధ్వంసమై చెరువులను తలపిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్న రోడ్డుకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు నిర్వహించి, గుంతలను వెంటనే పూడ్చాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో సోమవారం గ్రామ ప్రజలతో నిరసన వ్యక్తం చేశారు.అనంతరం మండల కేంద్రంలోని ఆర్అండ్‌బీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో పలుచోట్ల రోడ్డు ధ్వంసమై రాకపోకలకు అంతరాయం కలుగుతూ గుంతల్లో పడి ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. చిన్నపాటి వర్షం పడినా చెరువును తలపిస్తున్నాయన్నారు. నిత్యం వేలాది వాహనాలు ప్రయాణించే ఈ ప్రధాన రహదారి గుంతలమయంగా మారితే కనీసం అధికారులు సమస్యను పరిష్కరించే దిశగా పనిచేయకపోవడం బాధాకరమన్నారు.సమస్యను ఏఈ దృష్టికి తీసుకువేలితే కాంట్రాక్టర్ డబ్బులు రాలేదని పనులు చేయడం లేదని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని విమర్శించారు.వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టి ప్రమాదంగా మారిన గుంతలను పూడ్చాలని కోరారు. లేని పక్షంలో ఆర్అండ్‌బీ కార్యాలయం ముందు గ్రామ ప్రజలతో ధర్నా చేస్తాని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యురాలు జంపాల అండాలు, శాఖ కార్యదర్శి తొలుపునూరి శ్రీనివాస్, నాయకులు తాళ్ళపల్లి జితేందర్, తొలుపునూరి చంద్ర శేఖర్, జోగుల శ్రీనివాస్, ఉంద్రాతి నర్సింహ్మ, యండి మైనొద్దిన్, నోముల రమేష్, భూడిద భిక్షం, మేడి బాషయ్య, గంటెపాక శివకుమార్, ఆకుల శేఖర్, పోగుల ఉపేందర్, బొడ్డుపల్లి సంధ్య, మంగమ్మ, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.



అధిక ఫీజులు నియంత్రించాలని వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలకేంద్రంలోని ప్రయివేట్ పాఠశాలలలో, ఐఐటీ, యూనిఫామ్, పుస్తకాల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధికంగా ఫీజులు వసూలు చేయడాన్ని నిరసిస్తూ, విద్యాశాఖ అధికారులు నియంత్రించాలని కోరుతూ శుక్రవారం బీజేవైఎం ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయం వద్ద వినతిపత్రం అందజేశారు. విద్యార్థులకు కనీస వసతులు, మెరుగైన సౌకర్యాలు కల్పించాలని వినతిలో పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కంతుల శంకర్, బీజేవైఎం టౌన్ ప్రెసిడెంట్ బోగ శివ, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి పేరాల శంకర్, బీజేవైఎం మండల అధ్యక్షులు మధు,బీజేపీ నాయకులు స్వామిభాను, చందు, సాయి తదితరులు ఉన్నారు.



ఇసుక అక్రమ తరలింపును అరికట్టాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పెద్దవాగు నుండి అక్రమ ఇసుక తరలింపును నియంత్రించాలని , ఆలేరు అఖిలపక్షకు కన్వీనర్ ఎండి సలీం ఆలేరు పట్టణంలో సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభివృద్ధి పనులకు, ఇల్లు కట్టుకునే వారికి ఇసుక అవసరమని,వారికి న్యాయబద్ధంగా ఇసుక అనుమాతులు ఇవ్వాల్సిందేనని అధికారులను కోరారు. కొంతమంది ఇతర ప్రాంతాలు బోనగిరి, జనగామ, బచ్చన్నపేట , మోత్కూరు, గుండాల, యాదగిరిగుట్ట, తిరుమలగిరి, ప్రాంతాల వరకు ఇసుకన అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే అక్రమ ఇసుక తరలింపుకు గురవుతుందన్నారు. మైనింగ్ అధికారుల దృష్టికి అక్రమ ఇసుక రవాణాను అంశం గురించి చర్యలు కోరుతు, తీసుకెళ్తామన్నారు. ఆలేరు ఎమ్మెల్యే ,రాష్ట్ర ప్రభుత్వ విప్, బీర్ల ఐలయ్య సైతం అక్రమ ఇసుక రవాణాను నియంత్రించాలని , వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారని గుర్తు చేశారు. ఆలేరు ఎడారి ప్రాంతం కాకుండా ఉండాలంటే, ఆలేరు పెద్దవాగు నుండి అక్రమ ఇసుక రవాణాను వెంటనే నిలిపివేయాలని కోరారు. అక్రమ ఇసుక రవాణా కారణంగా సాగు ,త్రాగునీరు సమస్య తలెత్తుతుందని చెప్పారు. పార్టీలకతీతంగా ఆలేరు ఇసుకను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

ఏఎస్సైగా లోకుంట్ల అంజనేయులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు ఏఎస్ఐగా లోకుంట్ల ఆంజనేయులు సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. పోలీస్ సిబ్బంది ఆయనకు సాధారణంగా స్వాగతం పలికారు. బీఆర్ఎస్ ఆలేరు పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆయన శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ డైరెక్టర్ పత్తి వెంకటేష్,బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శులు దయ్యాల సంపత్, రమణ పంతులు, సీనియర్ నాయకులు జుకంటి ఉప్పలయ్య, జింకలభారత్ యాదవ్,గూడెపు మాధవ్,కందుల టింకు తదితరులు పాల్గొన్నారు.



డబుల్ బెడ్ రూం ఇళ్లను ప్రారంభించాలి

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

భువనగిరి పట్టణంలో సోమవారం గత ప్రభుత్వంలో నిరుపేదలకు, కేటాయించిన డబుల్ బెడ్ రూం ఇళ్లలో అన్ని వసతులు కల్పించి ప్రజలకు ఇవ్వాలని రాజకీయ పార్టీల అఖిలపక్షాల ఆధ్వర్యంలో లబ్దిదారులతో కలిసి హైదరాబాద్ చౌరస్తా నుండి ర్యాలీగా, బయల్దేరి స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు.అనంతరం తహసీల్దార్‌కు,కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.నెల రోజులలో మరమ్మతులు చేసి ఇళ్లను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా అఖిలపక్షాల నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో భువనగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి 444,నిరు పేద ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇళ్ల కట్టించి పట్టాలిచ్చారన్నారు.అప్పటికే ఎన్నికల కోడ్ రావడంతో చిన్నచిన్న పనులు చేయాలకపోయమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 6నెలలు గడుస్తున్న స్థానిక ఎమ్మెల్యే డబుల్ బెడ్ రూం బాధితులను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.రెండు రోజుల కింద కోటి రూపాయలు నిధులు వార్డులలో కేటాయించి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రారంభం చేయకపోవడంలో ఆంతర్యం ఏంటని వారు ప్రశ్నించారు.ఇళ్లకు మరమ్మతులు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు దళిత ఐక్యవేదిక జిల్లా నాయకులు బట్టు రామచంద్రయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఆంబోతు కిరణ్,బీజేపీ భువనగిరి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మెన్ చింతల కిష్టయ్యసీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏషాల అశోక్, బలరాం, రచ్చ శ్రీనివాసరెడ్డి, మైనారిటీ నాయకులు రహీం, మాజీ మున్సిపల్ చైర్మెన్ పెంట నర్సింహ, పెంట నితీష్, నాగారం సూరజ్, సైదులు, సుభాష్ డబుల్ బెడ్రూం కమిటీ అధ్యక్షులు చేగూరి సుధాకర్, కొత్త సత్యం, శివశంకర్, ప్రవీణ్, మంజుల, శ్రీదేవి, జ్యోతి, సామల శ్రీనివాస్, గుర్రం పవన్, దావుద్, లబ్దిదారులు పాల్గొన్నారు.



ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

- కలెక్టర్ హనుమంతు కే జెండగే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ప్రజావాణిలో ప్రజలు అందించిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిచ్చి వేగంగా పరిష్కారం చేయాలని కలెక్టర్ హనుమంతు కే.జెండగే జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి 96 ఫిర్యాదులు, దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందులో రెవెన్యూ శాఖ 73, ఉపాధి కల్పన 3, ఏద్యాశాఖ 4, పంచాయతీ శాఖ 2, పౌర సరఫరాలు 2, గురుకుల పాఠశాల 2, అటవీ శాఖ 1, గ్రామీణాభివృద్ధి శాఖ 1, ల్యాండ్ రికార్డు 1, ఎంపీడీఓ 1, వైద్య శాఖ 1, మత్స్యశాఖ 1, విద్యుత్ శాఖ 1, మున్సిపాలిటీ 1, ఎస్సీ సంక్షేమం 1, మహిళా శిశు సంక్షేమం 1 ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు పి.బెన్షా లోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, కలెక్టరేట్ ఏఓ జగన్మోహన్ ప్రసాద్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ పార్థసారథి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



రక్తదానం ప్రాణదానంతో సమానం

- భువనగిరి ఏసీపీ రవికిరణ్‌రెడ్డి
- రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మెన్ లక్ష్మీనర్సింహారెడ్డి



నవతెలంగాణ-భువనగిరి

ఆపదలో ఉన్న వారి కోసం రక్తదానం చేయడం ప్రాణదానం చేయడం లాంటిదేనని భువనగిరి ఏసీపీ ఈ.రవికిరణ్‌రెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మెన్ డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. సోమవారం భువనగిరిలోని వివేరా హోటల్‌లో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ, రోటరీ క్లబ్ భువనగిరి సెంట్రల్, వివేరా హోటల్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రవికిరణ్‌రెడ్డి, లక్ష్మీనరసింహారెడ్డి మాట్లాడుతూ నేటి యువత రక్తదానం చేయడంలో ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రతిఒక్కరూ రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ముఖ్యంగా గుండె సంబంధిత వ్యాధులు రాకుండా జాగ్రత్త పడవచ్చునని చెప్పారు. కొత్త రక్తం ఉత్పత్తి కావడం వల్ల మనిషి మరింత ఆరోగ్యంగా ఉండే అవకాశాలు ఉన్నాయని వివరించారు.ఈ సందర్భంగా భువనగిరి, నార్కట్‌పల్లి, వివేరా హోటల్స్ వ్యవస్థాపకుడు, రెడ్ క్రాస్ డివిజన్ అధ్యక్షుడు సద్ది వెంకటరెడ్డి సారథ్యంలో ఈ రెండుహోటళ్ల సిబ్బంది 62 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వివేరా హోటల్స్ ఎండి సద్ది రాఘవేందర్‌రెడ్డి తన సతీమణి కావ్యరెడ్డితో కలిసి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా ఉపాధ్యక్షుడు దిడ్డి బాలాజీ,రాష్ట్ర కమిటీ సభ్యులు మహేందర్‌రెడ్డి, రోటరీ క్లబ్ భువనగిరి సెంట్రల్ అధ్యక్ష, కార్యదర్శులు పక్కీరు కొండల్‌రెడ్డి, హనీఫ్,రెడ్ క్రాస్ జిల్లా కమిటీ డైరెక్టర్లు,షేక్‌హమీద్‌పాషా, రాంబాయి,ప్రభాకర్‌రెడ్డి,జంపాల అంజయ్య రాజిరెడ్డి,చంద్రశేఖర్, రోటరీ క్లబ్ సభ్యులు జ్ఞాన ప్రకాష్‌రెడ్డి, యంపల్లె బుచ్చిరెడ్డి,ఎల్లంకి పురుషోత్తంరెడ్డి, ఎస్పీ ఉపేందర్‌రావు పాల్గొన్నారు.

వంటకార్మికులకు గౌరవ వేతనమివ్వాలని ధర్నా



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మధ్యాహ్న భోజన వంట కార్మికులకు రావాల్సిన పెండింగ్ మెస్ బిల్లులు, ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ మేనిఫెస్టోలో నెలకు రూ.10 వేలు గౌరవ వేతనం ఇస్తామని చెప్పిన హామీని వెంటనే అమలు చేసి కోడిగుడ్లు, వంటగ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేసి, నాణ్యమైన బియ్యాన్ని పాఠశాలలకు పంపించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం డి ఇమ్రాన్ ప్రభుత్వాన్ని కోరారు.సోమవారం మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి కలెక్టరేట్ కార్యాలయం ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.కలెక్టర్ హనుమంత్‌కె. జెండగేకు, జిల్లా విద్యాశాఖధికారి నారాయణరెడ్డిలకు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టో పెట్టినమధ్యాహ్న భోజన పథక కార్మికులకు నెలకు రూ.10 వేలు వేతనం ఇస్తామని దానిని వెంటనే అమలు చేయాలని, మధ్యాహ్నం భోజన పథకాన్ని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించరాదని, కార్మికులను తొలగించరాదన్నారు.ప్రమాద బీమా పథకం అమలు చేయాలని, వయస్సుపై బడిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలివ్వాలని, కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగుల గుర్తించాలని కోరారు.సంవత్సరానికి రెండు జతల యూనిఫాం ఇవ్వాలని, ఆదేవిధంగా స్లాబ్‌రేటు పెంచుతూ నిత్యావసర వస్తువులన్నింటిని కూడా సరఫరా చేస్తూ పిల్లలకు పౌష్టికాహారం కింద కోడిగుడ్లను కూడా సరఫరా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాగుల వసంత, ప్రధాన కార్యదర్శి ముంతాజ్‌భేగం, నాయకులు సంధ్య, నిర్మల, పద్మ, లక్ష్మీ, అనసూర్య, వాణి, అండాలు, కృష్ణవేణి, సుగుణ పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేయాలని మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి నియోజకవర్గంలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేసి, పెండింగ్‌లో ఉన్న వాటికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి సోమవారం రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి విన్నవించారు.భువనగిరి నియోజకవర్గంలోని సింగన్నగూడెం, హుస్నేనాబాద్, కొండమడుగు, బీబీనగర్, రేవణపల్లి, జిబ్లాక్‌పల్లి నందుగల అసంపూర్తిగా వున్న 641 డబుల్ బెడ్రూం ఇండ్లకు పెండిగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయుటకు 4.62కోట్ల నిదులను మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు.మంత్రి స్థానుకూలంగా స్పందించారని త్వరలో నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారన్నారు.





వికలాంగులకు రూ.6వేల పెన్షన్ వెంటనే విడుదల చేయాలి

- ఎన్‌పీఆర్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్

నవతెలంగాణ-రామన్నపేట

రాష్ట్రంలోని వికలాంగులందరికీ 6వేల రూపాయల పెన్షన్‌ను ఇవ్వాలని ఎన్‌పీఆర్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ ప్రభుత్వాన్ని కోదారు.సోమవారం మండలకేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో నాయకులు బల్గూరి అంజయ్య అధ్యక్షతన ఆ సంఘం మండలకమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై నెల 30, 31న నిర్వహించే వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా 3వ మహాసభలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వికలాంగులకు బ్యాక్‌లాగ్ పోస్టుల వెంటనే విడుదల చేయాలని కోరారు. వికలాంగుల సమస్యలు సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్నా ఫించన్ 6వేల రూపాయలు ఇస్తామన్న ప్రభుత్వం ఇప్పటికి కూడా అమలు చేయడం లేదన్నారు. వికలాంగులకు అన్ని రకాల పరికరాలు, సైకిల్ మోటార్లు ఎలాంటి షరతులు లేకుండా అందివ్వాలనీ కోరారు. వికలాంగులకు ఉపాధి హామీ పథకంలో కూలీ రేటు రోజుకు 600 కు పెంచి 200 రోజులు పని దినాలు కల్పించాలన్నారు.సదరం సర్టిఫికెట్ ఉన్న వికలాంగులకు పెన్షన్ అందని సుమారు 10 వేల మంది వారున్నారన్నారు.రాబోయే స్థానిక సంస్థలఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలన్నారు. వికలాంగుల సమస్యలపై రామన్నపేటలో జరగబోయే జిల్లా మహాసభల్లో చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల గౌరవ అధ్యక్షులు బొడ్డుపల్లి వెంకటేశం, మండల అధ్యక్ష, కార్యదర్శులు బల్గూరి అంజయ్య, గిరక లింగస్వామి, మంగ శ్రీను, భాషమల్ల యాదయ్య, తిరుమల్‌రెడ్డి, పున్న శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని చందుపట్ల మాజీ సర్పంచ్ చిన్నం శ్రీనివాస్ కోరారు. సోమవారం భువనగిరి మండలంలోని చందుపట్ల గ్రామంలో బీరప్ప దేవాలయం ఆవరణంలో సోమవారం చందుపట్ల కురుమ కులస్తుల ముఖ్యుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కష్టపడి సర్పంచ్ స్థాయి నుంచి ఈరోజు ఎమ్మెల్యే వరకు ఎదిగిన బీర్ల ఐలయ్యకి మంత్రి పదవి ఇవ్వాలని, బీసీల ముద్దుబిడ్డ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బీర్ల ఐలయ్యకి మంత్రి పదవి ఇవ్వాలని ఈ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశామన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద కురుమ సుబ్బులు బీరప్ప కురుమ సంఘం అధ్యక్షులు సుబ్బులు జాంగిర్, చిన్నం బీరప్ప కంకల ఐలయ్య, కంకాల సాయిలు, సుబ్బురు.పాండు బచ్చు శ్రీనివాస్, తోటకూర మల్లయ్య, చిన్నం ఆంజనేయులు, నరేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నీలా అర్జున్‌కు పలువురి ఘననివాళులు

నవతెలంగాణ-రాజపేట

లితెలంగాణ భవన నిర్మాణం కార్మిక సంఘం(ఐఎఫ్‌టీయూ)రాష్ట్ర నాయకులు నీల అర్జున్ ప్రమాదవశాత్తు మరణించగా సోమవారం మృతికి ఆ సంఘం అనుబంధం తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మాదంశెట్టి నాగేశ్వరరావు, జి.అనురాధ సంతాపం తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల సమస్యల కోసం జరిగిన ఆందోళనలు ఉద్యమాలు నీలా అర్జున్ ఎంతో చురుకైన పాత్రను పోషించారని తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం అమలు కోసం కృషి చేస్తూనే యాదాద్రి భువనగిరి జిల్లా ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి బాధ్యతలు నిర్వహించారన్నారు.

ఎంఈఎఫ్ జిల్లా ఇన్‌చార్జిగా ఇంజ మహేశ్‌మాదిగ

నవతెలంగాణ-రాజపేట

ఎంఈ ఎఫ్, (మాదిగ ఉద్యోగుల సమాఖ్య) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం సోమవారం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యవర్గ సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఎంఈఎఫ్, ఇన్చార్జిగా యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన ఇంజ మహేష్ మాదిగని తెలంగాణ రాష్ట్ర మాదిగ ఉద్యోగుల సమైక్య, రాష్ట్ర అధ్యక్షులు మచ్చ దేవేందర్ ప్రసాద్ మాదిగ ప్రకటించారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న మాదిగ, రాష్ట్ర ఎం ఈ ఎఫ్ నాయకులకు గట్టు మల్లయ్యమాదిగ,యాదాద్రి భువనగిరి జిల్లా ఎమ్మార్పీఎస్,ఎమ్మెస్పీ, ఎమ్మెస్ఎఫ్ నాయకులకు ఇంజ మహేష్ మాదిగ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



నాణ్యమైన విద్యను అందిస్తున్న మాతృశ్రీ హై స్కూల్

నవతెలంగాణ-బొమ్మలరామారం



బొమ్మలరామారం మండల పరిధిలోను మాతృశ్రీ హై స్కూల్ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ గత కొన్ని లుగా తన సత్తా చాటుతోంది. మండలంలోని అన్ని రంగంలో అభివృద్ధి చేస్తూ నర్సరీ టు పదవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో బోధనలకు అందిస్తున్నామని ప్రిన్సిపల్ శ్రీశైలం తెలిపారు. గ్రామీణ స్థాయిలో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యానందిస్తున్నామని తెలిపారు. మంచి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో బోధన అందిస్తూ విద్యార్థులపై ప్రత్యక్ష శ్రద్ధ తీసుకుంటున్నాం. విద్యతోపాటు విద్యార్థులకు సమాజంపై అవగాహన, విలువలతో కూడిన విద్య అందిస్తున్నామని వివరించారు. విద్యార్థులు శరీరకంగా దృఢంగా ఉండడానికి ఆటపాటలు కూడా నిర్వహిస్తూ క్రీడల్లోనూ వారిని ప్రోత్సహిస్తామని తెలిపారు.మెరుగైన విద్యార్థులను తయారు చేయడమే తమ లక్ష్యం అన్నారు.

జేబీఎం విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-చౌటుప్పల్





చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని జేబీఎం ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు బుధవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. ఎంఎల్ ప్రథమ సంవత్సరంలో దేశెట్ల చందన 490/500, మహంకాళి గణేశ్ 477, ఎంపీ హెచ్‌ఐబ్ల్యూలో మంద పారిజాత 475, పి.నక్షత్ర 473, ఎలక్ట్రికల్ విభాగంలో అరూరి పురుషోత్తం 433 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గాను ఎంఎల్ విభాగంలో బచ్చ యామిని 970, పందుల శ్రేయ 955, ఎంపీహెచ్ డబ్ల్యు విభాగంలో గోపనబోయిన నందిని 911, కొండ మానస 906 మార్కులతో ప్రభంజనం సృష్టించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ గంగాపురం జంగయ్యగౌడ్, కరస్పాండెంట్ నిర్మల, అధ్యాపకులు సన సుల్తానా, దినేశ్‌కుమార్, రంజిత్, మాధవి, షైద, స్వాతి అభినందించారు.

గ్రీన్ గ్రోవ్ విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-చౌటుప్పల్



పట్టణ కేంద్రంలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాల విద్యార్థులు మంగళవారం ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో ప్రభంజనం చాటారు.ఎం. అక్షర 10/10, బి. వైష్ణవి 10/10 జీపీఏ సాధించి ప్రతిభ కనబరిచారు. ఎ. సుశాంత్‌రెడ్డి, డి.ఆశ్రిత, పి.శ్రావణి, ఎ.కార్తీక్లలు 9.7 జీపీఏ సాధించారు. మరో 30 మంది విద్యార్థులు 9 జీపీఏ సాధించారు. 13 సంవత్సరాలుగా 100శాతం ఉత్తీర్ణత సాధిస్తూ గ్రీన్‌గ్రోవ్ విద్యాసంస్థలు ముందుకు దూసుకెళ్తున్నాయి.ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల చైర్‌పర్సన్ బండి వీణఅనిల్‌కుమార్‌రెడ్డి, డైరెక్టర్ ఎస్.లక్ష్మీ, ఉపాధ్యాయులు అభినందించారు.



శ్రీవైష్ణవి జూనియర్ కళాశాల ప్రభంజనం

నవతెలంగాణ-భువనగిరి

జిల్లాలో శ్రీవైష్ణవి జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితా లలో ప్రభంజనం సృష్టించారని కళాశాల ప్రిన్సిపాల్ మధిర మల్లేశం తెలిపారు. నవతెలంగాణ ప్రత్యేక సంచిక సందర్భంగా ఆయన మాట్లాడారు. విశాలమైన తరగతి గదులు అనుభవజ్ఞులైన అధ్యాప కులతో బోధన జరుగుతుందన్నారు. కార్పొరేట్ కళాశాల దీటుగా అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రత్యేకమైన దృష్టి సారించి నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు.

ఇంటర్ ఫలితాలలో ప్రభంజనం

ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఆమేషా బేగం 991/1000 మార్కులతో రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు, బైపీసీ విభాగంలో షిఫా అహ్మద్ 986 మార్కులు, సీఈసీ విభాగంలో సిహెచ్ నవ్యశ్రీ 968 మార్కులు, ఎంఈసీ విభాగంలో సిహెచ్ వరుణ్ చారి 878 మార్కులు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో ఎస్ సాయికృతి 466/470 మార్కులతో రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంకు, బైపీసీ విభాగంలో సీఈసీ మచ్చ భవ్యశ్రీ 436/440 మార్కులతో రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంకు సాధించారు.సుమయ్య 485/500 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించారన్నారు.ద్వితీయ సంవత్సరంలో 85 మంది విద్యార్థులు 900 లకు పైగా మర్కులు సాధించారన్నారు.ప్రథమ సంవత్సరమలో 90 మంది విద్యార్థులు 400 మార్కులకు పైగా సాధించారని తెలిపారు.

పది ఫలితాలలో నలంద విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-బొమ్మలరామారం




బొమ్మలరామారం మండలంలోని తూముకుంట గ్రామంలోని నలంద ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు.పాఠశాలను స్థాపించినప్పటి నుంచి రికార్డు స్థాయిలో ఫలితాలను సాధిస్తున్న నలంద విద్యార్థులు ఈ ఏడాది ఎస్ఎస్సీ ఫలితాలలోను తమ సత్తా చాటారు. పాఠశాలకు చెందిన పి.శ్రీసౌమ్య,వనం శైలజ 9.8 గ్రేడ్ పాయింట్లతో మండలం లో టాప్ ర్యాంకర్ నిలిచారు.మొత్తం 21మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందరూ అత్యుత్తమ మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించినది.వీరిని పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ రజితకీర్తి,భాస్కర్ గుప్తా, ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు.రానున్న రోజులలో మరింత శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు విద్యార్థులకు సూచించారు. తమ పిల్లలు అత్యుత్తమ ఫలితాలు సాధించడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

గాయత్రి బాలికల కళాశాలకు సునామి

నవతెలంగాణ-భువనగిరి

పట్టణంలోని శ్రీ గాయత్రి బాలకల జాబియరీ కళాశాలకు చెందిన విద్యార్థులు బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు ప్రతిభ కనబరిచి సునామి సృష్టించారు. రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో ఎం భావన 465, జి అంజలి 457, సాత్విక 449,ఆకాంక్ష 448, బైపీసీ విభాగంలో తేజశ్రీ 435, శర్వాణ్య 417, కామర్స్ విభాగంలో సిహెచ్ స్రవంతి 471, ప్రసన్న 467, నౌ సిం బేగం 466 బి అర్చన 465, ఎం సౌమ్య శ్రీ 458 మార్కులు స్పందించారు ద్వితీయ సంవత్సరం ఫలితాలలో, ఆర్ అనూష963, కే నవ్య 937 బైపిసి విభాగంలో పి ఉమా 977, బి పూజిత 973,హజార 972 సిసి విభాగంలో ఎం అఖిల 923 రేణుక 921 ఎస్ స్ఫూర్తి 918 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాలల కరస్పాండెంట్ సింగనబోయిన మల్లేశం అభినందించారు .

విజయాల సూచిక.. ప్రెసిడెన్సీ విద్యాసంస్థలు

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

భువనగిరి పట్టణ కేంద్రంలో ప్రెసిడెన్సీ గ్రూప్ ఆఫ్ హైస్కూల్ 28 సంవత్సరాలకు ముందు నుండి ప్రారంభించి అప్పటి నుండి ఇప్పటి వరకు ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తుని ఉజ్వలంగా తీర్చిదిద్దిందని విద్యాసంస్థల యాజమాన్యం పేర్కొంది. ఎంతో మంది ఇంజనీర్స్, డాక్టర్స్ ఇలా గొప్ప ప్రొఫెషనల్‌ని ఈ సమాజానికి అందిస్తున్నామని పేర్కొన్నారు. పోటీ ప్రపంచంలో కాంపిటేటివ్ పరీక్షలను ఎదుర్కునేవిధంగా విద్యని అందిస్తున్న ఏకైక విద్యాసంస్థ ప్రెసిడెన్సీ స్కూల్ అని తెలిపారు. నర్సరీ విద్యార్థులకు బోధించడానికి కథాలయ విధానంలో భోదిస్తున్నాం, ఈ విద్యావిధానంలో చిన్న పిల్లలకు కథల ద్వారా సబ్జెక్ట్స్‌ని బోధిస్తున్నామని, ప్రతి ఒక్క కాన్సెప్ట్‌ని ఆక్టివిటీస్ ద్వారా పిల్లలకు చాలా సులభంగా అర్థం అయ్యేలా మరియు వాళ్లకు నేర్చుకోవడానికి ఉత్సహం చూపించేలా తమ విద్యావిధానం ఉన్నదని పేర్కొన్నారు. ప్రకృతిలో లభ్యమయ్యే ప్రతి వస్తువుని పుస్తకాలలోని విషయాలని విశదీకరించడానికి ఉపయోగిస్తామని, ప్రతి విద్యార్థిని ప్రతి ఆక్టివిటీలో పాల్గొనేవిధంగా ప్రోత్సహిస్తామన్నారు. ఎలాంటి పరిస్థితిలో అయినా వాళ్ళని వాళ్ళు రక్షించుకోవడానికి కరాటే లాంటి డిఫెన్స్ టెక్నిక్స్‌ని, పిల్లలకు రిలాక్సేషన్ కోసం డాన్స్, అన్ని రకాల స్పోర్ట్స్ నేర్పించడానికి తమ పీఈటి టీచర్స్ బాగా ట్రైనింగ్ ఇస్తారని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థిని చదువు తో పాటు ఆటాపాటలతో ఉత్సాహంగా ఉండడానికి కావాల్సిన అన్ని రకాల ఆక్టివిటీస్ మా ప్రెసిడెన్సీ స్కూల్స్ లో ఉంటాయి. 2019 నుండి పదవ తరగతి ఫలితాలలో ప్రెసిడెన్సీ స్కూల్స్ విద్యార్థులు మాత్రమే జిల్లాలో మొదటి స్థానంలో ఉంటున్నారన్నారు. దూర ప్రాంతాలనుండి వచ్చే విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించడానికి తమ స్కూల్స్‌లో 17 బస్సులు ఉన్నాయని, ప్రెసిడెన్సీ స్కూల్స్ ప్రత్యేకత నేషనల్ లెవెల్ పోటీ పరీక్షలకు అర్హులైన ప్రతి విద్యార్థిని వాళ్ళ నైపుణ్యం మెరుగు పెట్టె విధంగా ప్రత్యేక ఫౌండేషన్ స్కూల్‌ని ఎస్టాబ్లిష్ చేసినట్టు తెలిపారు. ప్రముఖ విద్యావేత్తలు కిండర్ గార్డెన్ క్రియేటర్, ఎన్నో ఇంటర్నేషనల్ స్కూల్స్ టీచర్స్‌కి ట్రైనర్, మరియు ఎన్నో బుక్స్ వ్రాసిన అంజలి గుప్తా ఇంటర్నేషనల్ స్టోరీ టెల్లర్ గీత రామానుజం, ఇలా గొప్ప విద్యావేత్తలు తమ ప్రెసిడెన్సీ స్కూల్స్ టీచర్స్‌కి ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ కండక్ట్ చేస్తారని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం తమ విద్యార్థులు 30 నుండి 40 శాతం కొత్తగా జాయిన్ అవుతున్నారని. ఒక స్కూల్ నుండి 8 స్కూల్స్ వరకు డెవలప్ చేసామని భువనగిరి, యాదగిరిగుట్ట, ముత్తిరెడ్డిగూడెం, జగదేపూర్, సూర్యాపేట ప్రాంతాలలోకి తమ విద్యాసంస్థలను విస్తరింప చేశామని తెలిపారు. ఇటీవల కాలంలో పదవ తరగతి ఫలితాల్లో భువనగిరి పట్టణంలోని ప్రెసిడెంట్ విద్యాసంస్థల్లో ఇద్దరికీ 10/10 గ్రేడ్లు పొందారని. విద్యార్థులకు బోధనపై ఆసక్తి కలిగే విధంగా బోధన ప్రణాళికలను రూపొందించుకొని విద్యార్థులను అభివృద్ధి పరుస్తున్నామని తెలిపారు.



గ్రీన్‌గ్రోవ్ విద్యార్థులను అభినందించిన కలెక్టర్, డీఈఓ

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని గ్రీన్‌గ్రోవ్ విద్యార్థినులు బి.వైష్ణవి, ఎం. అక్షరలు 2024 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో 10/10 జీపీఏ సాధించి మండలస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచారు. భువనగిరిలో రెడ్ క్రాస్ సొసైటీ వారు గురువారం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో 10/10 జీపీఏ సాధించి ప్రతిభ కనబర్చిన వైష్ణవి, అక్షరలను జిల్లా కలెక్టర్ హనుమంతు కె. జెండగే, జిల్లా విద్యాధికారి నారాయణరెడ్డి సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేసి, విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్‌పర్సన్ బండి వీణఅనిల్ కుమారెడ్డి మాట్లాడారు. తమ పాఠశాలలో 2024 పదో తరగతి బ్యాచ్ వైష్ణవి, అక్షరలు 10/10 జీపీఏ సాధించి ప్రతిభ కనబర్చినందుకు ఆనందం వ్యక్తంచేశారు. ఐఐటీ ఫౌండేషన్ కోర్సులో విద్యార్థులు ప్రతిభ కనబర్చుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎస్.లక్ష్మీ పాల్గొన్నారు.

పిల్లలు చదువుతో పాటు ఆటపాటల్లో ముందుండాలి

- మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్



పిల్లలు చదువుతో పాటు ఆటపాటల్లో ముందుండాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు తెలిపారు. సోమవారం మున్సిపల్ కేంద్రంలోని చందన పాఠశాలలో సమ్మర్ క్యాంపు దిగ్విజయంగా పూర్తిచేసిన సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ క్రీడల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు చైర్మెన్ రాజు సర్టిఫికెట్లు పంపిణీచేశారు. విద్యార్థులకు నత్య ప్రదర్శన, క్రాఫ్ట్ కు సంబంధించిన వస్తువులు తయారుచేయడం, ఆటపాటలు ఆడిపాడారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. చదువుతోపాటు అన్ని రంగాల్లో ప్రతిభ కనబర్చాలని తెలిపారు.పాఠశాల ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి మాట్లాడుతూ తరుచుగా చేసే పనుల కన్నా అరుదుగా నిర్వహించే శిక్షణా కార్యక్రమంలో పాల్గొనడం వల్ల విద్యార్థుల్లో సమయపాలన, తెలియని విషయాలమీద అవగాహన పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తాడూరి శిరీషపరమేశ్, పాఠశాల డైరెక్టర్ అవ్వారు గోవర్ధన్, డ్యాన్స్ మాస్టర్ అశ్విని, ఉపాధ్యాయులు స్వప్న, నర్మద, రేణుక, పద్మ, అర్చన, జగదీశ్వరి, స్వప్న కవిత పాల్గొన్నారు.

పేదవారికి అందుబాటులో విద్య నందిస్తున్న శ్రీనివాస రామానుజన్ స్కూల్

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గణిత మేధావి అయిన శ్రీనివాస రామానుజన్‌ని ఆదర్శంగా తీసుకొని గణితం, సైన్స్ సబ్జెక్టులలో పునాదులు లేని భువనగిరి చుట్టుపక్కల గ్రామీణ ప్రాంత విద్యార్థులకి గట్టి పునాదులు వేసి వారి అభివృద్ధి కి చేయూతనిచ్చి వారి తల్లిదండ్రులు కన్న కళలని నిజం చేయాలనే ఉన్నత లక్ష్యంతో నెలకొల్పబడిన మా పాఠశాల శ్రీనివాస రామానుజన్ హైస్కూల్ నెలకొల్పిన మొదటి సంవత్సరం నుంచే విద్యార్థులలో దాగి ఉన్నటువంటి నైపుణ్యాన్ని వెలికి తీసే ప్రయత్నంలో భాగంగా ప్రతి సంవత్సరం రామానుజన్ పుట్టినరోజున జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని సైన్స్ ఫెయిర్ మ్యాథ్స్ ఫెయిర్ నిర్వహించడం జరుగుతుంది. విద్యార్థులకు ఆత్మ రక్షణ కోసం కరాటే కుంఫు లాంటి శిక్షణ కార్యక్రమాలను కూడా పాఠశాల యాజమాన్యం నిర్వహిస్తుంది. మా ఎస్ఆర్ విద్యార్థులు వివిధ రకాలైనటువంటి ప్రతిభ పరీక్షలలో రాష్ట్ర స్థాయి ఉత్తమ ప్రతిభ కనబరచడం జరిగింది. మా పాఠశాలలో చదివే విద్యార్థులకు అన్ని రకాల విశాలమైన క్రీడామైదానం, స్విమ్మింగ్ పూల్ త్రాగడానికి ఫిల్టర్ వాటర్, కంప్యూటర్ ల్యాబ్ సైన్స్ ల్యాబ్ మాథ్స్ ల్యాబ్, విశాలమైన లైబ్రరీ వంటి వసతులు కల్పించాలని ఇటువంటి ఉన్నత లక్ష్యంతో త్వరలో రెండు ఎకరాల విస్తీర్ణంలో అన్ని హంగులతో విశాల పైన క్రీడా మైదానంతో నూతన భవనాన్ని ప్రారంభించబోతున్నాం. సుశిక్షులైనటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల సహకారంతో ఉత్తమ విద్యను అతి తక్కువ ఫీజులతో బోనగిరి ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలనేటువంటి గొప్ప లక్ష్యంతో నెలకొల్పబడినటువంటి మా పాఠశాలలో అన్ని విధాలుగా ఆదరించి విద్యార్థుల ప్రగతికి తోడ్పాటు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మీ శ్రీనివాస రామానుజన్ స్కూల్ యాజమాన్యం కోరుకుంటున్నట్లు ప్రిన్సిపల్ శ్రీరాములు తెలిపారు.

అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న ఇండియా మిషన్

నవతెలంగాణ-భువనగిరి అర్బన్



భువనగిరి పట్టణ కేంద్రంలో 35 ఏండ్ల క్రితం స్థాపించబడి నేటికీ విద్యాసుగంధాలు వెదజల్లుతూ వేల మంది విద్యార్థులను తీర్చిదిద్దుతున్న అత్యుత్తమ విద్యాసంస్థ ఇండియా మిషన్ హై స్కూల్ 5 ఎకరాల సువిశాల ప్రాంగణంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో పట్టణ నడిబొడ్డున స్థాపించబడి ఉన్నత విద్య ప్రమాణాలతో కార్పొరేట్ పాఠశాల స్థాయికి దీటుగా సేవలందిస్తోంది. నేటి వరకు విద్యార్థులు వారి యొక్క ఉన్నత ధ్యేయంగా అన్ని వర్గాల వారికి ముఖ్యంగా పేద, మధ్యతరగతి వారికి అందుబాటులో ఉండే విధంగా అతి తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్యనందిస్తూ విద్యా కుసుమాలు వెల్లివిరుస్తుంది. అంకితభావం అర్హత కలిగిన ఉపాధ్యాయులచే విశాలమైన వాతావరణంలో నడపబడుతున్న సంస్థ పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు వందలాదిమంది డాక్టర్స్ ఇంజనీర్లుగా దేశ, విదేశాలలో తమ ప్రతిభను చాటుతున్నారు. మారుతున్న విద్యా ప్రమాణాలకు అనుగుణంగా డిజిటల్ తరగతులు నిర్వహిస్తూ వారంతపు కార్యక్రమాలు క్విజ్, డిబేట్, సాంస్కృతిక కార్యక్రమాలు స్పోర్ట్స్ నిర్వహిస్తూ క్రీడలలో కూడా విద్యార్థులు రాష్ట్ర ,జాతీయ స్థాయిలలో పథకాలు సాధించే విధంగా ప్రోత్సాహకాలు అందించడం జరిగింది.

ఒక వైపు చదువు.... మరోవైపు శిక్షణ

- ఆర్మీ, నేవి, ఎయిర్ ఫోర్స్, శిక్షణలో రాణిస్తున్న విద్యార్థులు
- మండలంలో ప్రభుత్వ సంస్థలు
- పోటీగా హైదరాబాద్ డిఫెన్స్ అకాడమీ,యువ డిఫెన్స్ అకాడమీలు

నవతెలంగాణ-బొమ్మలరామారం



యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని రంగాపూర్, యావపూర్ గ్రామాల పరిధిలోని యువ డిఫెన్స్ అకాడమీ,హైదరాబాద్ డిఫెన్స్ అకాడమీ, కళాశాలలో ఆర్మీ నేవీ,ఎయిర్ ఫోర్స్‌కు సంబంధించిన పోటీ పరీక్షల్లో రాణించడానికి ఇంటర్మీడియట్ స్థాయి నుండి ప్రత్యక్ష శిక్షణ ఇస్తున్నారు. ఉదయం 5 గంటల నుండే విద్యార్థుల దినచర్య ప్రారంభమవుతుంది. వ్యాయామం, శరీరదారుడియా, క్రీడల్లో డిఫెన్స్ లో రాణించడానికి ప్రత్యక్ష తరగతులను బోధిస్తున్నారు. రన్నింగ్, జావలిన్ త్రో, డిస్కస్‌త్రో, లాంగ్ జంప్, హాయ్ జంప్‌తో పాటు కబడ్డీ, వాలీబాల్ ఇతర క్రీడల్లో ఈ కళాశాలలో శిక్షణ ఇస్తున్నారు. ఆ యొక్క శిక్షణ లో విద్యార్థులు రాణించడానికి ప్రత్యక్షమైన బలవర్ధకమైన ఆహారాన్ని అందిస్తున్నారు. ఈ కళాశాలలో చేరడానికి తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుండి విద్యార్థులు ఇప్పటికే వస్తున్నారు. ఇందులో చదివిన విద్యార్థులు పోలీస్, ఆర్మీ ,నేవీ, ఎయిర్ ఫోర్స్ ఇతర ప్రభుత్వ సంస్థల్లో పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి వాటిలో పెద్ద ఎత్తున చేరుతున్నారు.

నేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యుల సమావేశం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో మంగళవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మొగలగాని మల్లేశం మండల కేంద్రంలో సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సభ్యులు రైతులు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో రైతు సమస్యలు చర్చిస్తామని చెప్పారు.

సమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-చండూరు



మున్సిపాలిటీలో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ బీజేపీ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో రోడ్ల సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. వర్షం వచ్చిందంటే చాలు రోడ్లు చెరువులను తలపిస్తున్నాయన్నారు. వీధి కుక్కలు బెడద ఎక్కువగా ఉందన్నారు. వెంటనే సమస్యలను పరిష్కించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో కోమటి వీరేశం, బోడ ఆంజనేయులు, భూతరాజు శ్రీహరి, దుస్స గణేష్, తదితరులు ఉన్నారు.

27న కొబ్బరికాయల వేలంపాట

నవతెలంగాణ- చిట్యాల టౌన్

మండలంలోని వెలిమినేడు శివారులో గల ఆంజనేయ స్వామి దేవస్థానంలో కొబ్బరికాయలు, పూజా సామగ్రి ,లడ్డు ,పులిహోర ,అమ్ముకొనుటకు ఈనెల 27వ తేదీన గురువారం ఉదయం 12 గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహిస్తామని దేవస్థానం మేనేజర్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

ప్రజావాణి కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-దేవరకొండ



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ శ్రీరాములు కోరారు. స్థానిక ఎంపీడీవో కార్యా లయంలో సోమవారం ప్రారంభమైన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజావాణిలో దేవరకొండ మండలం నుంచి 72 దరఖాస్తులు స్వీకరించారు .వీటిలో రెవెన్యూ కు సంబంధించిన 18 దరఖాస్తులు, మండల పరిషత్ కు సంబంధించిన దరఖాస్తులు 51, విద్యాశాఖ, విద్యుత్తు ,వ్యవసాయ సమస్యలపై ఒక్కొక్క దరఖాస్తు చొప్పున మొత్తం 72 దరఖాస్తులు వచ్చినట్లు మండలం స్పెషల్ ఆఫీసర్ ఇందిరా తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో తహసిల్దార్ సంతోష్ కిరణ్, ఎంపీడీవో సుదర్శన్ రెడ్డి ,మండల పంచాయతీ అధికారి నీలిమ, ఎంఈఓ మాత్యానాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలో 14..

దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 14 దరఖాస్తులు వచ్చినట్లు కమిషనర్ భాస్కర్ రెడ్డి తెలిపారు. చందంపేట మండలంలో మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో 289 దరఖాస్తులు, నేరేడు గో ము మండలంలో 157 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు.

పింఛన్ ఇప్పించండి మహాప్రభో



నవతెలంగాణ-చండూరు

మున్సిపల్ కేంద్రానికి చెందిన ఏలే వజ్రమ్మ తన భర్త చనిపోయి రెండేండ్లు అయ్యిందని, తన భర్త పెన్షన్ కట్ చేసి తన పేరు మీద మార్చాలని పింఛన్ కోసం దరఖాస్తు చేసినప్పటికీ నేటికీ పింఛన్ రాకపోవడంతో సోమవారం ఆమె ప్రజావాణి కార్యక్రమానికి వచ్చింది. ఆమె కిలోమీటర్ దూరం నుండి నడుచుకుంటూ వచ్చింది. దీంతో అలిసిపోయి ఆఫీస్ మెట్ల పైన కూర్చుంది. కనబడ్డా వాళ్ళ నుండి నాకు పెన్షన్ రావడం లేదు అంటూ పెన్షన్ ఇప్పియాలని పలువురిని మొరపెట్టుకుంది. అనంతరం కొంతమంది రాజకీయ నాయకులు సహాయంతో ప్రజావాణి కార్యక్రమానికి వెళ్లి అధికారులతో సమస్యను ఆమె మున్సిపల్ కమిషనర్ మణి కారన్ కు వివరించారు. వెంటనే కమిషనర్ ఆమెఫైల్‌ను పరిశీలించి ఆమెకు పెన్షన్ వచ్చేలా చేస్తానని హామీ ఇచ్చారు.

ప్రజావాణిలో దరఖాస్తులు వెల్లువ



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి దరఖాస్తులు వెల్లువలా వచ్చాయి. ఈ సందర్భంగా మొత్తం 51 దరఖాస్తులు రాగా అందులో 23 దరఖాస్తులు రెవెన్యూకు 26 దరఖాస్తులు ఎంపీడీవోకు ఒక దరఖాస్తు ఐసిడిఎస్‌కు వచ్చినవి ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి ద్వారక ఆధ్వర్యంలో దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు దరఖాస్తులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.రామ్ రెడ్డి, తాసిల్దార్ అనురాధ, ఎంపీ ఓ సీజే నరసింహారావు, డాక్టర్ అనురాధ, పంచాయతీ కార్యదర్శులు జూనియర్, అసిస్టెంట్ గంగిడి వినోద్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై వినతులు

- 10 గుంటల భూమిని కేటాయించాలి
- రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలి
- మాదిగ బావి నీలకుంట కబ్జా కోరలనుంచి కాపాడండి
- మొదటిరోజు 38 వినతులు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ నిర్ణయంతో మండల స్థాయిలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించేందుకు చేపట్టిన కార్యక్రమానికి ప్రజా సమస్యలపై వినతులు వ్యక్తిగత సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలో 38 మంది తమ వినతి పత్రలను సమర్పించారు. ఉదయం 10:30 కు మొదలైన ప్రజావాణి కార్యక్రమం రెండున్నర గంటల వరకు సందడిగా సాగింది. ప్రజావాణి కార్యక్రమానికి మండల స్థాయి అధికారులతో పాటు మండలంలోని 29 మంది పంచాయతీ కార్యదర్శులు ఇతర శాఖల అధికారులు ఒకే చోట ఉండడంతో సందడిగా మారింది.వ్యక్తిగత సమస్యలతో పాటు సమాజ హితం కోరుతూ ప్రజా సమస్యని పరిష్కరించండి భూమి కబ్జాలను ఆపండి చెరువు కబ్జాలను ఆపి విధ్వంసం కాకుండా చూడాలని మండల కేంద్రంలో నిర్మితమవుతున్న ఆర్ అండ్ బి రహదారిని సత్వరమే పూర్తి చేయాలని దరఖాస్తులు వచ్చాయి.

481 సర్వే నెంబర్ లో 10 గుంటల భూమిని కేటాయించాలి

మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య..

నార్కట్‌పల్లి మేజర్ గ్రామపం చాయతీ పరిధిలో గల 481 సర్వే నెంబర్ లో గతంలో ఉన్న డంపింగ్ యార్డ్ ను విధ్వంసం చేసి ఆ స్థలాన్ని రియాల్టర్లు కబ్జా చేసి చెరువులో రోడ్డు వేశారని, గ్రామపంచాయతీ కేటాయించిన 10 గుంటల భూమిని తిరిగి అప్పజెప్పాలని కబ్జా చేసిన రియల్ ఎస్టేట్ యజమానులపై చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో అర్జీ సమర్పించారు.

రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలి..

మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఆర్ అండ్ బి రహదారిని త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ మండల కేంద్రానికి చెందిన ఎండి యాసిన్ ఖాన్, మంజుల, ఎండి సమాద్, లతోపాటు మరో ఇద్దరు అర్జీదారులు తమ గోడును విన్నవించుకున్నారు. ఏడాదిగా రోడ్డు విస్తరణ పనులు నత్తకు నడక నేర్పిన విధంగా చేస్తూ పట్టణంలో విధ్వంసం సృష్టించారని విన్నవించుకున్నారు వెంటనే రహదారి నిర్మాణ పనులు పూర్తి చేసి నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని వినతులు అందజేశారు.

మాదిగ బావి నీలకుంట కబ్జా

అక్కనపల్లి గ్రామస్తుల ఆవేదన...

మండల పరిధిలోని అక్కనపెల్లి గ్రామ రెవిన్యూ శివారులోని మాదిగ బావి నీలకుంట కబ్జా కు గురు అయిందని కొంతమంది భూ బకాసురులు కుంటను కబ్జా చేసి చెరువు ను తమ అవసరాలకు అనుగుణంగా మార్చుకున్నారని వినతి పత్రాన్ని సమర్పించారు. వెంటనే కుంట కబ్జాను సంబంధిత అధికారులు స్పందించి కాపాడాలని కోరారు .మాదిగ బావి కుంట యొక్క పూర్తి విస్తీర్ణాన్ని మండల సర్వేయర్ ద్వారా సర్వే చేయించి హద్దు రాళ్ళు ఏర్పాటు చేసి దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో 29 మంది పంచాయితీ కార్యదర్శులు, వ్యవసాయ శాఖ అధికారి ఏఈవోలు, పశు వైద్య శాఖ అధికారులు, ఆర్ అండ్ బి, వైద్యాధికారులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, పంచాయతీ రాజ్ అధికారులు, బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి మండల ప్రత్యేక అధికారి రమేష్ తో పాటు తహసిల్దార్ ఎల్ వెంకటేశ్వరవు, ఎంపీడీవో ఉమేష్, ఎం పి ఓ సుధాకర్, ఎంఈఓ కుకుట్ల నరసింహ, లతోపాటు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సేకరించిన భూములను ఇండ్ల స్థలాలకు కేటాయించాలి

- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున



నవతెలంగాణ-నల్లగొండ

నల్లగొండ మండలంలో ప్రభుత్వంఇండ్ల స్థలాల కోసంభూములు కొనుగోలు చేసిందని నేటికి పంపిణీకి నోచుకోలేదని వెంటనే అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించి ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. సోమవారం నల్లగొండ మండల గ్రీవెన్స్ డేలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా స్పెషల్ ఆఫీసర్లను కేటాయించి మండల స్థాయిలో గ్రీవెన్స్ డేలు నిర్వహించడం మంచి పరిణామమన్నారు. పేదల నుండి వచ్చిన దరఖాస్తులను పరిష్కారానికి నోచుకునే విధంగా ప్రయత్నం చేయాలన్నారు. నల్లగొండ మండలంలో అప్పాజీపేట దోమలపల్లి అన్నారెడ్డి గూడెం రసూల్ పురం అన్నపర్తి జీకే అన్నారం ముశంపల్లి గ్రామాలతోపాటు ప్రభుత్వ భూములు ఉన్న అన్ని గ్రామాలలో పేదలకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలని కోరారు. నల్లగొండ మండలం పెద్ద సూరారం పరిధిలో 540 సర్వే నెంబర్లు రెండు ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని అన్యాక్రాంతం కాకముందే పెద్ద సూరారం రామారం చందనపల్లి గ్రామాల ఇండ్లు లేని నిరుపేదలకు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ దొండ కృష్ణారెడ్డి, కొండ వెంకన్న, బోల్లు రవీందర్, మల్లె బోయిన రామలింగయ్య ,కట్ట అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి కార్యక్రమం

నవతెలంగాణ-శాలిగౌరారం

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు మండలంలోని వివిధ గ్రామాల నుండి 44 దరఖాస్తులు రావడం జరిగిందని మండల ప్రత్యేక అధికారి ఏడీఏ రామారావు నాయక్ తెలిపారు. ఇదేవిధంగా ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని ప్రజల యొక్క సమస్యలు జిల్లా కేంద్రానికి వెళ్లకుండా ఎక్కడ పరిష్కారంకోసం దరఖాస్తు చేసుకుంటే 15 రోజులలో సమస్యలను మండలాధికారులు పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అన్వర్ హుస్సేన్, ఎంపీడీవో రేకల లక్ష్మయ్య, మండల వైద్యాధికారి సూర్య శిల్ప,ఎంపీఓ పద్మ , ఏపిఎం జానకి, విద్యుత్ ఏ ఈ శ్రీధర్,వెటర్నరీ డాక్టర్.శరణ్య అంగన్వాడి సూపర్వైజర్లు జ్యోతి, భవాని తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



మధ్యాహ్న భోజనం పథకం కార్మికులకు పెండింగ్లో ఉన్న బిల్లులు, గౌరవ వేతనం, గుడ్ల బిల్లులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కార్మికుల సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చే గౌరవ వేతనం, విద్యార్థులకు ఇచ్చే మెనూ చార్జీలు, నెలల తరబడి రాకపోవడంతో కార్మికులు అప్పులు చేసి ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి వంట చేసి పెడుతున్నారని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు అవసరమైయినా గ్యాస్ ను పూర్తిసబ్సిడీ కి ఇవ్వాలని, కార్మికులకు రూ. 10వేల వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కందికట్ల వసంత, వంటేపాక సైదమ్మ, నేలపట్ల నరసమ్మ, పామోజు అంతమ్మ, దోసపాటి మంగమ్మ, ఎల్లమల సైదమ్మ, కమ్మలపల్లి వీరమ్మ, అబ్బగోని నాగలక్ష్మి, జటంగి నాగమ్మ, జిల్లా సువర్ణ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

పాల సంఘం చైర్మెన్‌గా కన్నం సత్తయ్య

నవతెలంగాణ-శాలిగౌరారం

శాలిగౌరారం మండలం ఇటుకులపహాడ్ గ్రామ పాల ఉత్పత్తి దారుల సంఘం చైర్మెన్‌గా కాంగ్రెస్ పార్టీ కి చెందిన కన్నం సత్తయ్య ఎన్నికయ్యారు. డైరెక్టర్లు గా కాంగ్రెస్ పార్టీకి చెందిన గైగుల్ల సంతోష్, మర్యాద వెంకన్న గెలుపొందారు.ఎన్నికల అధికారి గా చివుట మల్లయ్య వ్యవహరించారు.ఈ సందర్భంగా ఎన్నికైన వారిని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాంచాని నాగరాజు, నాయకులు గైగుల్ల అవిలయ్య కాంగ్రెస్ నాయకులు సన్మానించారు.

కేవీపీఎస్ సామాజిక శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కట్టంగూర్

ఈ నెల 26,27వ తేదీల్లో నల్లగొండ పట్టణంలోని ఎంవీఎన్ భవనంలో నిర్వహించనున్న కేవీపీఎస్ జిల్లాస్థాయి సామాజిక శిక్షణా తరగలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వంటిపాక కృష్ణ జిల్లా కమిటీ సభ్యులు చిలుముల రామస్వామి కోరారు. సోమవారం మండలకేంద్రంలో కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్ట సాధన కోసం, రాష్ట్రంలో 102 సామాజిక ప్రజా సంఘాలను ఐక్యం చేసి విశాల ఐక్యత ఉద్యమాలు నిర్వహించి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని సాధించిందని చెప్పారు. ఈ శిక్షణ తరగతులకు జిల్లా నలుమూలల నుండి ఎంపిక చేయబడిన ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆది మల్ల సుధీర్ రవీంద్ర చారి కృష్ణ దీపక్ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : ఈనెల 26 27 నల్గొండ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌కి ఎదురుగా విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే కెవిపిఎస్ జిల్లా సామాజిక ఉద్యమ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు బొట్టు శివ కమార్ కోరారు. సోమవారం మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో శిక్షణాతరగతుల కరపత్రాలను విడుదల చేసి ఆయన మాట్లాడుతూ దళిత గిరిజన సమస్యలపై సమగ్రంగా చర్చించుటకు రెండు రోజులపాటు జిల్లా వ్యాప్తంగా 200 మంది కెవిపిఎస్ కార్యకర్తలు హాజరవుతారని తెలిపారు. విజ్ఞాన తరగతుల వలన భవిష్యత్తులో తీసుకోవలసిన ఉద్యమాలు పోరాటాలు సంక్షేమంపై దృష్టి పెట్టడానికి కార్యాచరణా రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, సింగపంగ దినేష్, యాదయ్య, నరసింహ, శ్రీను, యాదయ్య, మహేందర్, అచ్చాలు, తదితరులు పాల్గొన్నారు



కట్టంగూర్..

చిట్యాలటౌన్ : నల్లగొండలో ఈ నెల 26, 27 తేదీల్లో నిర్వహించనున్న కేవీపీఎస్ జిల్లా స్థాయి సామాజిక, రాజకీయ శిక్షణా తరగతులు జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు బొడ్డు బాబురావు కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఆ సంఘం ఆధ్వర్యంలో శిక్షణా తరగతుల కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండలోని ఎంవీఎన్ ట్రస్ట్ భవన్‌లో నిర్వహించే ఈ శిక్షణా తరగతులను సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ ప్రారంభం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల నాయకులు జిట్ట స్వామి, ఎల్లేష్ ,బరాల యాదగిరి, వెంకన్న ,చింత సురేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : ఈ నెల 26,27 తేదీల్లో నల్గొండలోని ఎంవీఎన్‌ట్రస్ట్ భవనంలో నిర్వహించే కేవీపీఎస్ జిల్లా సామాజిక శిక్షణా తరగతులకు ఉమ్మడి పీఏపల్లి మండలంలోని దళిత విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పెరిక విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం అంగడి పేట ఎక్స్ రోడ్డు వద్ద కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మద్దిమడుగు నెలసన్, గండు సైదులు, గండు వెంకటయ్య, కుర్ర లక్ష్మయ్య, గండు కళ్యాణి,అనిత, అభిలాష, ఎర్ర అంజి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు బిక్షమయ్య మృతి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు ఎడవల్లి బిక్షమయ్య అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆయన మృతదేహాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు ఈ సందర్భంగా ఆ పార్టీ పట్టణ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బిక్షమయ్య మామిడాల గ్రామానికి వార్డు సభ్యులుగా పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిగా ఉండి నిరుపేదల సమస్యలపై కూలి పోరాటాలు దొరలకు వ్యతిరేకంగా ముందుండి పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. నకిరేకల్ పట్టణఆఫీస్ కార్యదర్శిగా పనిచేస్తూ ప్రజలకు అనేక సేవలు అందించిన భిక్షమయ్య మరణం పార్టీకి తీరనిలోటన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం పార్టీనాయకులు సాకుంట్ల నర్సింహ్మా ,వంటెపాక క్రిష్ణ ,లక్ష్మీనర్సు, అక్కెనపల్లి సైదులు, జమదగ్ని, అక్కెనపల్లి వెంకన్న, యెడవెల్లి సైదులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో ఎడవల్లి బిక్షమయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

నివాళులర్పించిన దైద రవీందర్



ఎడవెల్లి బిక్షమయ్య మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

సింగిల్ బెడ్‌రూమ్ ఇండ్లను కేటాయించాలని వినతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోనే వివిధ ప్రయివేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న అర్హులైన ఉపాధ్యాయులందరికీ స్థానిక రామస్వామి గట్టువద్ద నిర్మించిన సింగల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌కు ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గొట్టే నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం సమర్పించారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ చాలీచాలని అతి తక్కువ వేతనాలతో పట్టణంలోని ప్రైవేట్ స్కూళ్లలో 350 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారన్నారు. వారిని ఆదుకోవాలని కోరారు. ఈ విషయంపై గతంలోనే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఆయన వెంటనే స్పందించి పట్టణంలోని రామస్వామి గట్టు వద్ద నిర్మాణంలో ఉన్న ఇళ్లలో ప్రైవేటు టీచర్లకు కూడా కేటాయిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రయివేట్ టీచర్ల నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ నియోజకవర్గం ప్రచార కార్యదర్శి సిహెచ్ శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

శ్రీవైష్ణవ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలకు ఆహ్వానం

నవతెలంగాణ-కోదాడరూరల్

తెలంగాణ రాష్ట్రం శ్రీవైష్ణవ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏటా ఇస్తున్నట్లుగానే 2024 మార్చి, ఏప్రిల్ నెలల్లో జరిగిన పదవ తరగతిలో ఇంటర్ పరీక్షల ఫలితాలలో అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థుల ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లాశాఖ అధ్యక్షులు మరింగంటి వరదా చార్యులు, ప్రధాన కార్యదర్శి చించా పట్టణం రజనీకాంత్ ఆచార్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు గాను విద్యార్థులు తమ పేరు, తండ్రిపేరు, చిరునామా, తాను పరీక్ష లో సాధించిన మార్కుల మెమో ,జత చేయాలన్నారు. వివరాలకు శ్రీ వైష్ణవ సేవా సంఘం అధ్యక్షుడు చించాపట్టణం రజనీకాంత్ ఆచార్య 9291346971 సంప్రదించాలి అని కోరారు. ఈ నెల 30లోగా స్వయంగా కానీ తపాలా ద్వారా గాని హైదరాబాద్ రాష్ట్ర అధ్యక్షుడు, శ్రీవైష్ణవ సేవా సంఘం, తెలంగాణ శ్రీవైష్ణవ సదనం, రోడ్ నెం. 5, చంద్రపురికాలని, ఎల్బినగర్, హైదరాబాద్, 500074 చిరునామాకు పంపించాలని కోరారు.

వడపర్తి గ్రామంలో ఆరోగ్యఉపకేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణానికి సోమవారం జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ 15 ఆర్థిక సంఘం నిధుల నుంచి సుమారు 20 లక్షల రూపాయలతో వడపర్తి గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్ర భవనం నిర్మించనున్నట్టు తెలిపారు. అధికారులు ఈ భవనాన్ని సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామియాదవ్, జెడ్పీటీసీ సుబ్బురు బీరురు మల్లయ్య తాజా మాజీ సర్పంచ్ (కాంగ్రెస్ మండల అధ్యక్షులు) ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఎంపీటీసీ ఉడుత శారద ఆంజనేయులు యాదవ్, ఎంపీడీఓ శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

గ్రామస్థాయిలోనే ప్రజా సమస్యలు పరిష్కరించాలి

- కలెక్టర్ నారాయణ రెడ్డి

నవతెలంగాణ-చింతపల్లి



ప్రజా సమస్యలను గ్రామస్థాయిలోనే పరిష్కరించాలన్న ఉద్దేశంతో ప్రతి మండలంలో ప్రజావాణి కార్యక్రమాన్ని చేపట్టినట్లు కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. ప్రజా వాణిలో భాగంగా సోమవారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. జిల్లాలో మొత్తం భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని ,త్వరలో క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కరించాలని అధికారులను కోరారు. సమస్య పరిష్కరించడంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి సోమవారం తప్పనిసరిగా ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. ప్రజా సమస్యలు పట్టించుకోనట్లయితే నేరుగా అధికారులకు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి. విజయకుమార్, ఎంపీడీవో సుజాత, ఎంపీపీ కొండూరు భవాని పవన్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



తెలంగాణ రాష్ట్ర ప్రయివేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రెసిడెంట్ సూర్యనారాయణరెడ్డి పిలుపుమేరకు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యజమాన్యం యాదాద్రి కలెక్టర్ హనుమంతుకే జెండగేకు ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మూడేండ్లుగా 2021-22 ,2022-23 ,2023-24మాకు ఇవ్వాల్సిన ఫీజురీయింబర్స్‌మెంట్ మొత్తాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయక పోవడం వల్ల మాకు కళాశాల నిర్వహణ భారంగా మారిందన్నారు.గతేడాది ప్రభుత్వం కొన్ని నిధులు విడుదల చేసి ట్రెజరీ ద్వారా టోకెన్లు ఇచ్చినా ఇంతవరకు ఆ టోకెన్ల డబ్బులు విడుదల కాకపోవడం వల్ల కళాశాలల నిర్వహణ కోసం తీసుకున్న అప్పులు, వడ్డీలు, అధ్యాపకుల జీతాలు, కళాశాల భవనాల అద్దెలు చెల్లించడంలో యాజమాన్యాలు తీవ్రమైన ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. మా ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని జిల్లా ప్రధాన అధికారిగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు విడుదల చేయించాలని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధి డిగ్రీ అండ్ పీజీ కళాశాలల ట్రెజరర్ శ్రీ సాయి కృపడిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్‌కుమార్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ శ్రీ హిందూ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ భాస్కరరావు, అసోసియేట్ ప్రెసిడెంట్ నలంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ శంకర్ , జాగృతి డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మణిపాల్‌రెడ్డి,శ్రీ నవభారత్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సురేందర్, ప్రగతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఈతప శ్రీశైలం, శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బీసరి శ్రీశైలం ఉన్నారు.

బెస్ట్ అవెలబుల్ స్కీంలో 5వ తరగతికి స్పాట్ అడ్మిషన్లు

- జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి జయపాల్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎస్సీ విద్యార్థుల కోసం 2024 -25 సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ఇంగ్లీష్ మీడియం ఐదవ తరగతి (రెసిడెన్షియల్) లో విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు యాదాద్రి భువనగిరి జిల్లా షెడ్యూల్ కులంలో అభివృద్ధి అధికారి ఎం. జైపాల్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఐదవ తరగతి రెసిడెన్షియల్ లో 62 సీట్లు అందుబాటులో ఉన్నాయని, వాటిలో మొదటి దఫా 38 సీట్ల గాను దరఖాస్తులు చేసుకోవాలని, మిగిలిన 24 సీట్లకు అర్హులైన ఎస్సి విద్యార్థులను దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.ఆసక్తి కలిగిన విద్యార్థుల వారి తల్లిదండ్రులు గ్రామీణ ప్రాంతం వారికి లక్ష యాభై వేల లోపు, పట్టణ ప్రాంతం వారికి రెండు లక్షల లోపు ఆదాయం ధృవీకరణ పత్రం మీ సేవ ద్వారా పొందాలని, రేషన్ కార్డు జనన ధ్రువీకరణ పత్రం ఆధార కార్డు రెండు పాసుపోర్టు సైజ్ ఫొటోలతో జూన్ 25 నుంచి జూన్ 27 వరకు జిల్లా షెడ్యూల్ కుల అభివృద్ధి అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.జూన్ 28వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు సమర్పించాలని, ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు కుటుంబసభ్యుల హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నందు గాని గతంలో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద చదువుకున్నట్లయితే ఇప్పుడు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు.

దేవాలయ భూములను కాపాడాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ భూములను కాపాడాలి అని గ్రామస్తులు దేవదాయ శాఖ అధికారులు వెంకటచలపతిని నిలదీశారు. సోమవారం పట్టణ పరిధిలోని తమ్మర గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ భూముల కౌలు వేలంపాట నిర్వహించారు. ఆలయ భూములు చైర్మన్ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈవో గ్రామ ప్రజల సమక్షంలో దేవాలయ ఆవరణలో బహిరంగంగా వేలం వేశారు. 15 ఎకరాలకు గాను ఆరు లక్షల 45 వేల రూపాయలకు వేలం పాటల్లో దక్కించుకున్నారు. వేలంపాట జరిగే సమయంలో దేవాలయ అధికారులు సుమారు ఆరు లక్షల రూపాయలకు పైగా అప్పులు చూపించడంతో గ్రామస్తులు ఆగ్రహం చెంది దేవాలయ నిధులు దుర్వినియోగం అవుతున్నాయని లెక్కలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ వేలం పాటలో దేవాలయ చైర్మన్ బత్తినేని వేణుగోపాల్, మాజీ చైర్మన్ కణగాల శ్రీధర్, జనార్దన్, బొల్లు ప్రసాద్, శంభిరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.



గోవర్ధన్ మృతి పార్టీకి తీరని లోటు

నవతెలంగాణ-చిలుకూరు

ఎలుగూరి గోవర్ధన్ మృతి సీపీఐ(ఎం) పార్టీకి తీరని లోటని సీపీఐ(ఎం) సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగర్జున రెడ్డి అన్నారు. అనారోగ్య కారణాల వలన ఎలుగూరి గోవర్ధన్ మృతి చెందడంతో సోమవారం ఆయన కుటుంబానికి సంతాపం ప్రకటించి మాట్లాడారు. గోవర్ధన్ గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కార్యకర్తలకు పార్టీకి అనుసంధానంగా ఉంటూ ఎన్నో సేవలు అందించారన్నారు. సీపీఐ(ఎం)కు ఎనలేని సేవలు అందించారన్నారు. నరసింహులగూడెంలో పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ వెన్నంటి ఉంటూ సేవలందిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, వేనేపల్లి వెంకటేశ్వరరావు, రాపోలు సూర్యనారాయణ, ముత్యాలు, నాగాటి రాములు, జుట్టుకొండ కొండారెడ్డి, జూలకంటి విజయలక్ష్మి, వాసిరెడ్డి జ్యోతి స్టాలిన్ మారం వెంకటరెడ్డి తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



ఖాతాదారులకు మెరుగైన సేవలు

నవతెలంగాణ-తుంగతుర్తి

బ్యాంకు పరిధిలో ఉన్న ఖాతాదారులందరికీ మెరుగైన సేవలు అందించేందుకు సిబ్బంది కృషి చేయాలని కెనరా బ్యాంక్ డివిజనల్ మేనేజర్ అభినవ గుప్త అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నూతన భవనంలో కెనరా బ్యాంకును ప్రారంభించి మాట్లాడారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఖాతాదారులందరూ బ్యాంకు అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు. అర్హులైన వారందరికీ బ్యాంకు లోన్లు ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ అనంత గుప్తా,చీఫ్ మేనేజర్ శ్రవణ్ డివిజనల్ మేనేజర్ పనింద్ర కుమార్, తుంగతుర్తి బ్రాంచ్ మేనేజర్ భూక్య రవి తో పాటు ఆఫీసర్ పవన్ కుమార్,ఫీల్డ్ అధికారి అశోక్ తో పాటు ఖాతాదారులు పాల్గొన్నారు.



30 నుండి కేవీపీఎస్ శిక్షణాతరగతులు

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి

నవ తెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలో జూన్ 30, జూలై 01వ తేదీలలో జరిగే కేవీపీఎస్ జిల్లా స్థాయి సామాజిక శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ఎంవిఎన్ భవనంలో ఆయన కేవీపీఎస్ శిక్షణా తరగతుల కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. దేశంలో అధికారంలో ఉన్న మనువాద పాలకులు అనుసరిస్తున్న విధానాల మూలంగా దళితులకు తీరని అన్యాయం జరుగుతోందని అన్నారు. దేశ రాజ్యాంగం మీద ప్రమాణం చేసి అధికారులకు వచ్చిన నాయకులు రాజ్యాంగని రద్దు చేయాలని కుట్రలు చేస్తున్నారని పేర్కొన్నారు. రాజ్యాంగంలో దళితులకు కల్పించిన హక్కులు చట్టాలుపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. నేటికీ కొనసాగుతున్న కులం వివక్షతను రూపుమాపడం కోసం కుల సమస్యపై ఉద్యమాలు ఉధృతం చేయడం కోసం ఈ శిక్షణా తరగతుల్లో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. రెండు రోజులపాటు జరిగిన శిక్షణ తరగతులకు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు, జిల్లా సహాయ కార్యదర్శి దుర్గారావు, జిల్లా నాయకులు చినపంగి నరసయ్య, రంగయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఆర్జీని పరిశీలిస్తాం..

అడిషనల్ కలెక్టర్ పూర్ణచంద్రరావు

నవ తెలంగాణ- నార్కట్ పల్లి

క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మండల కేంద్రాలలో ఏర్పాటుచేసిన ప్రజావాణి లో వచ్చిన ప్రతి ఆర్జీని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్)టీ పూర్ణచంద్రరావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఆర్జీని పరిశీలించాలని, నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజా వాణి ఫిర్యాదు ధరఖాస్తులను 15 రోజుల లోగా పరిష్కరించవలసినదిగా ఆదేశించినారు, మండల స్థాయిలో పరిష్కారం కానీ ఫిర్యాదులను జిల్లా



స్థాయికి పంపించాలని తద్వారా వాటి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని అధికారులకు సూచించారు. ప్రజా వాణి కార్యక్రమములో మొత్తం 36 ఫిర్యాదు ధరఖాస్తులు వచ్చినట్లు మండల ప్రత్యేక అధికారి పేర్కొన్నారు., (వాటిలో రెవెన్యూ : 23, పంచాయత్ రాజ్: 08, విద్యుత్ శాఖ : 02, ఆర్అండ్బి : 03 ఇట్టి ప్రజా వాణి కార్యక్రమములో నోడల్ అధికారి బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి, మండల ప్రత్యేక అధికారి రమేశ్, , ఎంపీడీవో కె. ఉమేష్, తాసిల్దార్ ఎల్ వెంకటేశ్వరరావు, , ఎంపీ ఓ సుధాకర్ పాల్గొన్నారు.

మండల స్థాయి ప్రజావాణిలో 40 దరఖాస్తులు

నవతెలంగాణ- చండూరు

నల్గొండ జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మక చేపట్టిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం చండూరు మండలం నుండి వివిధ శాఖల నుండి 40 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో అనురాధ, మున్సిపల్ కమిషనర్ మణిక్ కరణ్ తెలిపారు. మండల వాసులు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సుపరిండెంట్ మురళీధర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమస్యలకు సత్వరమే పరిష్కారం

అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రజావాణిలో సమస్యలకు సత్వరమే పరిష్కారం లభిస్తుందని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం మిర్యాలగూడ, దామరచర్ల, ఆడవిదేవులపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇస్తున్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతి సమస్యను పరిష్కార మార్గాలను మౌఖికంగా సూచించడంతోపాటు లిఖితపూర్వకంగా దరఖాస్తుదారునికి తెలియజేయాలని అధికారులకు సూచించారు. వివిధ శాఖల ద్వారా వచ్చిన సమస్యలను ఆయా శాఖ అధికారులకు తెలియజేసి వెంటనే సమస్యను పరిష్కరించే విధంగా ప్రత్యేక అధికారి చర్యలు తీసుకోవాలని కోరారు. మండల స్థాయిలో పరిష్కారం కానీ సమస్యలను మాత్రమే జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. కొన్ని రకాల భూమి సమస్యలు కోర్టు ద్వారా పరిష్కారం అయ్యే విధంగా ఉన్న వాటికి కూడా అధికారులు దరఖాస్తుదారులకు సూచనలు ఇవ్వాలని అన్నారు. ప్రజావాణి సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, ఎంపీడీవోలు శేషగిరి శర్మ కరుణాకర్, తహసిల్దార్ హరిబాబు, పి ఆర్ ఏ ఈ ఆదినారాయణ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి ప్రజావాణికి అనూహ్య స్పందన

పేదల ఇండ్ల స్థలాలకు పట్టాలు మంజూరు చేయాలి

సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

సూర్యాపేట కుడకుడ గ్రామ శివారు నేరేడుచర్లలో గత ఐదు సంవత్సరాల నుండి ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేద ప్రజల ఇంటి స్థలాలకు శాశ్వత పట్టాలిచ్చి వారి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ప్రభుత్వం సహాయం చేయాలని కోరుతూ సోమవారం సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక ,పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్, హుజూర్నగర్ పార్టీ డివిజన్ కన్వీనర్ వాస పల్లయ్య ,ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి ఎస్కె హుస్సేన్, పీ . వై.ఎల్ జిల్లా నాయకులు వాసా కరుణాకర్ పిఓడబ్ల్యు సహాయ కార్యదర్శి సూరం రేణుక పార్టీ నాయకులు సయ్యద్, పావని, లక్ష్మీ, శ్యామల సత్యక్క మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో సమీక్షా సమావేశం

నవతెలంగాణ కోదాడరూరల్

సచివాలయంలో కోదాడ, హుజూర్నగర్ , నేరేడుచర్ల మున్సిపాలిటీల సమీక్షా సమావేశాన్ని నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఎన్ పద్మావతి రెడ్డి సోమవారం నిర్వహించినట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లోని 3 మున్సిపాలిటీలకు ప్రభుత్వ అధికారులు హామీ ఇచ్చారు.కోదాడ మున్సిపాలిటీలోని పెద్ద చెరువు వద్ద మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధికి రూ 8.00 కోట్ల నిధులు విడుదల. కోదాడ మున్సిపాలిటీలో టౌన్ హాల్ నిర్మాణానికి రూ 6.00 కోట్ల నిధులు విడుదల. ఖమ్మం ఎక్స్ రోడ్స్ జంక్షన్ అభివృద్ధికి రూ.50.00 లక్షలు నిధులు విడుదల కోదాడ మున్సిపాలిటీలోని హైదరాబాద్ రోడ్, విజయవాడ రోడ్లలో స్వాగత తోరణాల (ఆర్చిల) నిర్మాణానికి రూ 1.10 కోట్లు విడుదలచేయనున్నారు. కోదాడ మున్సిపాలిటీలోని చెరువుకట్ట బజార్ నుండి అనంతగిరి రోడ్డు వరకు మేజర్ అవుట్‌ఫాల్ డ్రెయిన్ నిర్మాణానికి రూ 4.40 కోట్లు విడుదల చేయనున్నారు.కోదాడ మున్సిపాలిటీకి అదనపు ఔట్ సోర్సింగ్ శానిటరీ సిబ్బందిని మంజూరు చేస్తారు అని తెలిపారు.



మధ్యాహ్నం భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నవ తెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలో మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ లో ఉన్న నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి మధ్యాహ్న భోజన కార్మికులు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు వండి పెడుతున్నారు అని కార్మికుల సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి చెరుకు ఏకలక్ష్మీ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన కార్మికులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికులకు ఇచ్చే గౌరవ వేతనం పిల్లలకి ఇచ్చే మెనూ చార్జీలు అప్పులు చేసే ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అప్పులకు వడ్డీలు కట్టలేక ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారు అని అన్నారు. రాగి జావా పెరిగిన కూరగాయల ధరలు వంద రూపాయలకు కిలో టమాట మార్కెట్లో పలుకుతా ఉన్నాయి అని అన్నారు. ఒక్క కోడిగుడ్డుకు ఏడు రూపాయలు పలుకుతా ఉన్నది కానీ పాఠశాలలో వారానికి మూడు కోడి గుడ్లు పెట్టమని ఒత్తిడి చేస్తున్నారు అని అన్నారు. సంఘం కార్మికులకు జీతాలు పెరగకపోగా ఉన్న జీతాలను కూడా నెలల తరబడి పెండింగ్లో ఉన్నాయి,కొన్ని ప్రాంతాల్లో పెరిగిన 2000 ఇచ్చారు కానీ కొన్ని ప్రాంతాల్లో ఇవ్వలేదు అని అన్నారు.పెండింగ్ ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలి అని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం వివిధ డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు సంకోజు గీత, తిరుపతమ్మ ,మాణిక్యమ్మ ,పద్మ, లక్ష్మీ, విజయ, కవిత, పార్వతి, సరస్వతి, విజయలక్ష్మి, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.